WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం, 13 జూన్ 2025

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 165
పేజీలు: 08 | వెల: రూ.2:00



## వారసత్వ కట్టడాల సమీపంలో మెట్రోకు బ్రేక్

### హైకోర్టులో పిటిషన్.. నివేదిక ఇవ్వాలని ఆదేశం

హైదరాబాద్,జూన్ 12(సాక్ష్యం): నగరంలో మెట్రో రెండోదశ పనుల్లో భాగంగా వారసత్వ కట్టడాలైన చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలో ఎలాంటి పనులు చేపట్టరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

మిగతా 2 లో..



## ఢిల్లీని ఠారెత్తిస్తున్న ఎండలు

### 52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వెల్లడి

న్యూఢిల్లీ,జూన్12: దేశంలోకి రుతుపవనాలు ప్రవేశించి చాలా రోజులైంది. అలాగే జూన్ మాసం కూడా సగం రోజులైపోతుంది. కానీ ఉష్ణోగ్రతల్లో మాత్రం మార్పు రాలేదు. కొన్ని రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడుతుంటే.. ఇంకొన్ని రాష్ట్రాల్లో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. తీవ్ర వడగాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా దేశ రాజధాని

మిగతా 2 లో..

# పెను విషాదం


## అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

- టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన విమానం
- విమానంలో ఉన్న 242 మంది దుర్మరణం
- మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కూలిన విమానం
- ప్రమాదంలో ఐదుగురు వైద్య విద్యార్థులు కూడా మృతి
- క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు
- నివాస ప్రాంతంలో ప్రమాదంతో మృతుల సంఖ్య పెరిగే ఛాన్స్
- మృతుల్లో మాజీ సీఎం విజయ్ రూపానీ

గాంధీనగర్,జూన్12(సాక్ష్యం): మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళ్తుండగా

మిగతా 2 లో..





## విమాన దుర్ఘటన మహా విషాదం

- విమాన ఘటనపై మోడీ దిగ్భ్రాంతి
- దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు..
- కుట్ర కోణం ఉంటే ఎవ్వరినీ వదలం
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు
- విమానప్రమాదంపై పలువురు దిగ్భ్రాంతి
- ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి విచారం

గాంధీనగర్,జూన్12(సాక్ష్యం): ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ప్రమాదంపై ఆరా తీశారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మిగతా 2 లో..

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

- మెడికల్ కాలేజీ హాస్టల్ భవన పునర్నిర్మాణం
- ప్రమాదంలో రమేశ్ అనే వ్యక్తి మృత్యుంజయుడు
- టాటా గ్రూప్ సంస్థ ప్రకటన విడుదల

అహ్మదాబాద్,జూన్ 12(సాక్ష్యం): అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై టాటా గ్రూప్ స్పందించింది. ఈ విమాన ప్రమాద మృతుల కుటుంబాలకు టాటా గ్రూప్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఆ యా కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని వెల్లడించింది. ఆసుపత్రిలో

మిగతా 3 లో..



## విమాన ప్రమాద ఘటనలో ఒకేఒక్కడు

### మృత్యుంజయుడిగా బయటపడ్డ రమశ్ కుమార్

అహ్మదాబాద్,జూన్ 12(సాక్ష్యం): అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో ఒకే ఒక్కడు బతికాడు. అతను మృత్యుంజయుడిగా నిలిచాడు. విశ్వాస్ కుమార్ రమేష్ లండన్

మిగతా 2 లో..



## ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు

### వేర్వేరు ప్రాంతాల్లో ఆరుగురు మృత్యువాత

ఆదిలాబాద్,జూన్12(సాక్ష్యం): ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు ఆరుగురు రైతలను బలితీసుకుంది. వేర్వవేరు ప్రాంతాలో పిడుగపాటు కారణంగా మొత్తం ఆరుగురు మృతి చెందారు. విత్తనాలు వేయడానికి వెళ్లిన సమయంలో పిడుగు పడడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. అకాల వర్షం ఆరుగురు రైతులను పొట్టనబెట్టుకుంది. రెండు రోజులుగా అడపాదడపా కురిసిన వర్షాలతో విత్తనాలు వేసేందుకు సిద్ధమైన రైతుల కుటుంబాల్లో విషాదం

మిగతా 3 లో..





## ఆర్థిక భద్రతలో సిఎలదే కీలక పాత్ర

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,జూన్12(సాక్ష్యం): దేశ ఆర్థిక ఆరోగ్య భద్రతను చార్టెడ్ అకౌంట్లు సమర్థంగా నిర్వహిస్తు న్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చెప్పారు. జాతీయ స్థాయి సిఎ విద్యార్థుల సదస్సులో భాగంగా ముఖ్యోపన్యాసం ఇచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో భట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. సిఎ అంటే కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, ఇది జాతి నిర్మాణంలో భాగస్వామ్యం అన్నారు. మీ నిజాయితీయే మీ అత్యంత విలువైన ఆస్తి. -టెక్నాలజీ, ఆటోమేషన్ వేగంగా మారుతున్న ఈ యుగంలో నైతికతకు కట్టు-బడి ఉండే అవసరం మరింత పెరిగింది. మీరు చేసే ప్రతి పని నిజాయితీ, సమన్యాయం, బాధ్యతను ప్రతిబింబించాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. భవిష్యత్ తెలంగాణను ప్రపంచ పటంలో

మిగతా 3 లో..

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

- 36మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్
- ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్
- హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరి



హైదరాబాద్,జూన్ 12(సాక్ష్యం): తెలంగాణ ప్రభుత్వం భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేసింది. 36 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌ను నియమించింది. గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఆయనకు అదనపు బాధ్యతలు కట్టబెట్టింది. ఇంధన శాఖ

మిగతా 3 లో..

## మోగిన బడిగంటలు

### ముగిసిన వేసివి సెలవులు.. తెరుచుకున్న స్కూళ్లు

హైదరాబాద్,జూన్12(సాక్ష్యం): బడి గంటలు మోగాయి. ఎండలు తగ్గకున్నా వాతావరణం మాత్రం చల్లబడింది. జూన్ 12 కావడంతో స్కూళ్లు తెరుచుకున్నాయి. వేసవి సెలవులు ముగియడంతో కొత్త అందాలు సంతరించుకొన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోపాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల అనంతరం గురువారం నుంచి తెరుచుకున్నాయి. చిన్నారుల రాకతో ఏపీ, తెలంగాణల్లోని విద్యాసంస్థల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఏపీ ప్రభుత్వం నేటి నుంచే 'తల్లికి వందనం' నిధులను జమచేయనుంది. తొలిరోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేయనున్నారు. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు. వేసవి సెలవుల తర్వాత రాష్ట్రంలోని 41 వేల స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు గురువారం తెరుచు కొన్నాయి. దీంతో దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి.. ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా



సోమవారం నుంచి చదువుల ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. నేపథ్యంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసే, విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ పటిష్ఠ కార్యాచరణను సిద్ధం చేసింది. నూతన విద్యాసంవత్సరం లో చేపట్టే కార్యక్రమాలతో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ (సైట్)లకు అధికారులు వేర్వేరు ప్రణాళికలను రూపొందించారు.

## కేసీఆర్, కిషన్ రెడ్డి ఎప్పటికీ ఒక్కటి కాదు

- బీజేపీ, రేవంత్ రెడ్డి మాత్రమే ఒక్కటే
- మోడీ ప్రాపకం కోసం రేవంత్ తంటాలు
- ఢిల్లీలో రాహుల్ అపాయింట్‌మెంట్ కోసం పడిగాపులు
- మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్,జూన్ 12(సాక్ష్యం): గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ ఢిల్లీలో గులాం గురి చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తీరు ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో చిట్ చాట్ చేశారు. మంత్రుల శాఖల కేటాయింపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్‌మెంట్ కోసం రెండు రోజులు ఢిల్లీలో పడిగాపులు కాసి అపాయింట్‌మెంట్ దొరకని ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నాడు. కేసీఆర్, కిషన్ రెడ్డి ఒక్కటే అని రేవంత్ రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవం. రేవంత్ రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవం. రేవంత్ రెడ్డి ,బీజేపీ దోస్తాన్ చాలా సార్లు బయట పడింది. లోక్‌సభ ఎన్నికల్లో

మిగతా 3 లో..



# సంపాదకీయం

## పార్టీల్లో ప్రజాస్వామ్యం బలపడాలి !

తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటి నుంచి ఏనాడూ ఏకపక్షంగా వ్యవహరించలేదు. కుటుంబం అదుపులో పార్టీ ఉన్నా ఉమ్మడి నిర్ణయాలు, ప్రజాస్వామ్య విధానాలతో ముందుకు సాగుతోంది. గతేడాది కూటమిగా జనసేన, బిజెపితో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరవాత కూడా తెలుగుదేశం పార్టీ ఏనాడూ ప్రజాస్వామిక గీతను దాటలేదు. లోకేష్‌ను తన వారసుడిగా పార్టీలో ఎదిగేలా చేస్తున్నా..టిడిపి ఎప్పుడూ ప్రజల పక్షంగానే సాగుతోంది. పవన్ కళ్యాణ్ జనసేన, బిజెపిల కలయికతో ఇప్పుడు ఎపిలో కూటమి ఓ మంచి పాలన అందించగలుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ మాత్రం ఇంకా అధిష్టానం అడుగులకు మడుగులు ఒత్తుతూ సాగుతోంది. కాంగ్రెస్ తన విధానాలు మార్చుకోవడం లేదు. పార్టీ సోనియా కుటుంబం కబంధ హస్తాల్లో ఉండడం వల్ల ప్రతి నిర్ణయానికి స్వేచ్ఛగా వ్యవహరించే అవకాశం లేదు. అందుకే సిఎం రేవంత్ రెడ్డి ప్రతి చిన్ని విషయానికి ఢిల్లీకి పరుగెత్తాల్సి వస్తోంది. మంత్రివర్గ విస్తరణ ఏడాదిన్నర దాటిన తరవాత చేపట్టినా, శాఖల కేటాయింపు కూడా మళ్లీ అధిష్టానం నిర్ణయంతో వారి కనుసన్నల్లోనే సాగాయి. బిఆర్ఎస్‌లో కూడా కెసిఆర్, కెటిఆర్ నిర్ణయాలే ఫైనల్. వారికీ కాంగ్రెస్‌కు పెద్దగా తేడా ఉండదు. కానీ తెలుగుదేశంలో పోలిట్ బ్యూరో,కార్యవర్గం తదితర ఏర్పాట్లు ఉన్నాయి. భారతదేశం పునాదులే ప్రజాస్వామి క వ్యవస్థపై ఉన్నాయి. రాజకీయ పార్టీలు కూడా ఇదే విధానం అవలంబించి, ప్రజల్లో ఉన్నంతకాలం మనగలుగుతాయి. అలాకాకుండా ఏకపక్ష, నిరంకుశ, కుటుంబ పాలనకు కట్టుబడితే అవి కాలక్రమంలో అంతర్ధానం అవుతాయి. తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీ రామారావు ఓ ఉదాత్త ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ఉన్నంత కాలం పార్టీని అదే ఆశయంతో నడిపించారు. పార్టీ ఏర్పాటుతో బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ ప్రవేశం దక్కింది. ఎందరికో టిడిపి రాజకీయ ఆశ్రయం ఇచ్చింది. రాజకీయాల్లో ఒకప్పుడు పెత్తందారులే ఉండేవారు. ఎన్టీఆర్ వచ్చాక పరిస్థితి మారింది. బడుగు,బలహీన వర్గాలు ఎందరో రాజకీయాంగా ఎదిగారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గతంలో ఎప్పుడూ లేనంతగా మార్పులు తీసుకుని రావడంలో టిడిపి కీలక భూమిక పోషించింది.ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా ప్రజల్లో నిరంతరంగా నిలిచి వారితో కలసి నడిచిన పార్టీగా ఇప్పటికీ టిడిపి ప్రధాన భూమిక పోషిస్తోంది. ప్రధానంగా బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజకీయ వేదికగా నిలిచింది. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం నింపింది. చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు అందుకున్నాక కూడా పార్టీని నిరంతరం ప్రజల్లో ఉండేలా చేయడంలో విజయం సాధించారు. ఆ మేరకు కృతకృత్యులు అయ్యారు. ఇది ప్రజల పార్టీ అని నిరూపించడం వెనక ఆయన శ్రమ ఉంది. అలాగే ఏనాడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోలేదు. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు అధికారంలో ఉన్నా..లేకున్నా ప్రజల్లో నిలవడానికి కూడా కారణం అదే. అంకితభావం కలిగిన కార్యకర్తలు తోడుగా ఉన్నారు. పార్టీలోకి ఎందరో వచ్చినా.. ఎందరో వెళ్లినా, అధికారంలో ఉన్నా, అధికారంలో లేకున్నా పార్టీ మాత్రం ప్రజాస్వామ్య విలువలు చెక్కుచెదరలేదు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు దక్షతకు ఇది నిదర్శనం. దేశంలో ఎన్నో పార్టీలు వచ్చాయి. పోయాయి. ఎందరో తెరమరుగు అయ్యారు. ఎన్నో పార్టీలు ప్రజల నుంచి దూరం అయ్యాయి. అయితే టిడిపి మాత్రం తన ఉనికిని చాటుతూ ప్రజల్లో నిరంతరంగా ఉండేలా ఎప్పటి కప్పుడు తన ప్రణాళికలు మార్చుకుంటూ ముందుకు సాగడంలో నాయకత్వం చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. తేడాది మరోమారు టిడిపి అధికారంలోకి వచ్చింది. జగన్ ఐదేళ్ల పాటు ఎంతగా వేధంచినా, రాష్ట్రాన్ని పక్కదాని పట్టించి అభివృద్ధిని పక్కన పడేసినా టిడిప తన పోరాటాన్ని వీడలేదు. కాలనుగణంగా ఎన్‌డిఎతో కలసి పోరాడింది. అంతిమంగా ఎపి అభివృద్ధి లక్ష్యంగా ఇప్పుడు అడుగులు వేస్తున్నారు. చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో, ఓ 15 ఏళ్లు విపక్షంలో ఉన్నా.. పార్టీని ఎక్కడా పట్టు సడలకుండా కాపాడుకోగలిగారు. కొందరు నేతలు పార్టీని విడిచి వెళ్లినా పట్టించుకోలేదు. గత ఐదేళ్లలో జగన్ చంద్రబాబునే టార్గెట్ చేసి,టిడిపిని అణచివేయాలని చూశారు. కేసులతో నేతలను జైల్లో వేయించారు. అలాగే అనేక రకాలుగా విధ్వంస పాలన చేసారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను పట్టించుకోలేదు. ఇదంతా విపక్షాల దుష్ప్రచారంగా ప్రచారం చేశారు. అయినా టిడిపి ఎక్కడా చెక్కుచెదరలేదు. తన పట్టును వీడలేదు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేసింది. ప్రజల్లో విశ్వాసం కలిగించింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రాంతీయ పార్టీల్లో గట్టిగా నిలబడ గలిగిన పార్టీల్లో తెలుగుదేశం ముందుంటుంది. కానీ తెలంగాణలో బిఆర్ఎస్ నిత్యం సంక్షోభాలతో సాగుతోంది. కేవలం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే నేతలు వెన్నంటి ఉన్నారు. కెసిఆర్ నిరంకుశ విధానాలు ఆ పార్టీని దెబ్బతీసాయి. ఈ విధానాలపై ఇప్పటికీ ఆత్మవిమర్శ చేసుకోవడం లేదు. జగన్ లాగే అప్పులు చేసి, రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ప్రజలు ఆదరించి అక్కున చేర్చుకుంటే కెసిఆర్ వారికే పంగనామాలు పెట్టి, పాలనలో దొరలపోకడలను చొప్పించి, నిరంకుశ విధానాలను అనుసరించారు. ప్రజలు ఇలాంటి పార్టీ మనకొద్దని ఎన్నికల్లో ఓడించారు. కానీ అధికారం చేపట్టిన కాంగ్రెస్ కూడా తన విధానాలు మార్చుకోకుండా ఏడాదిన్నరలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంది. ప్రజాస్వామ్యబద్దంగా ఉన్న బిజెపిలో మోడీ నిరంకుశ విధానాలతో పార్టీని దిగజార్చారు. ఎన్‌డిఎ పక్షాలతో ఇప్పుడు ఆ పార్టీ నిలబడ్డా.. అవే విధానాలను మోడీ కొనసాగిస్తే..బిజెపిని కూడా ప్రజలు దూరం చేసుకుంటారని. మోడీ ద్వయం అనుసరించిన నిరంకుశ విధానాల కారణంగా గతేడాది ఎన్నికల్లో గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ ముక్త భారత్ నినాదంతో ప్రజలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మోడీకి కూడా చెక్ పెట్టేంత పని చేసారు. ఇదో హెచ్చరికగా మోడీ గుర్తించాలి. తాము కోరుకున్న 400 సీట్ల లక్ష్యం సాధించడం లో వెనుక బడడమే గాక, విపక్షాల నుంచి గట్టి పోటీని ఎదుర్కోవలసి వచ్చింది. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని ఏ పార్టీ అయినా మట్టి కరవక మానదు. తాత్కాలిక ఉద్రేకాలతో ప్రజలు ఎల్లకాలం దీవించరు. దేశం కావచ్చు, రాష్ట్రం కావచ్చు ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగాలి.

## విమాన ప్రమాద ఘటనలో ఒకేఒక్కడు

మొదటిపేజీ తరువాయి..

వెళుతున్న ప్రయాణికుల్లో బతికి బయటపడ్డాడు. సర్దార్ వల్లభాయ్‌పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానం కొన్ని సెకెన్లలోనే కూలిపోయిన సంగతి తెలిసిందే. మొత్తం 242 మంది ప్రయాణికులతో వెళుతున్న విమానం ఒక్కసారిగా కూలిపోయి మంటల్లో చిక్కుకుంది. భారీ ప్రాణనష్టం సంభవించింది. ఈ విమానంలో ప్రయాణిస్తున్న అందరూ ప్రాణాలు కోల్పోయారని



వార్తలు వచ్చాయి. అయితే ఒక్క వ్యక్తి అంత పెద్ద దుర్ఘటన నుంచి ప్రాణాలతో బయటపడ్డాడు. అంత పెద్ద ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఆ వ్యక్తి పేరు విశ్వాస్ కుమార్ రమేష్. భారత సంతతికి చెందిన ఇతడికి బ్రిటన్ పౌరసత్వం ఉంది. భారత్‌లో ఉంటున్న తన కుటుంబ సభ్యులను కలిసేందుకు అతడు ఇటీవల ఇక్కడి వచ్చాడు. తిరిగి లండన్ వెళ్లేందుకు ఎయిరిండియా విమానం ఎక్కాడు. అతడు తన సోదరుడితో కలిసి ప్రయాణిస్తున్నాడు. ఆ సోదరుడి ఆచూకీ మాత్రం ఇప్పటివరకు లభ్యం కాలేదు. విశ్వాస్ ఎయిరిండియా విమానంలో సీట్ నెంబర్ 11ఎలో కూర్చుని ప్రయాణిస్తున్నాడు.హాస్పిటల్‌లో చికిత్స అనంతరం స్పృహలోకి వచ్చిన విశ్వాస్ ప్రమాదం తర్వాత తన పరిస్థితిని వివరించాడు. నాకు స్పృహ వచ్చే సరికి నా చుట్టూ మృతదేహాలున్నాయి. నాకు చాలా భయం వేసింది. నేను పైకి లేచి పరిగెత్తాను. ఎక్కడ చూసినా విమానం శిథిలాలే కనబడ్డాయి. నన్ను ఎవరో పైకి పట్టుకుని ఆంబులెన్స్ ఎక్కించి హాస్పిటల్‌కు తీసుకొచ్చారని తేరుకున్న తరవాత వివరించాడు.

# పెను విషాదం

మొదటిపేజీ తరువాయి..

ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి.క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. పరిసరప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉ ఒడటంతో.. ప్రమాద తీవ్రత (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్‌లైన్ నెంబర్ 1800 5691 చేశారు. గాయపడిన వైద్య విద్యార్థులను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అహ్మదాబాద్‌లో ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా విమానం ఫ్లయిట్



మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు- పేర్కొంది. సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడేకాల్ 444 ఏర్పాటు- చేసినట్లు- తెలిపింది. తమ సామాజిక మాధ్యమం, ఎయిర్‌ఇండియా వెబ్‌సైట్‌లో కూడా ప్రమాద వివరాలు, అప్‌డేట్లు- ఉంటాయని పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే తదుపరి ప్రకటన వెలువడే వరకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ఫ్లైట్ ఆపరేషన్స్‌ను సస్పెండ్ చేశారు. గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకున్న క్రమంలో విమానం బిజె ప్రభుత్వ మెడికల్ కాలేజ్ విద్యార్థుల హాస్టల్ భవనాలపై కూలింది. ఈ ప్రమాదంలో పలువు వైద్య విద్యార్థులు మృతి చెందినట్లు తెలుస్తోంది. భోజన సమయం కావడంతో అధికశాతం మంది విద్యార్థులు హాస్టల్‌లోనే ఉన్నారు. అదే సమయంలో విమానం కూలిపోయింది. దీంతో పలువు విద్యార్థులు మృత్యువాత పడినట్లు సమాచారం. విమానం హాస్టల్ భవనంపై కూలిపోవడంతో భవనాలకు మంటలు అంటుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు నెంబర్ ఏఐ-171 జనావాసాల్లో పడింది. దీనిలోని కొన్ని భాగాలు అక్కడే ఉన్న బీజే మెడికల్ కాలేజీ యూజీ హాస్టల్ భవనాలపై పడ్డాయి. దీంతో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో ఐదుగురు విద్యార్థులు చనిపోయినట్లు ఓ ఆంగ్ల మీడియా ఛానల్ పేర్కొంది. కనీసం పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. మృతి చెందిన వారిలో నలుగురు అండర్ ఎంబీబీఎస్, ఒక పీజీ విద్యార్థి ఉన్నారు. ప్రమాదం జరిగిన నిమిషాల్లో సహాయక సిబ్బంది అక్కడికి చేరుకోవడంతో పలువురిని సురక్షితంగా బయటకు తీశారు. విద్యార్థుల భోజనాలు చేస్తున్నప్పుడు ఈ ఘటన చోటు- చేసుకోవడంతో మెస్‌లో ప్లేట్లు-, ఆహారం చిందరవందరగా పడిన దృశ్యాలు వైరల్‌గా మారాయి. ప్రస్తుతం మూడు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. వడోదర నుంచి మరో రెండు బృందాలను ఇక్కడికి తరలిస్తున్నారు. ప్రమాదస్థలి నుంచి అహ్మదాబాద్ సివిల్ ఆస్పత్రి వరకు గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటు- చేశారు.

## విమాన దుర్ఘటన మహా విషాదం

మొదటిపేజీ తరువాయి..

సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు. విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు. ఘటన మహావిషాదమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.



మృతుల్లో చిన్నారులు సైతం ఉన్నారన్నారు. ఈ విమాన ప్రమాద ఘటన తెలిసిన వెంటనే గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అహ్మదాబాద్ చేరుకున్నారు. అనంతరం విమాన ప్రమాద ఘటన చోటు- చేసుకున్న ప్రదేశానికి ఆయన చేరుకుని.. ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. విమాన ప్రమాద ఘటన తీరును ఉన్నతాధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసమే తాను అహ్మదాబాద్ వచ్చినట్లు- తెలిపారు. ఈ విమాన ప్రమాద ఘటన



దురదృష్టకరమని ఆయన అభివర్ణించారు. అన్ని విభాగాల సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తి స్థాయిలో నిష్పాక్షికమైన సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. విమాన ప్రమాదం ఎందుకు జరిగిందో దర్యాప్తు చేస్తామన్నారు. విమాన ప్రమాద బాధ్యులను ఉపేక్షించమని కేంద్రం మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అయితే మృతుల సంఖ్యలను కనుగోనవలసి ఉందిని ఉందన్నారు. ఈ విమాన ప్రమాదంలో మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారని తెలిసి చాలా బాధగా ఉందని తెలిపారు. ఈ విమానంలో ఇతర దేశాలకు చెందిన జాతీయులు సైతం ఉన్నారని చెప్పారు. ఈ విషాదకరమైన, భయంకరమైన సంఘటనతో తాను పూర్తిగా షాక్ అయ్యానన్నారు. తాను ఇప్పటికీ షాక్‌లోనే ఉన్నానని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ తనకు ఫోన్ చేసి సంఘటన స్థలంలో ఉండమని కోరారని వివరించారు. ఈ సమయంలో, నేను ప్రయాణీకులు, వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించగలనన్నారు. అనేక సంస్థలు సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నాయని గుర్తు చేశారు. బాధితులకు అన్ని రకాల సహాయం అందిస్తున్నామన్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. అన్ని కోణాల్లో లోతైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తాం. అధికారులతో సమావేశం అనంతరం మరిన్ని వివరాలు అందిస్తాం. విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉన్నారు. ఈ ప్రమాదానికి బాధ్యులను ఉపేక్షించం అన్నారు. మరోవైపు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అహ్మదాబాద్ చేరుకున్నారు. ఆయన సైతం సంఘటన స్థలానికి వచ్చారు. ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. సహాయక చర్యలపై ఆరా తీశారు. దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో.. అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీలైనంత వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఘటనపై బెంగాల్ సిఎం మమతా బెనర్జీ, రాఘవ్ చద్దా, సోనూసూద్, ఖుష్బూతో పాటు- పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తమను ఎంతగానో కలచి వేస్తోందని పేర్కొంటూ సోషల్‌మీడియా వేదికగా పోస్టులు పెట్టారు. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా-171 విమానం ఘోర ప్రమాదానికి గురి కావడం విషాదకరం. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. బాధితులు, వారి కుటుంబాలకు సపోర్ట్ చేయడంపై నే మేము దృష్టి పెట్టాం. అందుకు తగిన విధంగా మేము శ్రమిస్తున్నాం. బాధిత కుటుంబాలకు సమాచారం అందించేందుకు ఎమర్జెన్సీ టీమ్ వర్క్ చేస్తోంది. మరింత సమాచారాన్ని త్వరితగతిన అందిస్తుంటాం అని ఎయిరిండియా ఛైర్మన్ చంద్రశేఖరన్ అన్నారు. ఎయిరిండియా విమాన ప్రమాదం నన్నెంతో కలచివేసిందని అసోం సిఎం హిమంత బిశ్వశర్మ అన్నారు. అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే ఎయిరిండియా విమానం కూలిపోయిందనే వార్త నన్నెంతో కలచివేసింది. ఇలాంటి ఘటనలు చోటు- చేసుకున్నప్పుడు బాధను మాటల్లో వర్ణించలేం అని నటి జాన్వీకపూర్ తెలిపారు. ఇదొక హృదయ విదారక ఘటన. ప్రాణాలతో బయటపడిన వారికి సకాలంలో సాయం అందాలని కోరుకుంటున్నా. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఈ విషాదాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఆ కుటుంబాలకు ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని నటి దిశాపటానీ తెలిపారు.

## వారసత్వ కట్టడాల సమీపంలో మెట్రోకు బ్రేక్


మొదటిపేజీ తరువాయి..

జారీ చేసింది. వారసత్వ కట్టడాలకు ప్రమాదం ఉందని హైకోర్టులో వ్యాజ్యం దాఖలైంది. దీనిపై విచారించిన ధర్మాసనం తాజా ఉత్తర్వులు జారీచేసింది. ఈ ప్రాంతంలో మెట్రో పనులపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. వారసత్వ కట్టడాల పరిరక్షణపై ఎలాంటి అధ్యయనం లేకుండా వాటి సమీపంలో హైదరాబాద్ మెట్రో రైల్వే ప్రాజెక్ట్ రెండో దశలో భాగంగా కారిడార్-6 పనులు చేపట్టడాన్ని సవాలు చేస్తూ యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్..హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. మెట్రో రెండో దశ పనుల కారణంగా వారసత్వ కట్టడాలైన చార్మినార్, ఫలక్‌నుమాతో పాటు- పలు కట్టడాల రక్షణకు ప్రమాదం పొంచి ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ మార్గంలో పురాణి హవేలి, దారుల్‌షిఫా మసీద్, మొగల్పూరా టూంబ్ తదితర నిర్మాణాలున్నాయన్నారు. పూర్తి వివరాలతో కౌంటరు దాఖలు చేయడానికి మూడు వారాల గడువు ఇవ్వాలని ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ కోరారు. దీనికి అనుమతిస్తూ తదుపరి విచారణ వరకు చార్మినార్, ఫలక్‌నుమాల సమీపంలో మెట్రోకు సంబంధించిన ఎలాంటి పనులను చేపట్టరాదని ఆదేశాలు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది .వారసత్వ కట్టడాలపై పడే ప్రభావంపై అధ్యయనం చేయకుండా పనులు చేపట్టడం చెల్లదన్నారు. హెరిటేజ్ రక్షణ నిపుణులు, పట్టణ ప్రణాళికా విభాగం నిపుణులు, పర్యావరణ నిపుణులతో పాటు కమ్యూనిటీ-నిపుణులతో కూడిన స్వతంత్ర కమిటీతో అధ్యయనం చేయించాలని కోరారు. తెలంగాణ వారసత్వ కట్టడాల రక్షణ చట్టంతో పాటు- కేంద్ర పురావస్తు శాఖ చట్టం నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకున్నాకే పనులను కొనసాగించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అప్పటివరకు చారిత్రక కట్టడాల సమీపంలో మెట్రో రైల్వే పనులను నిలిపి వేసేలా ఆదేశాలు జారీచేయాలని కోరారు.

## ఢిల్లీని ఠారెత్తిస్తున్న ఎండలు

మొదటిపేజీ తరువాయి..

ఢిల్లీలో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఢిల్లీలో ప్రస్తుతం 52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో ఢిల్లీ, పంజాబ్‌లో కేంద్ర వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. పగలు ఎండలు ఎక్కువగా ఉంటాయని.. సాయంత్రం మాత్రం ఉపశమనం లభించొచ్చని ఐఎండీ తెలిపింది. అంతేకాకుండా సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని పేర్కొంది.వేడిగాలులతో జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పేర్కొంది. చిన్న పిల్లలు, వృద్ధులు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అత్యవసర పరిస్థితులైతే తప్ప బయటకు వెళ్లొద్దని హెచ్చరించింది. ఉత్తరాది రాష్ట్రాల్లో ఎండలు మండిపోతుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాలు చురుకుగా ఉన్నాయని ఐఎండీ అంచనా వేసింది. ఈ వారంలో ఆయా రాష్ట్రాల్లో



విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. జూన్ 20 నాటికి హిమాచల్ ప్రదేశ్‌కు, జూన్ 27 నాటికి పంజాబ్‌కు రుతుపవనాలు చేరుకుంటాయని అంచనా వేసింది. ఇక ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున మధ్యాహ్నం సమయంలో ప్రజలు ఇంటి లోపలే ఉండాలని, కఠినమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, నీరు ఎక్కువగా తాగాలని, తలతిరగడం, అలసట, గుండె కొట్టుకోవడం వంటి వడదెబ్బ లక్షణాల కోసం జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య అధికారులు ప్రజలను కోరారు.

# కేసీఆర్, కిషన్ రెడ్డి ఎప్పటికీ ఒక్కటి కాదు




మొదటిపేజీ తరువాయి..

బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ ఎంపీలు గెలవడానికి రేవంత్ రెడ్డి సహాయ పడ్డారు. స్వయంగా ఈ మాట బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్‌ను గెలిపించడానికి వేరే ప్రాంతం నుంచి సునీతా మహేందర్ రెడ్డిని నిలబెట్టారు. కిషన్ రెడ్డిని గెలిపించడానికి బీఆర్ఎస్‌లో ఉన్న దానం నాగేందర్‌ని సికింద్రాబాద్‌లో నిలబెట్టారు. కాంగ్రెస్ నుండి గతంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పలుమార్లు పోటీ- చేసిన అనుభవం ఉన్న జీవన్ రెడ్డికి కాదని ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేని వెలిచాల రాజేందర్‌కు కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌పై పోటీకి నిలిపారు. ఇలా నిజమాబాద్‌లో అరవింద్‌పై, మెదక్‌లో రఘునందన్‌పై, ఆదిలాబాద్‌లో నగేశ్‌లపై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బలహీన అభ్యర్థులను నిలబెట్టారు. 8 మంది బీజేపీ ఎంపీలలో 7 మందిని రేవంత్ రెడ్డినే గెలిపించారు. బీజేపీ పార్టీ కూడా రేవంత్ రెడ్డిపై ఈగ వాలనివ్వడం లేదు అని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు.స్వయంగా ప్రధాని మంత్రి మోదీ ఎలక్షన్ ప్రచారంలో తెలంగాణలో ఆర్ ఆర్ ట్యాక్స్ నడుస్తుంది అని మాట్లాడిన ఈడి, సీబీఐ ఎందుకు రావడం లేదు..? ఓటుకు నోటు కేసు ఎటుపోయింది, ఎందుకు జాప్యం జరుగుతోంది..? రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయినప్పుడు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకదు కానీ ప్రధానిని కలవడానికి 15 నిమిషాల్లో అపాయింట్‌మెంట్ ఎలా దొరుకుతుంది..? బండి సంజయ్ బహిరంగంగానే రేవంత్ రెడ్డి పదవి కాపాడుకోవాలని సూచనలు ఇస్తున్నాడు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా బొంద పెట్టడానికి కాంగ్రెస్, బిజెపి కలిసి పని చేయాలి అని బండి సంజయ్ అన్నారు. బీజేపీ కాంగ్రెస్ ఒక్కటే అనే సంకేతం బండి సంజయ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి బీజేపీలో జాయిన్ అయితే స్వాగతిస్తామని ఎంపీ అరవింద్ అంటు-న్నారు. ఇది రేవంత్ రెడ్డి, బీజేపీ దోస్తానకు సంకేతము కాదా..? నేను బీజేపీ స్కూల్‌లో చదువుకున్న అని రేవంత్ రెడ్డి ఢిల్లీలో అన్నారు. హైదరాబాద్‌లో అన్నది మోదీ విన్నాడో లేదో అని మళ్ళీ అవే మాటలు ఢిల్లీలో మాట్లాడిండు.

బీజేపీలోకి వెళ్తాను అని సూచన ఇస్తున్నట్టు-న్నాడు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు రేవంత్ రెడ్డిని నమ్మకండి.. కాంగ్రెస్ పార్టీని ఖతం చేసి బీజేపీలోకి పోతారు అని ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ తెలంగాణకు ఆత్మ. తెలంగాణ కోసం కేసీఆర్ పోరాడుతున్న సందర్భంలో ఉద్యమకారులపైకి తుపాకీ ఎక్కు పెట్టిన రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు. ఏపీకి చంద్రబాబు నీళ్లు తీసుకెళ్తుంటే నోరు ముసుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ శత్రువు. కేసీఆర్ హయాంలో తలసరి ఆదాయంలో దేశంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 4వ ప్లేస్‌కు, జీడీపీలో 4వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 13వ స్దానానికి దిగజార్చిన నువ్వు తెలంగాణ శత్రువు. తెలంగాణ అప్పుల పాలైందని, తెలంగాణ ముఖ్యమంత్రిగా వెళ్తే దొంగలా చూస్తున్నారని తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు అని ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణకి అన్యాయం చేస్తున్నారు. 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకురాలే. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న టీ-డీపీ ఎంపీలు వేల కోట్లు- నిధులు తెచ్చుకున్నారు. నిధుల వరద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుపోతున్నారు. పోలవరం, అమరావతి రాజధాని, విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌కు వేల కోట్లు-, బనకచర్లకు జాతీయ హోదా తెస్తుంటే మన కాంగ్రెస్, బిజెపి ఎంపీలు ఒక్క రూపాయి కూడా తెలంగాణకు తేవట్లేదు. కాబట్టి తెలంగాణకి అసలైన శత్రువులు బీజేపీ కాంగ్రెస్ పార్టీలే..? బీఆరెస్ పార్టీకి, కేసీఆర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం.. బీఆర్ఎస్ ఎంపీలు గెలిచి ఉంటే తెలంగాణకు ఈ గతి పట్టేదా. 45 సార్లు ఢిల్లీకి పోతే 4 సార్లు కూడా రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ దొరకలేదు. తెలంగాణ ముఖ్యమంత్రి బతుకు అలా ఉంది అని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.

# ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు

మొదటిపేజీ తరువాయి..

నింపింది. ఏజెన్సీలోని గాదిగూడ మండలం పిప్పిరిలో 14 మంది రైతులు వ్యవసాయ కూలీలతో కలిసి మొక్కజొన్న విత్తులు వేసే క్రమంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం వచ్చింది. వర్షం నుంచి రక్షణ కోసం పొలంలోనే ఉన్న కర్రలతో ఏర్పాటు చేసిన గుడిసెలోకి అందరు వెళ్లారు. అదే సమయంలో గుడిసెపై పిడుగు పడింది. ఈ ఘటనలో పెందూర్ మాదర్రావు(45), సంజ(22), మంగం భీంబాయి (40), సిడాం రాంబాయి (45) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన 10 మందిని తొలుత ఝరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఆ తరువాత రిమ్స్ ఆసుపత్రికి తరిలించారు. జిల్లాలోని బేల మండలంలో వేర్వేరు ప్రాంతాల్లో పడిన పిడుగుపాట్లకు ఇద్దరు మహిళలు మృతిచెందారు. సాంగిడిలో పొలం పనులు చేస్తున్న నందిని (30), సోన్కాస్‌లో పత్తి విత్తనాలు వేస్తున్న సునీ(35)పై పిడుగు పడడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఉదయం పొలం పనులకు వెళ్లినవాళ్లు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాయి. ఉట్నూర్ మండలం కుమ్మరితాండలో వ్యవసాయ పనులు చేస్తున్న ముగ్గురు రైతులు రహదారిపై వెళ్తున్న దాదాపు 15 మంది బాటసారులు.. వర్షం రావడంతో పొలంలోని పశువుల పాకలోకి వెళ్లారు. ఆ సమయంలో పిడుగుపడటంతోనే కుమ్మరితాండలోని ఒకే కుటుంబానికి చెందిన రైతులు బోకన్ ధన్‌రాజ్ (27), నిర్మల (36), టోకన్ కృష్ణబాయి (30)లకు గాయాలయ్యాయి.

# ఆర్థిక భద్రతలో సిఏలదే కీలక పాత్ర



మొదటిపేజీ తరువాయి..

నిలపాలనే లక్ష్యంతో, రాష్ట్ర ప్రభుత్వం అనేక మెగాపథకాలపై దృష్టిసారించినట్లు- భట్టి విక్రమార్క తెలిపారు. ముఖ్యంగా, హైదరాబాద్‌ను చార్టెడ్ అకౌంట్లకు ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పార్కుల ద్వారా హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. తెలంగాణ ఈ రోజు దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ- పడుతోంది. రీజినల్ రింగ్ రోడ్, మూసీ రివైటలైజేషన్, ఫ్యూచర్ సిటీ- ప్రాజెక్టుల వంటి యోచనలతో తెలంగాణ అభివృద్ధిలో మైలురాళ్లుగా నిలుస్తోంది,' అని డిప్యూటీ- సీఎం వ్యాఖ్యానించారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు భట్టి విక్రమార్క జ్ఞానాన్ని, నైతికతను రెండు చేతుల్లో పట్టు-కొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చార్టెడ్ అకౌంట్ల కృషి తెలంగాణ రైజింగ్ లో భాగస్వామ్యం కావాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్లేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

# తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

మొదటిపేజీ తరువాయి..

ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్‌ను బదిలీ చేసింది. ఇక ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను నియమించింది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్‌ను బదిలీ చేసింది. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా లోకేష్ కుమార్‌ను నియమించింది. ఆయనకు చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) చీఫ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరిని నియమించింది. తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఎండీగా జె.శంకరయ్యను నియమించింది. తెలంగాణ భవన్ ముఖ్య కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్ బదిలీ చేసింది. సమాచార కమిషన్ సెక్రటరీగా భారతీ లకపతినాయక్‌ను నియమించింది. హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా స్నేహ శబరీష్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా టి.వినయ్ కృష్ణారెడ్డిని బదిలీ చేసింది. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ స్పెషల్ సెక్రటరీగా రాజీవ్‌గాంధీ హనుమంతును నియమించింది.స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఈ నవీన్ నికోలస్‌ను బదిలీ చేసింది. ఆర్ అండ్ ఆర్ కమిషనర్‌గా కె. శివకుమార్ నాయుడును నియమించింది. ఇక సాధారణ పరిపాలన శాఖ సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మిని బదిలీ చేసింది. జి. సృజనకి మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. వ్యవసాయ, సహకారశాఖ సంయుక్త కార్యదర్శిగా ఎల్. శివశంకర్‌ను నియమించింది.

## హైటెక్స్ వేదికగా గద్దర్ అవార్డులు: దిల్‌రాజు

హైదరాబాద్,జూన్ 12(సాక్ష్యం): హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా ఈ అవార్డుల కార్యక్రమం జరగనుందని నిర్మాత దిల్‌రాజు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించనున్న గద్దర్ పురస్కారాలపై ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు మీడియాకు వెల్లడించారు. అహ్మదాబాద్‌లో చోటు-చేసుకున్న విమాన ప్రమాదం నేపథ్యంలో రాష్ట్ర మంత్రులు హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆ విషాదరకర ఘటనపై మౌనం పాటిస్తూ సంతాపం తెలిపారు. అనంతరం, అవార్డుల వివరాలు వెల్లడించారు 14 ఏళ్ల తర్వాత జరగనున్న అవార్డుల వేడుకను విజయవంతం చేయాల్సిన బాధ్యత ఎఫ్‌డీసీతోపాటు- ఇండస్ట్రీకీ ఉంది. ఈ నెల 14న సాయంత్రం 6 గంటలకు వేడుక ప్రారంభమవుతుంది. సమాచారశాఖ ద్వారా ప్రత్యక్ష ప్రసారం కానుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సినీ అభిమానులకు చేరువవ్వాలని కోరుకుంటున్నాం. 2014 నుంచి 2023 వరకు.. బెస్ట్ ఫిల్మ్ (ఏడాదికి మూడు చొప్పు)కు సంబంధించిన హీరో, హీరోయిన్, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌లు అవార్డులు అందుకుంటారు.

# మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

మొదటిపేజీ తరువాయి..

చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వైద్య ఖర్చులన్నీ భరిస్తామని టాటా గ్రూప్ సంస్థ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. బీజే మెడికల్ కాలేజ్ హాస్టల్ భవనాన్ని పునర్నిర్మిస్తామని వెల్లడించింది. ఈ మేరకు గురువారం టాటా గ్రూప్ ఎక్స్ వేదికగా స్పందించింది. మరోవైపు ఈ ప్రమాద ఘటన నుంచి ఒకరు ప్రాణాలతో బయటపడ్డారని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ వెల్లడించారు. 11ఏ సీటు- ప్రయాణికుడు రమేశ్ బతికారన్నారు. ఈ ప్రమాదం నుంచి బయటపడిన రమేశ్ బిశ్వాస్‌కు ఆసుపత్రిలో చికిత్స జరుగుతోందని వివరించారు. ఈ ప్రమాద మృతుల సంఖ్యపై ఇప్పడే తామేమి



చెప్పలేమన్నారు. నివాస ప్రాంతంలో విమానం కూలినందున మృతుల సంఖ్య ఎక్కువే ఉండ వచ్చని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ అభిప్రాయపడ్డారు. జూన్ 12వ తేదీ మధ్యాహ్నం 1.39 గంటలకు అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి లండన్‌కు ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది. ఆ కొన్ని నిమిషాలకే ఆ విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 241 మంది మరణించారు. వీరిలో 229 మంది ప్రయాణికులు, 12 మంది విమాన సిబ్బంది ఉన్నారు. న్యూఢిల్లీ నుంచి వయా అహ్మదాబాద్ మీదగా లండన్‌కు ఈ విమానం వెళ్తోంది. మరోవైపు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుపుతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఈ ఘటన జరిగిన వెంటనే కేంద్ర మంత్రులు అమిత్ షా, రామ్మోహన్ నాయుడులు వేర్వేరుగా అహ్మదాబాద్‌కు చేరుకుని ఉన్నతాధికారులతో పరిస్థితిని సమీక్షించారు.

# విమానప్రమాదంలో 242 మంది మృతి చెందినట్లే

### నివాస ప్రాంతంలో ప్రమాదం వల్ల మృతుల సంఖ్య పెరిగే ఛాన్స్
### అహ్మదాబాద్ పోలీసు కమిషనర్ జీఎస్ మాలిక్

అహ్మదాబాద్,జూన్12(సాక్ష్యం): అహ్మదాబాద్‌లో ఇవాళ జరిగిన విమాన ప్రమాదంలో 242 మంది మరణించారు. విమానాశ్రయం నుంచి టేకాఫ్ తీసుకున్న కొన్ని క్షణాల్లోనే ఆ విమానం కూలింది. ప్రమాదం నుంచి ఎవరూ బ్రతికినట్లు- లేరని అహ్మదాబాద్ పోలీసు కమిషనర్ జీఎస్ మాలిక్ తెలిపారు. అంతర్జాతీయ మీడియా సంస్థ ద అసోసియేటెడ్ ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు. రెసిడెన్షియల్ ప్రాంతంలో విమానం కూలడం వల్ల అదనంగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన చెప్పారు. అయితే బోయింగ్ డ్రీమ్‌లైనర్ ప్రమాదం వల్ల మొత్తం ఎంత మంది చనిపోయారన్న విషయాన్ని ఇప్పుడే చెప్పలేమని, దానిపై త్వరలో ప్రకటన చేస్తామన్నారు. ప్రమాద సమయంలో విమానంలో 232 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బంది ఉన్నారు. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటీ-ష్ జాతీయులు, ఏడు మంది పోర్చుగీస్, ఓ కెనడా దేశస్థుడు ఉన్నారు. అహ్మదాబాద్‌లోని మేఘనీనగర్ ఏరియాలో ఉన్న దార్‌పుర్‌లో విమానం కూలింది. ఎమర్జెన్సీ బృందాలు ఆ ప్రాంతానికి హుటాహుటిన చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. ఏ కారణం చేత ప్రమాదం జరిగిందో అధికారులు ఇంకా నిర్ధారించలేదు. విమానంలో ప్రయాణిస్తున్న మాజీ సీఎం విజయ్ రూపానీ మృతిచెందినట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది.


**Canara Bank** A Government of India Undertaking | सिंडिकेट Syndicate

**అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ హైదరాబాద్**
(డిపి కోడ్: 2752) ఎంసిహెచ్ నం. 10-3-163 & 10-3-163/ఏ గ్రౌండ్ ఫ్లోర్, సర్కిల్ ఆఫీస్ బిల్డింగ్, రైల్ నిలయం ప్రక్కన, సికింద్రాబాద్-500 026
ఫోన్: 040-27725260, 27725259 E MAIL : cb2752@canarabank.com

Ref No. 13(8)/2752/ARMB-HYD/2025-26/SAYYADKAUSARBASHA Date: 10/06/2025

**రిడెంప్షన్ నోటీస్**

1 శ్రీ సయ్యద్ కౌసర్ బాషా ... సర్వే నం: 203 & 20... [illegible]

**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం"...)** [illegible]

i. ఇలాంటి సెక్యూర్డ్ ... ద్వారా; లేదా ii. ప్రజ... ద్వారా; లేదా iv. ప్రైవే... చట్టంలోని సెక్షన్ 13... రీడీమ్ చేసుకోవడాని... చేసుకునే మీ హక్కు ... ఇది పేర్కొన్న చట్టం ... పక్షపాతం లేకుండా ... [illegible]

తేది: 10.06.2025, ప్రదేశం: హైదరాబాద్ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



इंडियन बैंक Indian Bank | इलाहाबाद ALLAHABAD

**జోనల్ కార్యాలయం-కరీంనగర్**
3-1-860, సివిఆర్ఎన్ రోడ్, సిఎస్ఐ మిషన్ హాస్పిటల్ ఎదురుగా కరీంనగర్-505 001 E-mail : zokarimnagar@indianbank.co.in

Ref No.:ZO:KNR:FRMD:SCN/2025-26:01 Date:15/05/2025

To ,M/s చైతన్య ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ H నం. 2-5-82/1, ఇ-సేవా సెంటర్ పక్కన, నక్కలగుట్ట, హన్మకొండ, వరంగల్, తెలంగాణ. శ్రీమతి ఆకుల మానస W/o శ్రీ ఆకుల నాగరాజు (డైరెక్టర్/రుణగ్రహీత/గ్యారంటర్) చిరునామా 1: 1-1-259/A/105 100 ft రోడ్, పిజిఆర్ గార్డెన్, వడ్డేపల్లి, హన్మకొండ-506001 చిరునామా 2: [illegible]

**ఖాతా(లు) మోసంగా వర్గీకరించే ముందు షోకాజ్ నోటీసు**
**A/c(s): M/s చైతన్య ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్**
**బ్రాంచ్: హన్మకొండ 100 ఫీట్ రోడ్**

సర/మేడమ్, [illegible]

...RBI మార్గదర్శకాల ప్రకారం మోసం అని వర్గీకరించడానికి ముందు షోకాజ్ జారీ చేయడానికి ఆమోదించింది. ఖాతాల నిర్వహణలో అనేక దుష్ప్రవర్తనలు/లోపాలు, మంజూరు నిబంధనలు మరియు షరతులను పాటించకపోవడం మరియు మరింత ప్రత్యేకంగా గమనించిన వాటిని కమిటీ గమనించింది, అవి ఈ క్రింది విధంగా వివరించబడ్డాయి:-

(i) బ్యాంక్ స్టేట్‌మెంట్ విశ్లేషణ:
**క్రెడిట్ లావాదేవీలు:** M/s చైతన్య ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క బ్యాంక్ ఖాతా స్టేట్‌మెంట్‌లోని **క్రెడిట్ లావాదేవీలను విశ్లేషించినప్పుడు,** రుణగ్రహీత చైతన్య ఎంటర్‌ప్రైజెస్ నుండి రూ. 5.86 కోట్లు అందుకున్నారని మరియు అదే పార్టీకి రూ. 6.74 కోట్లు బదిలీ చేశారని గమనించబడింది, ఇక్కడ చైతన్య ఎంటర్‌ప్రైజెస్‌కు రూ. 0.88 లక్షల నిధుల బదిలీ జరిగింది, ఇది నిధుల మళ్లింపును సూచిస్తుంది. **డెబిట్ లావాదేవీలు:** కంపెనీ డైరెక్టర్ అయిన ఆకుల నాగరాజుకు చేసిన చెల్లింపులు క్రింది విధంగా ఉన్నాయి: -

| FY | Sum of Debit Txns (In Crs) |
|---|---|
| 2017-18 | 0.50 |
| 2018-19 | 2.76 |
| 2019-20 | 2.78 |
| 2020-21 | 4.11 |
| 2021-22 | 4.24 |
| 2022-23 | 6.26 |
| 2023-24 | 0.44 |
| TOTAL | 21.09 |

పైన పేర్కొన్న రూ. 21.09 కోట్లలో, రూ. 0.61 లక్షలు డైరెక్టర్ పేరు మీద ఆస్తుల కొనుగోలుకు సంబంధించినవి.
(ii) రుణగ్రహీత 2021-22 ఆర్థిక సంవత్సరంలో స్థిరాస్తుల కొనుగోలు చేసినట్లు గమనించబడింది.
ఇక్కడ CC ఖాతా ద్వారా చెల్లింపు జరిగింది, ఇది నిధుల దుర్వినియోగానికి రుజువు.
రుణ నిధుల వినియోగం క్రెడిట్ సౌకర్యం యొక్క పేర్కొన్న ఉద్దేశ్యంతో ఏకీభవించదు, ఇది సంభావ్య దుర్వినియోగాన్ని సూచిస్తుంది.
ఆస్తుల కొనుగోలు కోసం CC బ్యాంక్ స్టేట్‌మెంట్ నుండి చెల్లింపు వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

| CC Ac No. | తేది | వివరణ | అమౌంట్ | రిమార్కులు |
|---|---|---|---|---|
| 6505272912 | 05.03.2022 | DD Issue | 80,23,600 | Sale deed no. 1406/2022 dated 07.03.2022 Property No. 45 |
| 6505272912 | 05.03.2022 | DD Issue | 20,11,939 | Sale deed no. 1435/2022 dated 07.03.2022 Property No. 46 |
| 6505272912 | 21.01.2019 | ANAGARAJU IDIBR52019012117652901 | 7,00,058 | Sale deed no. 1924/2019 Dated 08.01.20219 Property No. 39 |
| 6505272912 | 20.03.2019 | ANAGARAJU IDIBH19079479503 | 12,00,028 | Sale deed no. 1924/2019 Dated 08.01.20219 Property No. 39 |
| 6505272912 | 22.03.2019 | ANAGARAJU IDIBR52019032218038446 | 12,00,059 | Sale deed no. 1924/2019 Dated 08.01.20219 Property No. 39 |

ఆస్తి నంబర్ 49 (సేల్ డీడ్ నంబర్ 2121 ఆఫ్ 2022 తేదీ 26.05.2022)లోని ఆస్తుల కొనుగోలు కోసం CC A/c 6505272912 (పరిమితి 50.00 కోట్లు) ఉపయోగించినట్లు గమనించబడింది:
a) 27.04.2022 తేదీ నాడు, M/s చైతన్య ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క CC A/c 6505272912 నుండి రూ. 30.50 లక్షలు డెబిట్ చేయబడ్డాయి మరియు మేనేజింగ్ డైరెక్టర్ అకుల నాగరాజు యొక్క SB A/c 6532533247 కు జమ చేయబడ్డాయి. 27.04.2022 తేదీ నాడు, ఆకుల నాగరాజు యొక్క SB A/c 6532533247 నుండి రెండుసార్లు రూ. 25.00 లక్షలు డెబిట్ చేయబడ్డాయి మరియు మొత్తం రూ. RTGS ద్వారా శ్రీ శివ సాయి బిన్నీ రైస్ మిల్లుకు రూ. 50.00 లక్షలు పంపబడ్డాయి, వీరు ఆస్తి నంబర్ 49 యొక్క విక్రేత UTR నంబర్ IDIBR52022042728177191 మరియు UTR నంబర్ IDIBR52022042728177199 లను వరుసగా కలిగి ఉన్నారు.
b) 02.06.2022న, M/s చైతన్య ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క CC A/c 6505272912 నుండి రూ. 81.00 లక్షలు డెబిట్ చేయబడ్డాయి మరియు M/s చైతన్య ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క కరెంట్ ఖాతా 6671962686 కు జమ చేయబడ్డాయి. 02.06.2022న, M/s చైతన్య ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క CA a/c 6671962686 ... [illegible]

మీ విధేయుడు | జోనల్ మేనేజర్



**Bank of India** Relationship beyond banking

సుల్తాన్‌బజార్ బ్రాంచ్ అడ్రస్: 4-3-161, గ్రౌండ్ ఫ్లోర్, హనుమాన్ టెక్డీ, సుల్తాన్ బజార్, హైదరాబాద్ 500 001
Email Id Sultanbazar.telangana@bankofindia.co.in
Web: www.bankofindia.com

Ref. No.SBZR/SARFAESI/2025-26/7511-160 Date: 12/06/2025
Annexure A By Registered Post A/D

To, **గుజ్జల్ల పుల్లయ్య** S/o మహానంది హెచ్ నెం 7-1-304 హట్స్ సివిల్ సప్లైస్ దాసరంబస్తి బాలయ్య నగర్ బికె గూడ ఎస్ఆర్ నగర్ బల్కంపేట్ హైదరాబాద్-500038 మొ.: 9666561070.
**గుజ్జల పుల్లయ్య** S/o మహానంది హెచ్.నెం 7/1240 మారుతీ నగర్ గూటి, అనంతపురం ఆంధ్ర ప్రదేశ్-515401 [illegible]
... నగర్ బల్కంపేట్ హైదరాబాద్-500038 మొ.: 9666561070.
**గుజ్జల్ల రామాంజేనేయులు** S/o జి పుల్లయ్య హెచ్ నెం 7-1-304 హట్స్ సివిల్ సప్లైస్ దాసరంబస్తి బాలయ్య నగర్ బికె గూడ ఎస్ఆర్ నగర్ బల్కంపేట్ హైదరాబాద్-500038 మొ.: 9666561070.
**గుజ్జల్ల రామాంజేనేయులు** S/o జి పుల్లయ్య H.No. 7/1240 మారుతీ నగర్ గూటి, అనంతపురం 4 ఆంధ్రప్రదేశ్- మొ.: 9666561070.
**గుజ్జల్ల రామాంజేనేయులు** S/o జి పుల్లయ్య ప్లాట్ నెం 232/సి మున్సిపల్ H.No. 7-1-277/103 బి కె గూడ ఎస్ఆర్ నగర్ బల్కంపేట్ హైదరాబాద్-500038 మొ: 9666561070

సర్/మేడమ్,

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 U/S 13(2) నోటీసు**

మీరు చేసిన అభ్యర్థన మేరకు, ఈ నోటీసు తేదీ నాటికి బ్యాంకు మీకు రూ.70,00,000/- (రూపాయలు డెబ్బై లక్షలు) గృహ రుణం మరియు దాని కింద ఉన్న బకాయిల మొత్తాన్ని కలిపి వివిధ క్రెడిట్ సౌకర్యాలను మంజూరు చేసింది: -

| క్ర.సం. | ఫెసిలిటి రకం | మంజూరు చేయబడిన పరిమితి | చెల్లించాల్సిన బకాయిలు |
|---|---|---|---|
| 1 | Home Loan - 860775110000160 | Rs.70,00,000/- | Rs. 59,54,108 /- + Interest @ 9.10 % p.a. W.e.f. 05.05.2025 on monthly rests |

2. బ్యాంకు మంజూరు చేసిన పైన పేర్కొన్న గృహ రుణం కింది ఆస్తులు/సెక్యూరిటీల ద్వారా సురక్షితం చేయబడింది (బ్యాంకుకు వసూలు చేయబడిన ఆస్తులు/ఆస్తుల వివరాలు):-
హైదరాబాద్-తెలంగాణ రాష్ట్రంలోని సంజీవ రెడ్డి నగర్‌లో ఉన్న GHMC PTIN నం. 1100715919, శ్రీ గుజ్జల పుల్లయ్య పేరు మీద 232/C, మున్సిపల్ నం.7-1-277/103, గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తుతో కూడిన ఆస్తి, 125.00 చదరపు గజాలు లేదా 104.51 చదరపు మీటర్ల విస్తీర్ణంలో **EQM** మరియు సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నంబర్.233/C; దక్షిణం: ఇంటి నంబర్.231/C; తూర్పు: రోడ్డు; పడమర: ఇంటి నంబర్.239/C;
3. మీరు చెప్పిన క్రెడిట్ సదుపాయాల కింద బ్యాంకుకు మీ బకాయిలను తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయినందున, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ఆదేశాలు/మార్గదర్శకాల ప్రకారం **03.06.2025** నుండి అమలులోకి వచ్చే విధంగా మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించాము.
4. పైన పేర్కొన్న కారణాల దృష్ట్యా, పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(2) కింద మేము మీకు నోటీసు ఇస్తున్నాము మరియు ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు **రూ. 59,54,108 /- + వడ్డీ @ 9.10%** ... [illegible]
5.–10. [illegible]

సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా



**Bank of India** Relationship beyond banking

సుల్తాన్‌బజార్ బ్రాంచ్ అడ్రస్: #4-3-161, గ్రౌండ్ ఫ్లోర్, హనుమాన్ టెక్డీ, సుల్తాన్ బజార్, హైదరాబాద్ 500 001
Email Id Sultanbazar.telangana@bankofindia.co.in
Web: www.bankofindia.com

Ref. No.SBZR/SARFAESI/2023-24/7511-163 Date: 28/03/2025
Annexure A By Registered Post A/D

To, ... [illegible] ... రాజేంద్రనగర్ సర్కిల్ రంగారెడ్డి జిల్లా, తెలంగాణ పిన్‌కోడ్: 500030
**శ్రీమతి సమ్రీన్ బేగం జీనత్** క్యాసల్ ఫ్లాట్ నం: 102 మొదటి అంతస్తు ఉప్పర్‌పల్లి గ్రామం జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ రంగారెడ్డి జిల్లా, తెలంగాణ పిన్‌కోడ్: 500030
**శ్రీ అబ్బాస్ షేక్** 8-7-178/45, ప్లాట్ నం. 45 స్వర్ణధామ నగర్, డైరీ ఫామ్ రోడ్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, హైదరాబాద్-500011
**శ్రీమతి సమ్రీన్ బేగం** 8-7-178/45, ప్లాట్ నం. 45 స్వర్ణధామ నగర్, డైరీ ఫామ్ రోడ్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, హైదరాబాద్-500011 మొబైల్ నం. 9573478618
1. **శ్రీమతి. టి. రుత్తమ్మ** Hనం:2-5-51 చింతల్‌మెట్, ఉప్పర్‌పల్లి అత్తాపూర్, కెవి రంగారెడ్డి పిన్‌కోడ్:500048.
2. **శ్రీ టి. ప్రశాంత్ కుమార్** హెచ్ నెం: 2-5-51 చింతల్‌మెట్, ఉప్పర్‌పల్లి అత్తాపూర్, కెవి రంగారెడ్డి పిన్‌కోడ్: 500048

సర్/మేడమ్,

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 U/S 13(2) నోటీసు**

మీరు చేసిన అభ్యర్థన మేరకు, ఈ నోటీసు తేదీ నాటికి బ్యాంకు మీకు **రూ.67,00,000/- (రూపాయలు అరవై ఏడు లక్షలు) గృహ రుణం** మరియు దాని కింద ఉన్న బకాయిల మొత్తాన్ని కలిపి వివిధ క్రెడిట్ సౌకర్యాలను మంజూరు చేసింది: -

| క్ర.సం. | ఫెసిలిటి రకం | మంజూరు చేయబడిన పరిమితి | చెల్లించాల్సిన బకాయిలు |
|---|---|---|---|
| 1 | Home Loan - 860775110000163 | Rs.67,00,000/- | Rs. 71,21,453.65 + Interest @ 9.25 % p.a. w.e.f. 28.02.2025 on monthly rests |

2. బ్యాంకు మంజూరు చేసిన పైన పేర్కొన్న గృహ రుణం కింది ఆస్తులు/సెక్యూరిటీల ద్వారా సురక్షితం చేయబడింది (బ్యాంకుకు వసూలు చేయబడిన ఆస్తులు/ఆస్తుల వివరాలు):-
**తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ సర్కిల్, GHMC, ఉప్పర్‌పల్లి గ్రామంలో ఉన్న సర్వే నంబర్ 38/partలో మొదటి అంతస్తులో 2055.00 చదరపు అడుగుల బిల్టప్ ఏరియాతో పూర్తయిన శ్రీ షేక్ అబ్బాస్ పేరు మీద నివాస ఫ్లాట్ నెం.102 యొక్క EQM, గోడ మందం మరియు సాధారణ ప్రాంతంతో సహా 64.77 చదరపు గజాల భూమిలో విభజించబడని వాటా, "జీనత్ క్యాజిల్"లోని సెల్లార్‌లో ఒక్కొక్కటి 112 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు కార్ల పార్కింగ్ స్థలం, ప్లాట్ నంబర్లు 2, 3, 5, 6, 7, 8, 9, & ఓపెన్ ల్యాండ్ మరియు సరిహద్దులు: తూర్పు: కారిడార్ పడమర: ఓపెన్ టు స్కై ఉత్తరం: ఓపెన్ టు స్కై దక్షిణం: ఓపెన్ టు స్కై.**
3. మీరు చెప్పిన క్రెడిట్ సదుపాయాల కింద బ్యాంకుకు మీ బకాయిలను తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయినందున, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ఆదేశాలు/మార్గదర్శకాల ప్రకారం **27.03.2025** నుండి అమలులోకి వచ్చే విధంగా మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించాము.
4. పైన పేర్కొన్న కారణాల దృష్ట్యా, పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(2) కింద మేము మీకు నోటీసు ఇస్తున్నాము మరియు ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు **రూ. 71,21,453.65 /- + వడ్డీ @9.25%** 28.02.2025 నుండి ... [illegible]
5.–10. [illegible]

సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

## డ్రైవర్లు రహదారులపై ఉన్న భద్రత సూచనలను తప్పక పాటించాలి: ఎం వి ఐ జిలాని

కోదాడ జూన్ 12 (సాక్ష్యం):
డ్రైవర్లు రహదారులపై ఉన్న భద్రతా సూచనలను తప్పకుండా పాటించాలని మోటార్ వాహన తనిఖీ అధికారి షేక్ జిలాని అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని ఎం వి ఐ కార్యాలయావరణలో పాఠశాల బస్సు డ్రైవర్లతో నిర్వహించిన సమావేశం , అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులతో వెళ్లే వాహనాలలో సహాయకులను





ఏర్పాటు చేసుకోవాలన్నారు. కోదాడ పరిధిలో 220 కి పైగా స్కూలు , కాలేజీ బస్సులు ఉన్నాయి. అందులో ఇప్పటి వరకి 95% వాహన సామర్థ్య పరీక్షలు చేయించినారు,మిగిలిన బస్సులు కూడా తొందరగా వాహన సామర్థ్య పరీక్షలు చేయించగలరు.స్కూలు బస్సు డ్రైవర్లు నిబంధనలు కచ్చితంగా పాటించాలి.స్కూల్ యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించాలి అని సూచించారు.పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు , దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను ఆపాలి.డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయకూడదు పిల్లలను గమ్య స్థానాలకు జాగ్రత్తగా చేరవేయాలి.బస్సు డ్రైవర్లు మద్యం సేవించి , సెల్ఫోన్లు ఉపయోగించినట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు.బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్ ఫైర్ సిలిండర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి. బస్సులో సీటు కెపాసిటీకి మించి స్కూల్ పిల్లలను ఎక్కించరాదు, ఎక్కించిన యెడల కఠిన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అమానుషమైన బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లాలో తారా ప్రభుత్వ కళాశాల ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ నిరోధక దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసెస్ రత్న ప్రసాద్ తెలిపినారు.



14 సంవత్సరాల లోపు బాల బాలికలను ప్రమాదకరమైన పనులలో నియమించరాదని చట్టాలు అనేకం ఉన్న నేటికీ తల్లిదండ్రులు మరియు సమాజంలోని ఉన్న పరిస్థితుల వల్ల ప్రమాదకరమైన పరిశ్రమలతో పాటు సాధారణమైన పనులలో కూడా చిన్న పిల్లలను ఉపయోగించుకోవడం ఆందోళన కలిగించే విషయమని తెలిపినారు. 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు విద్యా సదుపాయాలు అందించినట్లయితే వారు సమాజంలో ఉన్నతమైన వారుగా ఎదగడమే కాకుండా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలుగుతారని, అటువంటి భారతదేశాన్ని నిర్మించే బాధ్యత మన అందరి పైన ఉందని తెలిపినారు. బాల కార్మిక వ్యవస్థ ఏ రూపంలో ఉన్న అది ఏర్యమైనదని, ఎవరైనా బాల కార్మికులతో పని చేయిస్తున్నట్లయితే సంబంధిత సమాచారాన్ని లేబర్ డిపార్ట్మెంట్ కు తెలియజేస్తే వారు చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపినారు .పౌరులుగా మనమందరము బాధ్యత వహించి బాల కార్మికుల ను వివిధ పనులలో నిర్మించే బదులుగా వారికి ప్రభుత్వ విద్యాసంస్థలలో ఎన్రోల్మెంట్ చేయించినట్లయితే వారు విద్యను నేర్చుకోవడంతోపాటు సమాజంలో సరైన పౌరులుగా ఎదగడానికి అవకాశం ఉంటుందని తెలిపినారు. కావున మనమందరము ఉమ్మడిగా బాల కార్మిక వ్యవస్థకు నిర్మూలనకు కృషి చేద్దామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్. డాక్టర్ సదయ కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మంచినీటి పైపులైను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

కంటోన్మెంట్, జూన్ 12 (సాక్ష్యం న్యూస్):
కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని వార్డు 1, బాపూజి నగర్ సెంటర్ పాయింట్ అడ్డా వద్ద డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్ ను ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. బాపూజి నగర్ పరిసర ప్రాంతాల్లో నీటి కొరతను తీర్చడానికి 45 లక్షల రూపాయలతో 300 మిమి డిఐ మెయిన్ ఫీడర్ పైప్లైన్నను ఏర్పాటు చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కొత్త పైప్ లైన్ నిర్మాణం నెల రోజుల వ్యవధిలో పూర్తవుతుందని బాపూజి నగర్ పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు ఈ పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా పెరిగి వారి కష్టాలు తీరుతాయని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు ముప్పిడి మధుకర్, బల్వంత్ రెడ్డి, మారుతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మెదక్ నియోజకవర్గ అభివృద్ధి అగ్రగామిగా నిలిపేందుకు విశేష కృషి

### మెదక్ నియోజకవర్గ శాసనసభ్యుడు మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ జిల్లా ప్రతినిధి,
సాక్ష్యం న్యూస్ 12 జూన్:
గురువారం శంకరంపేట మండల కేంద్రంలో రాదేసేమ్ ఫంక్షన్ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 420 మంజూరి పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ గత పాలకులు పదేళ్ల కాలంలో కనీసం ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని ఈరోజు మన మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా ఏ మండలానికి వెళ్లి ఏ గ్రామం పోయినా చూసిన గతంలో ఇందిరమ్మ రాజ్యం లో ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు దర్శనమిస్తాయని అన్నారు.

ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాతే మెదక్ నియోజకవర్గంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనవని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ఒకలాగా చేసే పద్ధతి మా ప్రభుత్వానికి కాదని ,మీ ఇంట్లో ఒక కుటుంబ సభ్యుని లాగా ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు చెప్పిన విధంగానే అభివృద్ధి సంక్షేమ సేవా కార్యక్రమాలు చేపట్టి మెదక్



నియోజకవర్గాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు . విద్యా ,వైద్యం ప్రదాన అజెండాగా చేసుకునే పిల్లలకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలని రామాయంపేట మెయిన్ రోడ్ లో 25 ఎకరాలలో 200 కోట్ల రూపాయలు వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మించుకునే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు , ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం,ఇతర ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగులో మెదక్ జిల్లా ఆదర్శంగా నిలవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి
సాక్ష్యం న్యూస్ 12 జూన్:
బుధవారం కలెక్టర్ శివంపేట మండలం రత్నాపూర్ గ్రామంలో జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జిల్లా , ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ , జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ , ఏ డి ఏ సంధ్యారాణి, ఆయిల్ ఫామ్ కంపెనీ సీఈవో వీరారెడ్డి , మండల వ్యవసాయ అధికారులు, ఆయిల్ ఫామ్ సిబ్బంది, రైతులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ఆయిల్ పామ్ తోటల సాగుకు అనుకూలంగా వుందని %××ూా=% ఆయిల్ పామ్ పరిశోదన స్థానం, పెదవేగి శాస్త్రవేత్తలు జిల్లాను సందర్శించి ధృవీకరించగా, 2023-24 సంవత్సరం నుండి జిల్లాలో ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. మెదక్ జిల్లాలో 2023-24 సంవత్సరంలో 78 మంది రైతులు 336 ఎకరాలలో, 2024-25 సంవత్సరం లో 152 రైతులచే 533 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేపట్టడం జరిగినది. ఈ సంవత్సరం అనగా 2025-26 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2500 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళికా చేసుకోవడం జరిగినది. ఇప్పటివరకు 1545 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగినది. అందులోనుండి 771 ఎకరాలు ఆయిల్ పామ్ తోటలు పెట్టడానికి





సిద్ధంగా ఉన్నాయన్నారు. మెదక్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు నిమిత్తం రైతులకు మొక్కలు సరాఫరా చేయుటకు %వీ/ం%. లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీ వారు చెల్మెడ గ్రామం నిజాంపేట్ మండలంలో 40 ఎకరాల స్థలంలో నర్సరీని స్థాపించడం జరిగినది. తెలిపారు. ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టు రైతులకు మొక్కలపై 11,001/- రాయితితో పాటు నాలుగు సంవత్సరములు తోట నిర్వహణ మరియు అంతర పంటల సాగు కొరకు ఎకరాకు సంవత్సరానికి రూ.4,200/- చొప్పున మొత్తంగా రూ.16,800/- రాయితీ సొమ్మును రైతుల ఖాతాకు జమ చేయబడును. ఆయిల్ ఫాం సాగు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని రైతులు నష్టపోవడం జరగదని అందుచేత రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి పెట్టాలన్నారు. శివంపేట మండలం రత్నాపూర్ గ్రామంలో బానోత్ బోని, భానోత్ రవి 7:30 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ముందుకు వచ్చినందుకు ఉద్యానవన, వ్యవసాయ శాఖ తరపున వారిని కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలో పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. జిల్లావ్యాప్తంగా రైతులు అత్యధిక శాతంలో వరి పండిస్తారని, పంట మార్పిడి చేయకుండా వరి పండించడం వల్ల దిగుబడిలో వ్యత్యాసాలు వచ్చి రైతులకు ఆశించిన ఆదాయం ఉండదన్నారు పంట మార్పిడి చేపట్టినట్లయితే భూమి సారవంతమై ఆదాయాలు మెండుగా ఉంటాయన్నారు. రైతులందరూ ఆయిల్ ఫామ్ పై మొగ్గు చూపాలన్నారు . ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ మొక్కలతో పాటు, డ్రిప్ సిస్టం, ఆయిల్ ఫామ్ నిర్వహణకు సబ్సిడీ అందిస్తుందన్నారు. రత్నాపూర్ గ్రామంలో రైతులు 7:30 ఎకరాల ఆయిల్ ఫామ్ గాను 428 మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఇందుకుగాను 02 లక్షల 90 వేల రూపాయల సబ్సిడీ మూడు సంవత్సరాల్లో మంజూరు అవుతుందన్నారు. ఆయిల్ ఫాం సాగు కు ఒక ఎకరాకు లక్షన్నర నికర ఆదాయం చేకూరుతుందన్నారు. ఇదేవిధంగా ఏడెకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేసినట్లయితే 10 లక్షల ఆదాయం ఆశాజనకంగా చేకూరుతుందన్నారు. ఆయిల్ ఫాం పంటకు పాడు చేసే విధంగా ఏ ఇతర జంతువుల బెడద ఉండదని తెలిపారు. ఇప్పుడు వేసిన ఆయిల్ ఫామ్ పంటను మూడు సంవత్సరాలు జాగ్రత్తగా కాపాడుకుంటే నాలుగో సంవత్సరం నుంచి మంచి గిట్టుబాటు ధర ఆదాయం చేకూరుతుందన్నారు. ఆయిల్ ఫాం పంటను జిల్లాలో అధిక మొత్తంలో సాగు చేయాలని, మండల వ్యవసాయ అధికారులు రైతులు దగ్గరకు వెళ్లి ఆయిల్ పంట యొక్క పూర్తి వివరాలను రైతులకు అవగాహన చేయడం జరుగుతుందని తద్వారా రైతులందరూ ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలి అన్నారు.రైతుల అభ్యున్నతి రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకొని సుస్థిర వ్యవసాయం దిశగా అడుగులు వేస్తూ ముందుకు పోవాలన్నారు మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడి మరియు లాభం పొందవలసిందిగా కలెక్టర్ సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ %వీణ% వీరా రెడ్డి గారు, మేనేజర్ కృష్ణ రావు మరియు ప్రతినిధులు, మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు, రైతులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం

మెదక్ జిల్లా ప్రతినిధి
సాక్ష్యం న్యూస్ 12 జూన్:
రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం మనోహరాబాద్ మండలం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత,పాఠశాలలో పాఠశాలల పున: ప్రారంభం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రార్థన ఇచ్చి కోట్లాది రూపాలు ఖర్చు చేసి పాఠశాలల్లో వసతులు, మెరుగైన విద్య అందిస్తుందని అన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదివి ఉన్నదా స్థానాలకు ఎదగాలన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యం నిర్దేశించుకుని బాగా చదివి మంచి స్థానంలో ఉన్నప్పుడే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు, తాము న్న ప్రాంత ప్రజలు సంతోష పడతారని అన్నారు. ప్రభుత్వం ప్రతి విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థి పై లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేసి యూనిఫార్మ్, ఉపాధ్యాయుల జీతాలు, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు,



నోట్ బుక్స్, వర్క్ బుక్స్ అందిస్తుందన్నారు. తరగతి గదుల్లో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రతిరోజు తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లేలా చూడాలని తల్లిదండ్రులను కోరారు. సెలవు రోజుల్లోనే శుభకార్యాలు, ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు గురించి చుట్టుపక్కల ఉన్న వారికి తెలియజేసి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలని పేరెంట్స్ కు సూచించారు. బడిబాట కార్యక్రమంలో నూతన అడ్మిషన్లు బాగా పెరగాలన్నారు.. అనంతరం కలెక్టర్ విద్యార్థినులతో కలిసి భోజనం చేసి చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫామ్స్, టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ కలెక్టర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన నాయకులు

ఖానాపురం ,జూన్ 12(సాక్ష్యం న్యూస్ ) :
ఖానాపురం మండలం ధర్మరావుపేట గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఖానాపురం మండల అధ్యక్షులు శాఖమూరి హరిబాబు నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి సలహాలతో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల ఓబీసీల అధ్యక్షులు వల్లె శ్రీనివాస్ ,ఎంపీటీసీ బల్గూరి విజాకర రావు ,గ్రామ పార్టీ



అధ్యక్షులు కొనుకటి రాజు ,కార్యదర్శి లింగాల మల్లికార్జున్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు జలేంద్ర చారి సుధన్ సునీత బాలు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.అలాగే ఖానాపురం మండలం వేపచెట్టు తండ గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి భూమి పూజ చేసి ప్రొసీడింగ్ కాపీలను అందివ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గూగులోతు రాజు నాయక్ పంచాయతీ కార్యదర్శి భూక్య సుధాకర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ హేమ నాయక్ మూడు కిషన్ నాయక్ గుగులోతు హేమ నాయక్ ఇస్లావత్ వాగ్య నాయక్ బోడ మురళి బోడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేత

సాక్ష్యం న్యూస్ సదాశివపేట:
సంగారెడ్డి జిల్లా సదాశివపేట



మండలంలోని ఆత్మకూర్ లో గల ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల ఎల్లారం పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫాంలను అందించడం జరిగిందని,ప్రభుత్వం ఆదేశం ప్రకారం మండలంలోని ప్రతి పాఠశాలలు వేసవి సెలవుల తర్వాత, పునః ప్రారంభమైన రోజే ప్రతి విద్యార్థికి యూనిఫాం,నోటు పుస్తకాలు మరియు పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందజేయడం జరిగిందని, ఈ సదావకాశం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మాత్రమే ఉంటుందని, విద్యార్థులకు ఎంతగానో ఉ



పయోగపడుతుందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు నాగరాణి బస్వరాజ్ ఏఏపిసి చైర్ పర్సన్లు అమృతమ్మ, శ్రీదేవీ సిఆర్పిలు మల్లేశం రాజేశ్వర్ టీచర్స్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## ఫిట్ నెస్ పరీక్షలు చేయించుకోలేని స్కూల్ బస్సులను సీజ్ చేస్తాం

నారాయణఖేడ్ జూన్12( సాక్ష్యం న్యూస్)
ఈరోజు నారాయణఖేడ్ పరిధిలో స్కూల్ బస్సులను తనిఖీ చేయడం జరిగింది. రోడ్డుపై ఫిట్ నెస్ చేయించుకోలేని బస్సులను సీజ్ చేయడం జరుగుతుంది మరియు నిబంధనలు పాటించని స్కూల్స్ పై చర్యలు తీసుకుంటాం. ఇప్పటివరకు 80% స్కూల్ బస్సులకు సామర్థ్య పరీక్షలు పూర్తి చేసుకున్నాయి. మిగతా బస్సులు కూడ ఫిట్నెస్ చేయించుకోవాలని లేనిచో అట్టి బస్సులను సీజ్ చేయాల్సివస్తుంది.



## గూడూరు గురుపీఠంలో ప్రత్యేక పూజలు.!

### కొడకంచి బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదానం.!!

సాక్ష్యం న్యూస్, శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గురు పీఠం దేవాలయంలో లోని దేవుళ్లకు శ్రీ షిరిడి సాయిబాబమరియు దత్తాత్రేయ దేవ్ దేవుళ్లకు ఈరోజు జ్యేష్ఠ బహుళ పాడ్యమి గురువారము శ్రీ గురు పీఠంలోని శ్రీ దత్తాత్రేయ మహా స్వామి పంచాయతనం మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో అర్చకులు శక్తి తివారి, ఆశు తివారి అధ్వర్యంలో





మహా పూజలు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ క్రిష్ణ వేణి దంపతుల ఆధ్వర్యంలో జరిగాయి. ఉదయం 6 గంటల 30 నిమిషాలకు కాకడ హారతి తో ప్రారంభించి శ్రీ సాయినాథ అభిషేక అష్టోత్తర శోడోపచార పూజా, మరోవైపు శ్రీ దత్తాత్రేయ మహాస్వామి దర్బారు కలియుగ అవతార్ల అభిషేక అష్టోత్తర శోడోపచార పూజ అనంతరం, శ్రీ సాయినాథ మందిరం లో 12 గం.లకు మధ్యాహ్న హారతి తదనంతరం అశేషం గా తరలి వచ్చిన భక్తులకు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ క్రిష్ణ వేణి దంపతులు, కొడకంచి బ్రదర్స్ భక్తుల కు అన్న ప్రసాద వితరణ చేశారు.శ్రీ గురుపీఠం చారిబుట ట్రస్ట్ గౌరవ సభ్యులు జిన్నారం పెద్దగొని శ్రీనివాస్ గౌడ్ స్వరాజ్యలక్ష్మి, , రాజ్యం బిక్షపతి గౌరవ సభ్యులు గురు పీఠం సేవా సభ్యులు, కొంతంపల్లి సత్యనారాయణ గౌడ్, బల్కంపేట భాస్కర్, గొల్ల ఆంజనేయులు, శ్రీ కొడకంచి శ్రీనివాస్ గౌడ్ కృష్ణవేణి దంపతులను , కొడకంచి బ్రదర్స్ ను శాలువుతో సత్కరించి శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ మెమెంటోను అందజేశారు.

## శివంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సాక్ష్యం న్యూస్, శివంపేట:

శివంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శివంపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ను కలెక్టర్ సందర్శించి ఆయన





మాట్లాడారు జిల్లా పరిషత్ హై స్కూల్లో 17 క్లాస్ రూమ్స్ ఉన్నాయని , హై స్కూల్ పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, జూనియర్ కాలేజ్ నిర్వహణకు రెండు గదులు అవసరం ఉన్న పక్షంలో పరిశీలించడం జరిగిందని. ప్రణాళిక బద్ధంగా తదుపరి చర్యలు చేపడతామన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎస్సీ కాలనీ గౌమారం లో విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య దొరుకుతుందని మరియు విద్యార్థులకు మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకి పౌష్టిక ఆహారంతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు యూనిఫార్మ్ కూడా ప్రభుత్వం అందజేస్తున్న సందర్భంలో ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకొని ప్రైవేటు పాఠశాల మోజులో పడి అధిక ఫీజులు కట్టి ఆర్థికంగా నష్టపోవద్దని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి , మండల విద్యాధికారి బుచ్చా నాయక్ , ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం గోమారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీణ కుమారి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.మండలంలో అన్ని పాఠశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది .

## హన్మకొండ కలెక్టర్ , జీడబ్ల్యూఎంసీ కమిషనర్ బదిలీ

హన్మకొండ జూన్ 12 (సాక్ష్యం న్యూస్ ) :

ప్రభుత్వం భారీగా ఐఏఎస్ లను బదిలీ చేసింది. గురువారం సాయంత్రం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీల్లో భాగంగా హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య సంగారెడ్డికి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో జీహెచ్ఎంసీ అడిషన్ కలెక్టర్ శబరిష్ ను నియమించింది. అలాగే గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకెడే కరీంనగర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో కరీంనగర్ కార్పొరేషన్ కమిషనర్ చహత్ బాజ్ పాయ్ కి పోసింగ్ ఇచ్చారు.

## రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు : మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లా ప్రతినిధి
సాక్ష్యం న్యూస్ 12 జూన్:

రాష్ట్రం లో వ్యవసాయం మీద ఆధారపడి జీవించే రైతన్నలకి అండ దండ గా ఉండాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని అదనపు కలెక్టర్ నగేష్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ నగేష్ ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచనలు సలహాలతో జిల్లా లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరుగుతుందని ముగింపు దశలో కొనుగోలు ప్రక్రియ ఉందని తెలిపారు.

గత ఏప్రిల్ 18 వ తేదీ న జిల్లా ల్లో సన్న రకం కి 92 దొడ్డు రకం కి 406 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు మొత్తం 498 కేంద్రాల ద్వారా 3,19,460,480 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసామని...701 కోట్ల రూపాయలు రైతుల ఖాతా లో జమ 488 సెంటర్లు కొనుగోలు పూర్తిచేసుకుని ముగించడం జరిగిందన్నారు. కేవలం 10 కొనుగోలు సెంటర్లలో మాత్రమే రన్నింగ్ జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ఇందులో భాగస్వామ్యం అవుతున్న ప్రతీ ఒక్క అధికారిని అదనపు లెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు లిజిల్లా లో కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేందుకు తీసుకొన్న చర్యల గురించి అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ఇంచార్జులకు.. ముందస్తుగా ఏర్పాట్ల పైన తగిన శిక్షణ ఇచ్చాం అన్నారు.రైతులకు సరిపడా టార్పలిన్లు అందజేశాం అని చెప్పారు. వడ్లు తూర్పారా పట్టేందుకు అవసరమగు అధునాతన ఆటోమేటిక్ యంత్రాలను అందుబాటులో ఉంచాం అని తెలిపారు. తగినన్ని గొనె సంచులు సరఫరా చేయడంతో పాటు.. ధాన్యం రవాణా చేయుటకు సరిపడా లారీలు ఏర్పాటు చేసాం జిల్లా స్థాయి అధికారులు నేరుగా కొనుగోలు కేంద్ర ఇంచార్జులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ, క్షేత స్థాయి పరిశీలన జరిగిందన్నారు. వాట్సప్ గ్రూపులో రోజువారీగా వాతావరణ



సూచనలు చేస్తూ రైతులను అప్రమత్తం చేసాం అని పేర్కొన్నారు. ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా సంబందిత మండల తహసిల్దార్ నుంచి మొదలుకుని జిల్లా స్థాయి అధికారులు కేంద్రాలు సందర్శించి ఆయా సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించేలా తగు ఆదేశాలు ఇచ్చాం అని తెలిపారు. ప్రతీరోజు పర్యవేక్షణ లు , టెలీకాన్ఫరెన్స్ , గూగుల్ మీట్ ద్వారా పలు సూచనలు చేసినట్లు వివరించారు. మిల్లుల వద్ద దిగుమతులను రోజువారి పర్యవేక్షణ చేపించడం జరిగిందన్నారు. గన్ని బ్యాగుల సరఫరా,ధాన్యం రవాణా , సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవడం జరిగిందని. ప్రతిరోజు కొన్ని కొనుగోలు కేంద్రాలు సందర్శించి అక్కడి సమస్యలను పరిష్కరిస్తూ వారికి తగిన సూచనలు ఇచ్చాము ప్రభుత్వ ఆదేశాలను తూ. చ తప్పకుండ అమలు చేస్తూ... రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ.. గతం లో ఎన్నడూ లేని విధంగా అత్యధిక స్థాయిలో ఈ సీజన్ లో కేంద్రాలకు వచ్చిన ప్రతీ గింజను కొనుగోలు లిఅదనపు కలెక్టర్లినగేష్ తెలియజేసారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా... మధ్య దళారులకు బలి కాకుండా..ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధర కు పంట ను అమ్ముకున్నామని అటు%అ% రైతులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు

## ఆర్ టి ఓ ఆఫీస్ అధికారులతో ఫోరం ఫర్ ఆర్టీఐ ప్రతినిధులు సమావేశం

తిరుపతి జూన్ 12 (సాక్ష్యం న్యూస్ ) :

ఆర్ టి ఓ ఆఫీస్ అధికారులతో ఫోరం ఫర్ ఆర్టీఐ ప్రతినిధులు సమావేశం



జరిగింది. ఫోరం ఫర్ ఆర్టీఐ జాతీయ శాఖ , జాతీయ ప్రెసిడెంట్ పి.చంద్ర మోహన్ సూచనల మేరకు తిరుపతి లో ఎఫ్ ఆర్ టి ఐ జాతీయ సంయుక్త కార్యదర్శి కె.అజయ్ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,జాతీయ శాఖ సభ్యులు ఎన్.రేవతి,తిరుపతి జిల్లా ఎఫ్ ఆర్ టి ఐ టీమ్ తో కలసి, తిరుపతి జిల్లా రీజినల్ ఆర్ టి ఓ ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసులు ఆర్ టి ఓ ఆఫీస్ ప్రధాన బ్రేక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు , ఆర్ టి ఓ ఆఫీస్ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశం లో టూ వీలర్స్, ఫోర్ వీలర్ వాహన దారుల ఎల్ ఎల్ ఆర్, ప్రధాన లైసెన్స్ లు అందరివీ కూడా,వారి స్లాట్స్ బుకింగ్ టైమ్ లో పారదర్శకంగా జరిగేలా చూడాలని,ఆర్ టి ఓ ఆఫీస్ లో వాహన దారుల డ్రైవింగ్ చెక్ చేసే ఏరియాలో, డ్రైవింగ్ మెళుకువలు,రోడ్స్ మ్యాపింగ్ సిగ్నల్స్ కు సంబంధించిన సూచికలు, ట్రాఫిక్ నిబంధనలతో కూడిన బోర్డులు, విరివిగా పెట్టి డ్రైవింగ్ లైసెన్స్ అప్లై చేసే వారికి,ప్రజలు అందరి సౌకర్యార్థం అవగాహన కల్పించాలి అని ఆఫీసర్స్ ను కోరారు.అలాగే అన్ని వెహికల్స్ లైసెన్స్ లు, ఇచ్చేటపుడు,ముఖ్యంగా టూరిస్ట్ వాహనాలు, దూరప్రాంత వెహికల్స్,పెద్ద లోడ్ తో ఉండే లారీ లు, టిప్పర్ లు,గాట్ రోడ్ వెహికల్స్, నిత్యము సిటీ లో విద్యార్థులు,చిన్న పిల్లలు తో ప్రయాణించే స్కూల్స్, కాలేజీల బస్సులు, వ్యాన్లు, మొదలైనవి అన్ని వాహనాలు కండిషన్ కరెక్ట్ గా ఉంటేనే సర్టిఫై చేసి,క్రమ పద్ధతిలో చెక్ చేసి ఆర్ టి ఓ ,సంబంధిత శాఖ బ్రేక్ ఇన్స్పెక్టర్లు వాహనాలును ఆన్ రోడ్ మీదకు పంపాలన్నారు. వెహికల్స్ లో ఇంజన్ ప్రాబ్లెమ్,ఇతరత్ర సమస్యలు ఉంటే మెకానిక్ సర్వీస్ సెంటర్ కు రిఫర్ చేసి వాహన కండిషన్ బాగున్న తర్వాత ధ్రువీకరించి రోడ్ వినియోగం లోకి వచ్చేలా జాగ్రత్త లు తీసుకుని,ఆర్ టి వో ఆఫీసు నుంచి ప్రజలకు పారదర్శకతతో మంచి సేవలు అందించి, ప్రమాదాలు నివారించి , ప్రాణా పాయాలు ను తగ్గించే విధంగా, చూడాలని ఆర్ టీ ఓ ఆఫీసర్స్ ను సెక్రటరీ అజయ్ ప్రసన్న కుమార్,ఎఫ్ ఆర్ టి ఐ ప్రతినిధులు కోరారు.ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ టి ఐ రిజిస్టర్డ్ శాఖ గురించి,గవర్నమెంట్ తో అనుసంధానంగా ప్రజల పక్షాన స్వచ్ఛందంగా చేపడుతున్న అవేర్నెస్ మీటింగ్స్, కార్యక్రమాల నిర్వహణ గురించి అధికారులకు వివరించటం జరిగింది.లీగల్ చట్టాలతో కూడిన ఎఫ్ ఆర్ టి ఐ కొత్త 2025క్యాలెండర్స్ ను ఆర్ టీ ఓ ఆఫీస్ అధికారులకు అందించటం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ టి ఓ ఆఫీస్ లో అధికారులుకు, ఎఫ్ ఆర్ టి ఐ ప్రతినిధులకు వీటి మీద అవేర్నెస్ కార్యక్రమం జరిగింది.ఆర్ టి ఐ యాక్ట్ ద్వారా ప్రజలు అడిగిన సమాచారాన్ని డిపార్ట్మెంట్ లోని అధికారుల నుంచి సకాలంలో అందేలా చూడాలని అజయ్ ప్రసన్న కుమార్ కోరగా,త్వరిత గతిన వాహన దారులకు,ప్రజలకు సమాచారం ఇస్తామని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ టి ఐ తిరుపతి జిల్లా స్పోక్స్ పర్సన్ డాక్టర్ కరాటే చంద్ర శేఖర్, జనరల్ సెక్రటరీ వెంకట్,మహిళా అధ్యక్షులు సూర్య కుమారీ,ఎంప్లాయీస్ ప్రెసిడెంట్ గుణ శేఖర్,లీగల్ వింగ్ ప్రెసిడెంట్ మహా లక్ష్మీ,వివిధ శాఖల నాయకత్వాలు నాగరాజు రాయల్, సుజాత ,వేణు గోపాల్, రూపేష్,దాము,ప్రవీణ్, శివ,రాజేష్ తదితర ఎఫ్ ఆర్ టి ఐ టీం పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### వరంగల్ ఎంపీ కడియం కావ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో
(సాక్ష్యం న్యూస్ ) :

విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థు లంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా





రాణించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు. పోచంపల్లి, న్యూ శాయంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమానికి ఎంపీ డా. కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ... నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులందరికీ ఎంపీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే పాఠశాలను ప్రారంభమైన మొదటి రోజున విద్యార్థుల చేతికి యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందజేయడం జరిగిందన్నారు.

గతంలో తాను కడియం ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందజేసినట్లు తెలిపారు. నేడు ఎంపీగా మళ్ళీ పుస్తకాలు అందజేసే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఇటీవల వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని డీఈవోలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాల సమస్యల పట్ల సుదీర్ఘంగా చర్చించినట్లు ఎంపీ తెలిపారు. ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం తమ బాధ్యతగా ప్రభుత్వం భావిస్తోందని, అందులో భాగంగా ప్రైవేటు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దుతోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, నాణ్యతతో కూడిన విద్యను అందిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, డీ ఈ ఓ వాసంతి, ఇతర అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అహ్మదాబాద్ లో బోయింగ్ విమాన ప్రమాద దుర్ఘటన పట్ల వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విమానం ఒక మెడికల్ కళాశాల మెస్ పై కూలడంతో కొత్త తరానికి వైద్య సేవలు అందించాల్సిన 50 కి పైగా వైద్యులు మృతి చెందడం హృదయ విదారకమని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. విమానంలో మృతి చెందిన 242 మంది ప్రయాణికులకు, సిబ్బందికి, ఘటనలో మృత్యువాత పడ్డ డాక్టర్లకు ఎంపీ సంతాపం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య కుటుంబ మంత్రిత్వ శాఖ ఉప సంఘం సభ్యురాలు ఎంపీ డాక్టర్ కడియం కావ్య డాక్టర్ల మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన డాక్టర్ల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## విమానాశ్రయంలో రోడ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో
(సాక్ష్యం న్యూస్) :

మామునూరు విమానాశ్రయంలో రోడ్ల ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో కలసి మామునూరు విమానాశ్రయంలో రోడ్ల నిర్మాణం చేసే ప్రదేశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు పల్లి నుండి నేషనల్ హైవే వరకు, నక్కలపల్లి నుండి గాడిపల్లి – గాడిపల్లి బైపాస్ వరకు ఏర్పాటు చేయనున్న తదితర రోడ్ల స్థలాలను పరిశీలించి ప్రభుత్వానికి పంపడానికి త్వరితంగా ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రోడ్ల భవనాల శాఖ అధికారి రమేష్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఇరిగేషన్ డి ఈ మధుసూదన్, తహసిల్దార్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాధనంతో రెడ్ బుక్,బ్లూ బుక్ రాజ్యాంగ పాలన ఏంటి..?

### ఆంధ్ర ప్రజలను అప్పుల కుంపటిలో నెట్టేస్తున్న కుటుంబ పార్టీలు..?

### ఆంధ్రాలో 2029లో రాష్ట్ర ఎన్నికల్లో జై స్వరాజ్ పార్టీ విజయఢంకా మోగించడం ఖాయం..!

### జై స్వరాజ్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ వారణాసి మురళీకృష్ణ

బ్యూరో ఇంచార్జ్, సాక్ష్యం:

రాష్ట్రంలో డీఎంకే కుటుంబ పాలనకు,వారసత్వ రాజకీయాలకు చరమగీతం పాడాల్సిన ఆవశ్యకత నెలకొందని,ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రస్తుత ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలంతా



సిద్ధంగా ఉన్నారని " జై స్వరాజ్ పార్టీ " రాష్ట్ర కన్వీనర్ " డాక్టర్ వారణాసి మురళీకృష్ణ " ధ్వజమెత్తారు.గురువారం జై స్వరాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాసాని శ్రీనివాసరావు గౌడ్ ఆదేశాల మేరకు విజయవాడ పట్టణంలో గల జై స్వరాజ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ పాలనతో ఆంధ్ర ప్రజలకు " లక్షల కోట్ల అప్పుల కుంపటి " తప్ప సమాజంలో ప్రజల అభివృద్ధి ఆవగింజంతైన జరగలేదంటూ ఆయన మండిపడ్డారు.ఆంధ్ర రాష్ట్రంలో నిత్యం పెరుగుతున్న విద్యుత్ ఛార్జీలు,పాల ధరల పెంపును,ప్రతి పేదవాడికి ఆరోగ్యశ్రీ,ప్రతి నిరుపేద విద్యార్థికి స్కాలర్ షిప్,ప్రతి రైతుకి గిట్టుబాటు ధర, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ భద్రత ఏర్పాటు,ప్రతి వన్యప్రానికి సంరక్షణ వంటి అంశాల పై ఆంధ్ర రాష్ట్రంలో ఈ యొక్క కుటుంబ పాలకులు ఎన్నడైనా రాజకీయ మేధావులతో కూడిన ఒక్క సమావేశమైన నిర్వహించారా..? అంటూ కుటుంబ పార్టీల నేతలను సూటిగా ప్రశ్నించారు..ఇప్పటికైనా రాష్ట్రంలో ప్రజలకు అభివృద్ధితోపాటు, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రజల ముందుకు వస్తున్న ఏకైక పార్టీ " జై స్వరాజ్ పార్టీ " మాత్రమే అంటూ ఆయన కొనియాడారు.ఇప్పటికే రాష్ట్రంలోని పలు జిల్లాలలో శరవేగంగా జై స్వరాజ్ పార్టీ బలోపేతంగా పార్టీ నిర్మాణం జరుగుతుందన్నారు.రాష్ట్రంలోని సామాజిక మేధావులకు,విద్యార్థి సంఘాల నేతలకు,కార్మిక కర్షక,రైతన్నలకు,పలు స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలకు జై స్వరాజ్ పార్టీతో చేతులు కలపండి..మీ జీవితాల్లో వెలుగులు నింపుకోండి.. అంటూ ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ప్రకాశంజిల్లా జై స్వరాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల నాగేశ్వరరావు గౌడ్,జాతీయ కార్యవర్గ సభ్యులు తాడిపర్తి రవి, కే.యస్ .క్రిష్ణ,గుంటూరుజిల్లా పట్టణ అధ్యక్షులు గూళ్ల కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కృష్ణంరాజుకు 14 రోజుల రిమాండ్

అమరావతి,జూన్ 12(సాక్ష్యం): రాజధాని అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో జర్నలిస్ట్ వి.వి.ఆర్ కృష్ణంరాజుకు మంగళగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. గురువారం మధ్యాహ్నం అతనిని మంగళగిరి కోర్టులో హాజరుపరిచారు. ఈ నెల 26 వరకు అతనికి రిమాండ్ విధిస్తున్నట్లు– కోర్టు ఆదేశించడంతో.. అతనిని గుంటూరు జైలుకు తరలించినట్లు– అధికారులు తెలిపారు. జర్నలిస్ట్ కృష్ణంరాజును బుధవారం రాత్రి విశాఖలో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

## అనంత జిల్లాలో భారీ వర్షాలు

అనంతపురం,జూన్ 12(సాక్ష్యం): అనంతపురం జిల్లా విడపనకల్లు, ఉరవకొండ, వజ్రకరూరు మండలాల్లో భారీ వర్షం కురిసింది. పెంచులపాడు – పొలికి, ఉండబండ – పాల్తూరు, పాల్తూరు – గాజుల మల్లాపురం, పాల్తూరు – వన్నూరు గ్రామాల మధ్య ఉన్న వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో ఆయా గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. విడపనకల్లు మండలంలో రికార్డు స్థాయిలో 96.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## అహ్మదాబాద్ విమాన దుర్ఘటన

ఎపి ప్రభుత్వ విజయోత్సవ సభ నేటికి వాయిదా

అమరావతి,జూన్12(సాక్ష్యం): అహ్మదాబాద్ విమాన ప్రమాదం నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా నిర్వహించ తలపెట్టిన విజయోత్సవ సభను శుక్రవారానికి వాయిదా వేసింది. అహ్మదాబాద్ విమాన ప్రమాదం కారణంగా సభను వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. మరోవైపు అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాం÷–రతిని వ్యక్తం చేశారు. విమాన ప్రమాదంలో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు మృతి చెందడంపై విచారం వ్యక్తం చేశారు. ఘోర దుర్ఘటన నేపథ్యంలో ప్రభుత్వం గురువారం సాయంత్రం తలపెట్టిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. కాగా.. అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాద సమయంలో విమానంలో ప్రయాణికులు, సిబ్బంది కలిసి మొత్తం 242 మంది ఉన్నారు. ఈ ప్రమాదంలో మొత్తం 242 మంది మరణించారు. ప్రస్తుతం ఘటనా స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇక ఈ విమానంలో ప్రయాణిస్తున్న గుజరాత్ మాజీ సీఎం విజయ్ రుపానీ కూడా మరణించారు.

## కందిపప్పు సేకరణ గడువు 15 రోజులు పొడిగింపు

అమరావతి,జూన్12(సాక్ష్యం): రాష్ట్ర రైతులకు కేంద్రం తీపి కబురు చెప్పింది. కందిపప్పు సేకరణ గడువును పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. కందిపప్పు సేకరణను మరో 15 రోజులకు పొడిగింపుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుపుతూ.. ఈ నిర్ణయంలో త్వరితగతిన సహకరించి రైతులకు ఎంతో ఉపయోగపడేలా చర్యలు తీసుకున్నందుకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కేంద్రమంత్రి రామ్మోహన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జగన్ అంటే నమ్మకం - చంద్రబాబు అంటే మోసం

పుస్తకాన్ని విడుల చేసిన వైకాపానేత సజ్జల
ఏడాదిలో ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శ

హైదరాబాద్,జూన్12(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కావడంతో, వైఎస్సార్సీపీ స్పందనగా విమర్శలతో కూడిన పుస్తకాన్ని విడుదల చేసింది. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించారు. 'జగన్ అంటే నమ్మకం – చంద్రబాబు అంటే మోసం' అనే శీర్షికతో ఈ పుస్తకం విడుదలైంది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజనీతో పాటు– పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. పుస్తకం ఆవిష్కరణ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. గత ఏడాది మూడు పార్టీల కలయికగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ, ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేకపోయారు. ప్రజల గొంతు వినకుండా, రాజ్యాంగాన్ని విరుద్ధంగా ఉపయోగించి పాలన చేస్తున్నారని ఆరోపించారు. అలాగే సజ్జల మాట్లాడుతూ.. 2019లో వైఎస్సార్సీపీ ఒంటరిగానే ఘన విజయం సాధించింది. జగన్ తొలి ఏడాది పాలనలో బంగారు భవిష్యత్తుకు బలమైన పునాదులు వేశారు. ప్రతి రంగానికి విశ్వసనీయతను అందించారని పేర్కొన్నారు. అయితే, ఈ కూటమి ప్రభుత్వం ఐదు కోట్ల ప్రజలకు వెన్నుపోటు– పొడిచింది. చంద్రబాబు నాయుడు ఈ వెన్నుపోటు–కు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని నిర్వీర్యం చేసి, అన్ని రంగాలను ధ్వంసం చేశారని విమర్శలు గుప్పించారు. ఈ పుస్తకం ప్రజలకు నిజాలను తెలియజేయాలనే ఉద్దేశంతో విడుదల చేశామన్నారు. అందులో పేర్కొన్న అంశాలన్నీ వాస్తవ ఆధారాలపై ఆధారపడ్డాయని, ప్రజలు ఈ సమాచారాన్ని గమనించి నిశితంగా విశ్లేషించాలని వైసీపీ నేతలు కోరారు.

## విమనప్రమాదంపై పవన్ దిగ్భ్రాంతి

సంతాపం తెలిపిన హరీష్ రావు

హైదరాబాద్,జూన్12(సాక్ష్యం): అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న విమాన ప్రమాదంపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. ఇది ఊహించలేని ఘటన అని, దేశమంతా బాధిత కుటుంబాలకు అండగా నిలబడాల్సిన సమయమని అన్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానం కుప్పకూలిపోవడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలుపుతూ.. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులకు బలం చేకూరాలని, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## విమాన ప్రమాదంపై చంద్రబాబు షాక్

అమరావతి,జూన్12(సాక్ష్యం): అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమానం ప్రమాదంతో షాక్‌కు గురైనట్లు సీఎం తెలిపారు. చనిపోయిన ప్రయాణికుల కుటు–ంబాలకు, సిబ్బంది కుటు–ంబాలకు, స్థానిక ప్రజల్లో చనిపోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. విమాన ప్రమాదంపై మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఎయిర్ ఇండియా లండన్‌కు చెందిన బోయింగ్ డ్రీమ్ లైనర్ విషాదకరమైన ప్రమాదంతో దిగ్భ్రాం÷–రతికి గురైనట్లు– తెలిపారు. ఈ ఘటనపై మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 242 మందితో ప్రయాణిస్తున్న విమానం మేఘని నగర్ సమీపంలో బయలుదేరిన కొద్ది నిమిషాలకే కూలిపోయిందని తెలిపారు. ఈ ప్రమాదంలో చనిపోయిన మృతుల కుటు–ంబాలకు తన హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేశారు. ఈ వినాశకరమైన సంఘటనలో మరణించిన వారి ఆత్మ శాంతి కోసం ప్రార్థిస్తున్నట్లు– తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమం మాకు రెండు కళ్లు

తల్లికి వందనం విడుదల సందర్భంగా సిఎం చంద్రబాబు

## చంద్రాబుతో టాలీవుడ్ ప్రముఖుల భేటీ
## 15న కలిసేందుకు అపాయింట్‌మెంట్



అమరావతి,జూన్ 12(సాక్ష్యం): ఎన్డీయే కూటమికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కూటమి పాలనకు నేటితో ఏడాది పూర్తయిన సందర్భంగా ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేశ్‌తో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' అమలు చేస్తున్నామని చెప్పారు. సంపద సృష్టిస్తాం.. ఆదాయాన్ని పెంచుతామని ముందే చెప్పాం. పెంచిన ఆదాయాన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నాం. 'తల్లికి వందనం' పథకం 67 లక్షల మంది విద్యార్థులకు వర్తింపజేస్తున్నాం. దీనికోసం రూ.10,091 కోట్లు– ఖర్చు చేస్తున్నాం. ఇందులో రూ.1,346 కోట్లు– పాఠశాలల అభివృద్ధికి వెళ్తుంది. గతంలో 'అమ్మఒడి'కి ఉన్న మార్గదర్శకాలే కొనసాగిస్తున్నాం. అయితే అప్పట్లో ఒకరికి మాత్రమే ఇస్తే.. ఇప్పుడు ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' ఇస్తున్నాం అని బాబు వివరించారు. గత ప్రభుత్వం 42,61,965 మందికి ఇస్తే.. మేం 67,27,164 మందికి వర్తింపజేశాం. అప్పటితో పోలిస్తే అదనంగా 24,65,199 మందికి ఇస్తున్నాం. అప్పుడు రూ.5,540 కోట్లు– కేటాయిస్తే.. ఇప్పుడు రూ.8,745 కోట్లు– ఖర్చు చేస్తున్నాం. రూ.3,205 కోట్లు– అదనంగా ఇస్తున్నాం. తల్లి లేకపోతే తండ్రి లేదా సంరక్షకుడి ఖాతాలో జమచేస్తాం. అనాథలకు జిల్లా కలెక్టర్ నిర్ధరించిన ప్రకారం వారి ఖాతాల్లో వేస్తాం. తల్లికి వందనం జాబితాలను గ్రామ,వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంచుతాం. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే సరిదిద్ది సహాయం అందిస్తాం. దానికోసం జూన్ 26 వరకు ఫిర్యాదులు స్వీకరించి 30న తుది జాబితాను ప్రకటిస్తాం అని చంద్రబాబు తెలిపారు. టాలీవుడ్‌లో ఆసక్తిపరిణామాలు చోటు చేసుకోబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొచ్చింది. ఈ కాలంలో టాలీవుడ్ ప్రముఖులు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలవకపోవడం పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. తన అసహనాన్ని బహిర్గతం చేశారు. పవన్ చేసిన వ్యాఖ్యలపై టాలీవుడ్ ప్రముఖులు స్పందించారు. ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు వంటి వారు పవన్ సూచనలను సానుకూలంగా తీసుకున్నారు. దిల్ రాజు అయితే, 'పవన్ గారు నాకు అన్నలాంటివారు. ఆయన చెప్పినదాన్ని పరిశీలించకుండా ఉండలేం' అని పేర్కొన్నారు. దీంతో టాలీవుడ్ ప్రముఖులు కలిసి ఏపీ సీఎం చంద్రబాబును కలవాలన్న నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 15వ తేదీన ఉండవల్లిలో చంద్రబాబును కలిసేందుకు అప్పాయింట్ మెంట్ కోరారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు అప్పాయింట్ మెంట్ కోరినట్టు– సమాచారం. దాదాపు 30 మంది వరకు సినీ రంగ ప్రముఖులు ఏపీ సీఎంను కలవనున్నట్లు– తెలుస్తోంది. అల్లు అరవింద్, దిల్ రాజు పరిశ్రమ నుంచి పెద్దలుగా తమ సమస్యలను చంద్రబాబుకు వివరించనున్నారు. చంద్రబాబును కలిసే పక్రియకు పవన్ కళ్యాణ్ సారథ్యం వహించనున్నట్లు– సమాచారం. ఈ భేటీలో ప్రధానంగా సినిమా నిర్మాణం, ప్రదర్శనకు సంబంధించిన విధానాలు, పన్నుల అంశాలు, బెనిఫిట్ షోలు, టికెట్ ధరల నియంత్రణ వంటి కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, పవన్ నటించిన హరిహర వీరమల్లు సినిమా విడుదల సందర్భంగా థియేటర్లపై తీసుకున్న కొన్ని నిర్ణయాలు పవన్ కళ్యాణ్‌కి నచ్చకపోవడంతో, సినీ రంగంపై నేరుగా వ్యాఖ్యలు చేశారు. అయితే ఆ సమయంలో అల్లు అరవింద్, దిల్ రాజు వంటి నిర్మాతలు స్పందిస్తూ పవన్ కళ్యాణ్ సినిమాని ఆపే దమ్ము ఎవరికి ఉందని కామెంట్ చేశారు. ఏది ఏమైన ఇప్పుడు టాలీవుడ్ ప్రముఖులు చంద్రబాబుతో భేటి కానుండడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# యూపిఎ పేమెంట్లపై పన్ను బాదుడు

దుమారం చెలరేగడంతో వెనక్కి తగ్గిన కేంద్రం

భాగస్వామ్య పక్షాల ప్రభావం లేకుండా మోడీ నిర్ణయాలు

న్యూఢిల్లీ,జూన్12: మోడీ గత పదేళ్ల ప్రభుత్వానికి, ఎన్‌డిఎ పక్షాలతో మద్దతుతో నడుస్తున్న ఏడాది పాలనకు పెద్దగా తేడా కనిపించడం లేదు. తనదోవన తాను నడుస్తున్నారు. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నా వాటిని పట్టించుకోవడం లేదు. జూన్ 9 నాటికి ఎన్‌డిఎ ప్రభుత్వం ఏడాది పూర్తి




చేసుకుంది. మద్దతు ఇస్తున్న ప్రధాన పార్టీల్లో టిడిపి,జెడియూ లు తమ స్వలాభం కోసం పనిచేసు కుంటున్నారు. నితీశ్ కేవలం బీహార్ వ్యవహారాలకే పరిమితం అయ్యారు. వచ్చే ఎన్నికల్లో గులవడం కోసం కేంద్రం నుంచి పనులు చేయించుకునే పనిలో పడ్డారు. అలాగే చంద్రబాబు కూడా ఎపిని పునరుద్ధరించుకునే పనిలో అనేకానేక పథకాలు, నిధుల విడుదల కోసం పనిచేసుకుంటున్నారు. పోలవరం, అమరావతి, బనకచర్ల వంటి ప్రాజెక్టులను పట్టాలకెక్కించుకునే పనిలో ఉన్నారు. ఈ ఇద్దరికీ ఉమ్మడిగా దేశం గురించి ఆలోచించి మోడీని డైరెక్ట్ చేసేంతగా దృష్టి పెట్టడం లేదు. యూపిఎ పేమెంట్లపై ట్యాక్స్ విధించాలన్న దుమారం చెలరేగింది. దీనిని కేంద్రం ఖండించినా ఎక్కడో నిప్పులేనిదే పొగరాదు. దీనిపై తాత్కాలికంగా నిర్ణయం వాయిదా వేసి ఉంటారు. ఇలాంటి వాటిపైనా డబ్బులు గుంజాలనే ఆలోచనలో మోడీ ఉన్నారు. ఇప్పటివరకు యూపీఐ మీద ఎలాంటి ఛార్జీలను విధించడం లేదు. అయితే త్వరలోనే ఈ లావాదేవీలపై కూడా ఛార్జ్‌లను వసూలు చేయాలని కేంద్రం భావిస్తున్నట్టు– వార్తలు వచ్చాయి. ఆ వార్తలను తాజాగా ఆర్థిక శాఖ ఖండించింది. డిజిటల్ లావాదేవీలను నిర్వహించడం వల్ల ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీంతో వీరికి సహకరించేందుకు మర్చెంట్ డిస్కౌంట్ రేట్‌లను వసూలు చేయాలని కేంద్రం ఆలోచిస్తోందని వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తలు కేవలం ఊహాజనితాలని, ఛార్జీలు వసూలు చేసే ఆలోచన లేదని ఆర్థిక శాఖ తెలిపింది. యూపీఐ ద్వారా 3000 రూపాయల పైచిలుకు చెల్లింపులు జరిగితే ఎండీఆర్ ఛార్జీలను వసూలు చేస్తారని జాతీయ మీడియా పేర్కొంది. నిజానికి 2020 నుంచి జీరో ఎండీఆర్ పాలసీ అమల్లో ఉంది. ఇలాంటి వాటిపై ప్రజ్లో ఆందోళన వస్తున్నా టిడిపి లాంటి పార్టీ కూడా పట్టించుకోవడం లేదు. ఎన్‌డిఎకు మద్దుతగా ఉన్నామన్న విషయం మరచిపోయారేమో. తెలుగుదేశం, జనతాదళ్ యునైటెడ్ పొత్తుతో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మోడీ ఇలాంటి నిర్ణయాలపై భాగస్వామ్య పక్షాలతో చర్చించడం లేదు. చంద్రబాబు, నితీశ్ కుమార్‌లు కూడా వీటిని అడగడం లేదు. తెలుగుదేశం, జెడి(యు) పార్టీలకు ఎన్‌డిఎ ప్రభుత్వంలో అత్యున్నత భాగస్వామ్యం పొందే అవకాశం లభించింది. ఈ అవకాశం అన్నిప్రాంతీయ పార్టీలకు లభించలేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు తలెత్తడంతో ప్రస్తుతం బిజూ జనతాదళ్, బహుజన సమాజ్, జననాయక్ జనతా,టిఆర్ఎస్, అన్నాడిఎంకె ఈ ఐదు ప్రాంతీయ పార్టీల ఉనికి దెబ్బతింది. ఇవి తిరిగి కోలుకుంటాయన్న నమ్మకం కూడా కలగడం లేదు. ఈ పార్టీలన్నీ పార్లమెంట్‌లో తమ గొంతు వినిపించే అవకాశాన్ని కోల్పోయాయి. ఈ పార్టీలన్నీ ఒకప్పుడు ముఖ్యమంత్రులను,ఒకానొక సందర్భంలో పార్లమెంట్ కు విశేష సంఖ్యలో ఎంపిలను పంపించినవేనని గుర్తించాలి. 1997లో బిజూ జనతాదళ్ ఆవిర్భవించింది. అప్పటి నుంచి ఎలాంటి ఎదురీత లేని పార్టీ ఇప్పుడు పార్లమెంట్‌లో తన ప్రాతినిధ్యం అన్నది లేకుండా పోయింది. మొట్టమొదటిసారి 2009 తరువాత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ మెజార్టీ సాధించుకోలేకపోయింది. గత 24 ఏళ్లుగా తిరుగులేని ముఖ్యమంత్రిగా నెగ్గుకుంటూ వచ్చిన నవీన్ పట్నాయక్ ఇప్పుడు పక్కకు తప్పుకోవలసి వచ్చింది. ప్రాంతీయ పార్టీల్లో ఒకప్పుడు మిగతా పార్టీలన్నిటినీ తుడిచిపెట్టేసిన బిజూ జనతాదళ్ పార్టీ ఇప్పుడు ఈ ఏడాది ఒక్క సీటు కూడా సాధించలేని స్థితికి దిగజారిపోయింది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీది కూడా ఇదే పరిస్థితి. ఒకప్పుడు దళితుల గొంతుగా గుర్తింపు పొందిన బిఎస్పీ ఉత్తరప్రదేశ్‌లో తన పట్టును కోల్పోయే పరిస్థితి దాపురించింది. హర్యానాలో ఉత్తర ఎగువ నియోజక వర్గంలో జననాయక్ జనతా పార్టీ కూడా రాష్ట్రంలోని తనకున్న పది స్థానాలను కోల్పోయింది. ఇంకా దక్షిణాదిలో తమిళనాడుకు చెందిన ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఎఐఎడిఎంకె)ను అగ్రనటుడు, ఎంజిఆర్ స్థాపించగా, తరువాత నటి జయలలిత సారథ్యం వహించారు. ఆమె ఉన్నంతకాలం పార్టీ బాగా నడిచింది. ఆటుపోట్లను ఎదుర్కొంది.. కానీ ఇప్పుడా పార్టీకి మనుగడ లేనట్టుగానే భావించాలి. ఇక తెలంగాణలోనూ దశాబ్దం పాటు పాలించిన కెసిఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓటమి చెందారు. ఆరు నెలల వ్యవధిలో వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో 17 ఎంపి సీట్లలో ఒక్కటి కూడా గెలవలేదు. ప్రజల్లో పునాది వేసుకుంటే తప్ప నిలబడవని గుర్తించాలి. టిడిపి అలాకాకుండా ప్రజలతో నిరంతరాయంగా పెనవేసుకుని ముందుకు సాగేలా చేసుకోవడం వల్లనే నిలబడ గలిగింది. తన ప్రజాస్వామ్య మూలాలను ఎక్కడా వదులుకోకపోవడం వల్లనే ఇది సాధ్యం అయ్యింది. అందువల్ల కేంద్రంలో కీలకంగా ఉన్నందున, ప్రజావ్యతిరేక నిర్ణయాలను అంతర్గతంగా చర్చించాలి. జిఎస్టీ వంటి బాదుళ్లపైనా చర్చించాలి. అలాగే యూపిఎ పేమెంట్లపైనా చర్చించాలి. అప్పుడే చంద్రబాబుకు విలువ పెరుగుతుంది. భాగస్వామ్య పక్షాలు పట్టుబిగిస్తేనే ప్రజాస్వామ్య వ్యతిరేక నిర్ణయాలపై మోడీ వెనకడుగు వేస్తారు.

# ప్రమాదాలకు పక్షులు కూడా కారణం



అహ్మదాబాద్,జూన్12(సాక్ష్యం): విమాన ప్రమాదాలకుసాంకేతిక వైఫల్యాలకు తోడు అప్పుడప్పుడూ పక్షులు కూడా కొన్ని సందర్భాల్లో ప్రమాదకరంగా మారుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. తాజాగా అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్పష్టమైన కారణం తెలియనప్పటికీ.. పక్షులు ఢీకొట్టడం వల్ల విమానం నిర్దిష్ట వేగాన్ని అందుకోలేకపోయి ఉండవచ్చని నిపుణులు అనుమానిస్తున్నారు. దీని వల్ల ప్రమాదం సంభవించే అవకాశాలను తోసిపుచ్చలేమని చెబుతున్నారు. ఘటనను బట్టి చూస్తే అనేక పక్షులు ఢీకొట్టడంతో విమానం రెండు ఇంజిన్లు శక్తికి కోల్పోయి ఉండొచ్చని ప్రాథమికంగా కనిపిస్తోంది. టేకాఫ్ సరిగా కాలేదు. పైకి వెళ్లాల్సిన విమానం ఒక్కసారిగా కిందకు దిగినట్లు ఫుటేజీలో కనిపించింది. పైలట్ వెంటనే మేడే కాల్ ఇచ్చారు. ఇంజిన్ శక్తి కోల్పోవడం లేదా విమానం పైకి ఎగరలేకపోయిన సందర్భంలోనే ఇలా జరుగుతుంది. ఏదేమైనా కచ్చితమైన కారణం మాత్రం దర్యాప్తులోనే తెలుతుందని పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన విమానం 11 ఏళ్ల కొత్తదన, అందుకే ప్రమాదానికి సాంకేతిక సమస్య కారణం కాకపోయి ఉండవచ్చని విమానయాన నిపుణులు పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు పక్కనే నివాస స్థలం కావడం, ఆ ప్రాంతంలో పక్షులు ఉండే అవకాశం ఉందన్నారు. అయితే, ప్రమాదానికి ఇది కూడా ఓ కారణం అయి ఉండే అవకాశం ఉన్నప్పటికీ.. అసలు వాస్తవాలన్నీ దర్యాప్తులోనే బయటపడతాయని అన్నారు. అంతర్జాతీయ పౌరవిమానయాన సంస్థ ప్రకారం విమానాలను పక్షి ఢీకొట్టే ఘటనల్లో 92శాతం అంతగా ప్రమాదం లేదని లేనప్పటికీ.. మిగతా 8శాతం మాత్రం తీవ్ర ముప్పుగా పరిణమిస్తున్నట్లు– అంచనా. ముఖ్యంగా ఇంజిన్‌లోకి పక్షులు కూరుకుపోయిన సందర్భాల్లో పరిస్థితులు అత్యంత భయంకరంగా ఉంటున్నాయి. మరికొన్ని పరిస్థితుల్లో పక్షులు లేదా రాబందుల వల్ల విమానాలు అత్యవసర ల్యాండింగ్‌లకు దారితీస్తున్నాయి. ఫ్లైట్ రాడార్24 డేటా ప్రకారం.. ప్రమాదానికి ముందు విమానం కేవలం 625 అడుగుల ఎత్తువరకే వెళ్లినట్లు– తెలుస్తోంది. అయితే, సుదూర ప్రయాణానికి వెళ్లే ఆ విమానంలో ఇంధనం కూడా భారీగానే ఉంటుంది. ప్రమాదానికి ముందు విమాన దృశ్యాలను చూస్తుంటే.. ఎత్తుకు వెళ్లేందుకు బదులుగా విమానం వేగంగా నేల వైపు దూసుకెళ్లింది. ఇలా భారీ పరిమాణం, బరువు ఉన్న విమానం ఆ ఎత్తులో సిగ్నల్ కోల్పోవడం అత్యంత ప్రమాదకరమేనని నిపుణులు చెబుతున్నారు. ప్రమాదం నేపథ్యంలో బోయింగ్ 787–8 డ్రీమ్ లైనర్ విమానాల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఈ విమానాలు వివాదాల్లో కూరుకుపోయాయి. ఉత్పత్తి పక్రియ.. నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



గతంలో ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్, స్కిన్ సర్ఫేసింగ్ సమస్యలపై పలువురు ఇంజినీర్లు ఆరోపణలు వ్యక్తం చేశారు. బోయింగ్ అక్రమాలకు పాల్పడు తోందంటూనే,.. విమానాల తయారీలో షార్ట్‌కట్స్ వైఫల్యాలపై హెచ్చరికలు జారీ చేశారు. ఈ క్రమంలో 2020లో అనేక బోయింగ్ 787 విమానాలను ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్ స్కిన్ సర్ఫేసింగ్ సహా నాణ్యత నియంత్రణల సమస్యల కారణంగా గ్రౌండింగ్ చేశారు. బోయింగ్ ఇంజినీర్ సామ్ సలేహ్‌పూర్ 787, 777 రెండింటిలోనూ తయారీ షార్ట్‌కట్స్, తయారీ వైఫల్యాలపై హెచ్చరికలు చేశారు. ఆయా సమస్యలు విమానాల వయసు పెరిగే కొద్దీ ప్రమాదాల బారినపడే అవకాశాలుంటాయని హెచ్చరించారు. విజిల్‌బ్లోయర్ వాదనలపై ఎఫ్‌ఏఏ సైతం దర్యాప్తు చేశారు. 787 నిర్మాణాన్ని ప్రభావితం చేసే ఏరోస్పేస్ – గ్రేడ్ –టైటానియం మిశ్రమం బదులుగా స్టాండర్డ్ –టైటానియం తదితన పదార్థాలను వినియోగిస్తున్నట్లు– ఎఫ్‌ఏఏ గుర్తించింది. 787 డ్రీమ్‌లైనర్ ఉత్పత్తిలో బోయింగ్ అనేక సమస్యలను ఎదుర్కొంది. ప్రధాన సమస్యల్లో ఒకటి దాని సరఫరా గొలుసు, ఉత్పత్తి పక్రియలో జాప్యం. అలాగే, బోయింగ్ విమానం ఈ మోడల్‌లోని భాగాలకు నాణ్యత నియంత్రణ లేదని తేలింది. దాంతో భద్రతా సమస్యలను లేవనెత్తింది. భద్రతా సమస్యల కారణంగా, విమానం భద్రత, నాణ్యతను ప్రశ్నించిన నియంత్రణ సంస్థల నుంచి బోయింగ్ దర్యాప్తులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ వివాదాలు బోయింగ్‌కు ఆర్థిక నష్టాలను తీసుకువచ్చాయి. అదే సమయంలో కంపెనీ ప్రతిష్టను సైతం ప్రభావితం చేశాయి. బోయింగ్ 787–8 డ్రీమ్‌లైనర్ జెట్ చుట్టూ ఉన్న వివాదం విమానయాన పరిశ్రమలో నాణ్యత నియంత్రణ, ఉత్పత్తి పక్రియల ప్రాముఖ్యతను హైలైట్ చేసింది. బోయింగ్ ఈ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంది. కానీ, వివాదం కంపెనీ ప్రతిష్ట, ఆర్థిక పరిస్థితులను దెబ్బతీసింది.

### జిల్లా ఆర్యవైశ్య మహిళా

## సభ ఆధ్వర్యంలో పులిహోర ప్రసాద వితరణ



**కోదాడ జూన్ 12 (సాక్ష్యం)** కోదాడ వాస్తవ్యులు ఓరుగంటి నాగేశ్వరావు జయంతి సందర్భంగా గురువారం మధ్యాహ్నం నాడు వారి భార్య స్వాతి, కుమార్తె అల్లుడు దివ్వెల సుప్రియ హరీష్, ఓరుగంటి బ్రదర్స్, సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో వర్తక సంఘం ముందు కేక్ కట్ చేసి 300 మంది పాదచారులకు, వాహనదారులకు పులిహోర, రవ్వ కేసరి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా పాల్గొన్న ఆర్యవైశ్య నాయకులు గరిణే శ్రీధర్, వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు వారి కుటుంబ సభ్యుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మంచికంటి చంద్రకళ శ్రీనివాసరావు,డోగుపర్తి హైమావతి శ్రీనివాస్, వంగవీటి రంగారావు సత్యవతి, బుస్సా శ్వేత అనిల్,డోగుపర్తి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## నీ గురించి నీకు తెలుసు కదా
## రచయితల సంఘ కోశాధికారి సేకు శ్రీనివాస రావు కవిత



**కోదాడ జూన్ 12 (సాక్ష్యం)** నీ గురించి నీకు తెలుసు కదా, ఎదుటి మనిషి అభిమతమెందుకు?, వయసును కాలంతో ముడిపెట్టి అడుగులు వడివడిగా వేస్తున్నావెందుకు?దినం దినం భయపడుతూ స్వచ్ఛమైన ప్రేమను ఆస్వాదించవెందుకు? రేపేమౌతుందోనన్న జిజ్ఞాస తప్ప నేడు బాగుందని ఆనందపడవెందుకు? ఆకాశానికి నిచ్చేన వేసే ఊహలతో ఉత్తుత్తి ఉ బలాటపు వృధా వ్యయ ప్రయాసలెందుకు? పదునుపెట్టని కత్తితో తెగ నరకాలని ఆవేశపూరిత ప్రగల్బాలెందుకు ?తీగలేని వీణను మీటాలని, దారంతో విపరీత ప్రయత్నాలెందుకు ? ఓ మనిషీ !నీలోని లోపాన్ని నీవే సరిదిద్దుకో.సంకల్పం గట్టిదైతే సమయం అనుకూలమే. మాటల్లో కాదు చేతల్లో ఆచరించు. మౌనంతో ఒక్కసారి, మాటలతో ఇంకొక్కసారి,ఇలా సందర్భంతో సావాసం చేస్తూ,శృతి,లయ, పల్లవి, చరణం లతో పాటను తీర్చినట్లుగా బ్రతుకు బాటను దిద్దుకో.నీకంటూ ఒకదారిని నిర్మించుకో అని వాసవి క్లబ్ కోదాడ, రచయితల సంఘ కోశాధికారి సేకు శ్రీనివాస రావు కవిత ద్వారా తన అభిప్రాయం వెలిబుచ్చారు.

# దీక్షకుంటలో బడిబాట కార్యక్రమం



**నెక్కొండ జూన్ 12(సాక్ష్యం న్యూస్ ) :** నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామములోని హైస్కూల్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యములో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామములోని బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన , ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం , భోజన సౌకర్యం ఉంటుందని ప్రధానోపాధ్యాయులు హిమ మాలిని వివరించారు. అనంతరం కళజాత కార్యక్రమములో భాగముగా విద్యార్థులు చేసిన కూచిపూడి నాట్య ప్రదర్శన పలువురిని అలరించింది. ఈ కార్యక్రమములో గ్రామ సెక్రటరీ భానుప్రసాద్ , మహిళా సమాఖ్య ఆర్గనైజర్ యాకంబ్రం పాఠశాలల అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షులు పురప్రముఖులు మహిళా సంఘ సభ్యులు పాఠశాలల ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా క్షేత్రంలో జననేత డాక్టర్ వివేక్

- విద్యార్థులతో జన్మదిన వేడుకలో బహుజన చేత డాక్టర్ వివేక్
- ప్రజల గుండెలో దేవుడై నిలిచిన డీఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్
- జన్మదిన కానుకగా నిరుపేద కుటుంబానికి అండగా ఇల్లు కట్టించిన డాక్టర్ వివేక్
- నూతన గృహప్రవేశం చేస్తున్న డాక్టర్ వివేక్
- జననేతకు జేజేలు పలికిన జనం - మాట ఇచ్చారు నిలబెట్టుకున్నారు
- పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మరిపెడ నాయకులు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధిజూన్ 12(సాక్ష్యం న్యూస్)** ప్రజల సేవే ప్రధాన కర్తవ్యంగా సేవలందిస్తున్న కిసాన్ పరివార్ సీఈవో, డీఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ గురువారం మహబూబాబాద్ జిల్లా /డోర్నకల్ మండలంలోని హూన్యతండ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన భూక్యా రవి తండ్రి దేవ ఇంటిని చూసి డాక్టర్ వివేక్ మనసు చలించి పోయింది, వెంటనే స్పందించిన జననేత డాక్టర్ వివేక్ నెల రోజుల్లో తన పుట్టినరోజు సందర్భంగా గూడు లేని నిరుపేద కుటుంబానికి అండగా ఉంటూ 1,50,000 రూపాయలతో నూతన ఇల్లును కట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా జీవితంలో గుర్తుండిపోయే క్షణం ఈ జన్మదిన సందర్భంగా నాకు బెంజి కారు ఇచ్చిన సంతోషం లేదు కానీ, నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టించినందుకు చాలా సంతోషంగా తృప్తి పడుతున్నానని ఆయన అన్నారు. ముందు ముందు మనమే కాకుండా మనతోపాటు సమాజాన్ని అభివృద్ధి చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తానని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం అని ప్రజాసేవ చేయడంలో డోర్నకల్ నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలకు సేవలు అందిస్తానని అన్నారు.ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తానని బహుజనమేధావి డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ అన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి కేక్ ను పంచారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో డాక్టర్ వివేక్ పుట్టినరోజు సందర్భంగా యువకులు రక్తదానం, అనాథ శరణాలయంలో తన పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు మాలోత్ శాంతి కుమార్, కేలోత్ సాయికుమార్, గూగులోత్ సూర్య ప్రకాష్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్, కిసాన్ పరివార్ సి రోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు నాయక్,సోమన్న, మరిపెడ మున్సిపాలిటీ ఇంచార్జ్ దేవరశెట్టి శ్రీశైలం, మరిపెడ మండలం ఇంచార్జ్ సూరబోయిన ప్రవీణ్, నాయకులు భూక్యా రవి, బోడ నరేష్,మహేష్,భూక్యా చంటి, యుగెందర్, ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ,భూక్యా సేవాలల్, డివై గిరి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.







## విమాన ప్రమాద ఘటన పట్ల దిగ్భ్రాంతి

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎర్నేని వెంకటరత్నం బాబు



**కోదాడ జూన్ 12 (సాక్ష్యం)** హ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద దుర్ఘటన పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎర్నేని వెంకటరత్నం బాబు గురువారం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

## రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- తహసిల్దార్ వాజిద్ అలీ



**కోదాడ జూన్ 12 (సాక్ష్యం)** భూభారతి రెవెన్యూ సదస్సులని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ వాజిద్ అలీ అన్నారు. గురువారం కోదాడ మండల పరిధిలోని కూచిపూడి గ్రామం మండల పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రెవెన్యూ సదస్సు నిర్వహించి రైతుల నుండి దరఖాస్తుల స్వీకరించారు. వివిధ రకాల సమస్యలు తెలుపుతూ 100 మంది రైతులు దరఖాస్తులు చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ మందలపు శేషు, శెట్టి పూర్ణచంద్రరావు, ఆర్ఐలు రాజేష్, జగదీష్ పాల్గొన్నారు.

### సాయిబాబా మందిరంలో పూజలు, అభిషేకాలు



**కోదాడ జూన్ 12 (సాక్ష్యం)** మండల పరిధిలో నల్లబండగూడెం గ్రామంలోని రామాపురం క్రాస్ రోడ్డు సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, అర్చకుడు సాయి శర్మ, భక్తులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల హౌసింగ్ పై

## త్వరలోనే కార్యాచరణ: చంద్రబాబు

జర్నలిస్ట్ పిల్లల ఫీజు రాయితిపై
మీ జిల్లా కల్లెక్టర్లను కలవండి: విద్యాశాఖ మంత్రి లోకేష్
- ముఖ్యమంత్రి చంద్రబాబును,
మంత్రి లోకేష్‌ను కలసిన జర్నలిస్ట్ మిత్రులు



**విజయవాడ,జూన్ 13:** జర్నలిస్టుల కు సొంత ఇంటికలను సాకారం చేసెందుకు సిద్దంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.శుక్రవారం ఆయన నివాసంలో జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘం సంభ్యులు ఎ.వి.వి.శ్రీనివాసరావు,వల్లభనేని సురేష్ లు ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ మీడియా సమావేశ అనంతరం వారిని కలవడం జరిగింది. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.అనంతరం విధ్యా శాఖ మంత్రి లోకేష్ ను జర్నలిస్టుల పిల్లల ఫీజు 50% మినహాయింపు పై ఆయా జిల్లా కలెక్టర్లతో మాట్లాడాలని సూచించారు. కలెక్టర్లతో మాట్లాడతనని అన్నారు. అక్కడ ఉన్న సమాచార కమీషనర్ హిమాన్షు శుక్ల ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడటం జరిగింది. అనంతరం జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎ.వి.వి.శ్రీనివాసరావు ,జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘం. గమనిక: మీడియా మిత్రులు ఫీజు రాయితిపై మీ జిల్లాల కలెక్టర్లను కలవగలరు

## జాతీయ రహదారి 163ని ప్రమాద రహితంగా మార్చాలన్నదే లక్ష్యం

- ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు.జాతీయ రహదారి 163పై స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని 5గ్రామాలలో ( నిడిగొండ, చాగల్, ఘనపూర్, చిన్నపెండ్యాల, కరుణాపురం) మంజూరు అయిన 5 ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ల నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి , నేషనల్ హైవే అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలోపర్యటించి స్థల పరిశీలన చేశారు. అలాగే చిన్నపెండ్యాల గ్రామంలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ జాతీయ రహదారి 163 హైదరాబాద్ నుండి భూపాలపట్నం రోడ్డుపైన జనగామ నుండి కరుణాపురం వరకు సరైన రోడ్ సేఫ్టీ చర్యలు తీసుకోకపోవడం వలన అనేక ప్రమాదాలు జరిగాయన్నారు. జాతీయ రహదారి 163 పైన ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి సేఫ్టీ మేజర్స్ తీసుకోవాలని అధికారులను కోరడం జరిగిందని తెలియజేసారు. అందులో భాగంగా సెంట్రల్ లైటింగ్ గ్రామాల వద్ద ఫుటోవర్ బ్రిడ్జిలు మరియు జనగామ నుండి కరుణాపురం వరకు రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు పూర్తి చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గట్కరి కి మరియు నేషనల్ హైవే అధికారులను కోరడం జరిగిందన్నారు. తన విజ్ఞప్తు ల పట్ల స్పందించిన అధికారులు నెల వ్యవధిలోనే చిన్న పెండ్యాల వద్ద సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి పనులు పూర్తి చేశారన్నారు. నిడిగొండ, చాగల్, ఘనపూర్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను 5కోట్ల 29లక్షలతో మంజూరు చేసి పనులు ప్రారంభించబోతున్నామని పేర్కొన్నారు. ఆ పనులను ప్రారంభించడానికి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మరియు నేషనల్ హైవే అధికారులతో కలిసి స్థల పరిశీలన చేయడం జరిగిందన్నారు. చాగల్ నుండి కరుణాపురం వరకు రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు వేయడానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. సర్వీస్ రోడ్డు నిర్మాణానికి 71కోట్ల 60లక్షలతో మంజూరు వచ్చిందని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయాని తెలిపారు. రెండవ దశలో చాగల్ నుండి జనగామ వరకు సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించి అతి త్వరలో మంజూరు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. జాతీయ రహదారి 163 పైన ప్రమాదాలను అరికట్టాలని ప్రజలకు మెరుగైన సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ భాను ప్రసాద్, టెక్నికల్ ఆఫీసర్ లింగయ్య, ఆర్ అండ్ బీ ఈఈ శ్రీధర్ రెడ్డి, డీఈ సతీష్ కుమార్ ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు త్వరితంగా పరిహారం చెల్లించండి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ జూన్12( సాక్ష్యం న్యూస్)బీ-** ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణంలో భూముల అప్పజెప్పిన భూ నిర్వాసితులకు పెండింగ్ లో ఉన్న పరిహారం త్వరితగతిన చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి తో కలిసి కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో రాజీవ్ మెగా టౌన్షిప్ లే అవుట్ అనుమతుల పురోగతి తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటులో గొర్రెకుంట, ఏనుమాముల, ఖిలా వరంగల్, ఉర్సు మండలాల్లోని గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులకు పెండింగ్లో ఉన్న భూ సేకరణ పరిహారాన్ని త్వరితంగా చెల్లించాలని అధికారులను ఆదేశించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో ప్రభుత్వం భూపట్టాలు అందజేసిన 863 మందికిరాజీవ్ మెగా టౌన్షిప్ ఏర్పాటు నిమిత్తం వెంటనే లేఅవుట్ అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కే యం టి పి జోనల్ మేనేజర్ స్వామి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి,కుడా పిఓ అజిత్ రెడ్డి, తాసిల్దార్లు నాగేశ్వరరావు రాజ్ కుమార్, మొహమ్మద్ ఇక్బాల్, రియాజుద్దీన్, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం
## అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించిన
## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్






**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 12 (సాక్ష్యం న్యూస్)** కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ ) కె. వీరబ్రహ్మాచారి, జడ్పీ సీఈవో పురుషోత్తం లతో కలిసి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఇందిరమ్మ ఇండ్లు మంజూరుపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్, మండల పంచాయతీ విస్తరణ అధికారులతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పథకం ద్వారా పేద ప్రజలకు స్వంత ఇంటి నిర్మాణాలు చెప్పడం జరిగిందనీ, జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా బయ్యారం మండలం నామాలపాడు గ్రామంలో యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక కార్యచరణ ప్రకారం నిర్మాణాలు జరుగుతున్నాయని, జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారులు వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తి చేసి ఇందిరమ్మ కమిటీ ద్వారా గుర్తించి ఆమోదం తెలిపి పనుల ప్రతిపాదనల ప్రకారం నిధులు మంజూరు చేయాలని సూచించారు,గ్రామ పంచాయతీ,పట్టణ ప్రాంతాల్లో కమిటీ సభ్యులు, లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని,ఈ పథకం అమలు కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్నారు,జిల్లాలో అర్హులైన గిరిజన, పేద బడుగు బలహీన వర్గాల నిజమైన లబ్ధిదారులు ఉన్నారని వారికి పథకం అమలులో వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు,పథకం అమలులో మధ్యవర్తులు,దళారుల మాటలు నమ్మవద్దన్నారు, పూర్తిగా పారదర్శకంగా ప్రభుత్వం సూచించిన ప్రకారం కమిటీల ద్వారా లబ్దిదారుల ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వ సూచనలు ప్రకారం క్షేత్రస్థాయిలో స్థానిక వనరుల సేకరణ కోసం మైనింగ్, భూగర్భజల శాఖలు సమన్వయంతో కలిసి సర్వే నిర్వహించడం జరిగిందని,తదనంతరం ప్రభుత్వ సూచనల ప్రకారం తక్షణం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, ఈ సమావేశంలో డీఆర్డీఓ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదన రాజు, హౌజింగ్ పిడి రాజయ్య, సూపర్డెంట్ దామోదర్ రెడ్డి, జిల్లాలోనీ అందరూ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, శాంతికుమార్, నరేష్ రెడ్డి, ఉదయ్, మండల పంచాయతీ విస్తరణ అధికారులు, ఏఈలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షాలు వరదలపై అప్రమత్తంగా ఉండాలి

- వరద నిర్వహణకు హైదరాబాద్ తరహాలోనే జిల్లాల్లో ఏర్పాట్లు - ప్రకృతి విపత్తుల విభాగం బలోపేతానికి ఉన్నత స్థాయి కమిటీ
- వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం - నష్టం జరిగాక కాదు.. నష్టం జరగకముందే స్పందించాలి
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ :- జూన్ 12 (సాక్ష్యం న్యూస్) ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణ కంటే ఎక్కువ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ( ఐఎండీ) హెచ్చరికల నేపథ్యంలో గోదావరి కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వీలైనంతవరకు ప్రాణ, ఆస్తి, ఆర్థిక నష్టం జరగకుండా ఇప్పటి నుండే పకడ్బందీ చర్యలు తీసుకొంటూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి , కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లతో గురువారం నాడు సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగిన తర్వాత స్పందించేదానికంటే నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తరహాలోనే రాష్ట్ర స్థాయిలో ప్రధానంగా వరద ప్రభావిత ప్రాంతాలలో చేపట్టవలసిన చర్యలు, విపత్తుల నిర్వహణా విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమిషనర్ , అగ్నిమాపక డిజీ, విపత్తుల నిర్వహణ కమిషనర్ , కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్టర్ , నీటిపారుదల, ఆర్ %డ% బి, ఆరోగ్య శాఖల కమీషనర్లతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని , ఈ కమిటీ వారం రోజుల్లో నివేదిక ఇస్తుందని కమిటీ నివేదిక ప్రకారం చర్యలు చేపడతామని తెలిపారు. ఈ ఏడాది వర్షాకాల సీజన్ అనుకున్నదానికంటే 15 రోజుల ముందుగానే వచ్చిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, అన్ని విభాగాలతో సమన్వయం చేసుకొని ప్రకృతి వైపరీత్యాల ప్రభావం వీలైనంతవరకు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గోదావరి, కృష్ణా నదీ పరివాహక ప్రదేశాలలో జూలై, ఆగష్టు, సెప్టెంబర్ నెలల్లో హఠాత్తుగా వచ్చే వర్షాల వల్ల ఊహించని వరదలు వస్తున్నాయని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను గుర్తించి వారిని అక్కడి నుంచి శాశ్వతంగా తరలించి వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గత ఏడాది గోదావరి పరివాహక ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం పడడం వల్ల నష్టం ఎక్కువగా జరిగిందని ఈసారి కూడా అటువంటి పరిస్థితి ఎదురైతే నష్టాన్ని తగ్గించే విధంగా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. రెవెన్యూ విపత్తుల నిర్వహణా శాఖ మూసపద్ధతికి స్వస్తి చెప్పి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలన్నారు . హైదరాబాద్ లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ %డ% కంట్రోల్ సెంటర్ కు, నిర్వహణ మరియు ముందస్తు హెచ్చరికల కోసం అవసరమైన యూజర్ ఐడీలను ఇవ్వాలని , గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఆయా జిల్లాల్లో పరిస్థితులను బట్టి వరదల కార్యాచరణ ప్రణాళికలను ఈనెల 30వ తేదీలోగా తయారు చేసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆపద మిత్ర వాలంటీర్స్, %రీజ-కీ% (అగ్నిమాపక మరియు విపత్తు నిర్వహణ శాఖ, మరియు ప్రత్యేక పోలీస్ విభాగంలోని %ఐజ-కీ%) సహాయంతో తో సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వరద నియంత్రణ కట్టలు, చిన్న-మధ్య తరహా కాల్వలు, వర్షపు నీటి డ్రైనేజీలు మొదలైన వాటిని పరిశీలించి మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ప్రతి మండలానికి వరద ప్రతిస్పందన ప్రణాళిక సిద్ధం చేయాలి %-% ఇందులో ఖాళీ చేయుటకు మార్గాలు, రిలీఫ్ క్యాంపుల ప్రదేశాలు, సంప్రదించవలసిన నెంబర్లు మొదలైనవి ఉండాలన్నారు. బోట్లు, లైఫ్ జాకెట్లు, అత్యవసర మరియు పాడి ఆహార కిట్లు ముందే సిద్ధంగా ఉంచాలి.ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ మరియు ఆరోగ్య శాఖల సామర్థ్యంతో పనిచేయాలని కంట్రోల్ రూములు ప్రారంభించాలని అత్యధిక ప్రమాద ప్రాంతాలలో స్థానిక రేస్క్యూ బృందాలను ఏర్పాటు చేసి, వారికి ఖాళీ చేయుట, తక్షణ స్పందన చర్యలపై శిక్షణ ఇవ్వాలన్నారు. అత్యవసర సమయాలలో, వరద భద్రత పై తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలతో ప్రత్యక్షంగా సమావేశాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టంల ద్వారా అవగాహన కల్పించాలన్నారు.మొబైల్ వైద్య బృందాలను, అవసరమైన మందులు, నీటి శుద్ధి మాత్రలు, పారిశుద్ధ్య కిట్లు వంటివి తగిన మొత్తంలో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ కమీషనర్ హరీష్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమీషనర్ సృజన, సిపి డిసిపిల్ డైరెక్టర్ ముషారఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం, ఆదిలాబాద్ , భద్రాద్రి కొత్తగూడెం, జోగులాంబ గద్వాల్, ములుగు, నిర్మల్, వనపర్తి జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు గుర్తింపుకు చిహ్నం





పోచంపల్లి జూన్ 12 (సాక్ష్యం న్యూస్) పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు ఒక కళ మాత్రమే కాదని, గుర్తింపుకు చిహ్నం అని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. గురువారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా, పోచంపల్లి గ్రామంలో ఇక్కత్ చేనేత కార్మికులతో మాట్లాడటమే కాకుండా, పోచంపల్లి టూరిజం టెక్స్‌టైల్ పార్కులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను పరిశీలించారు. అంతేకాక చేనేత కార్మికులతో ముఖా ముఖి మాట్లాడి చేనేత కార్మికుల సంక్షేమం, వారి స్థితిగతులు, సమస్యలను తెలుసుకున్నారు . అనంతరం రాష్ట్ర గవర్నర్ టెక్స్ టైల్ పార్కు సమావేశ మందిరంలో నేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ చేనేత అనేది ఒక కళ అని ,ప్రత్యేకించి పోచంపల్లి ఇక్కత్ చీరలు, ఉత్పత్తులు ప్రపంచ ప్రసిద్ధిగాంచాయని ,ఇటీవల ప్రపంచ సుందరి మణుల సందర్శనతో 30 శాతం అమ్మకాలు పెరిగాయని తెలియడం సంతోషమని అన్నారు. పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను ఎలా తయారు చేస్తారో తాను స్వయంగా చూసి తెలుసుకున్నానని, గతంలో పోచంపల్లి చీరల పై పుస్తకాల్లో మాత్రమే చదివానని, ఇది తనకు మంచి అనుభవం అని అన్నారు. పోచంపల్లి గ్రామంలో చేనేతలో చాలామంది నిష్ణాతులు ఉన్నారని, ఆఫ్ సిల్క్, కాటన్ వంటి అన్ని రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నారని ,భవిష్యత్తులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులకు మంచి అవకాశాలున్నాయని తెలిపారు. అయితే పోచంపల్లి ఉత్పత్తులకు మరింత ప్రాచుర్యం తో పాటు ,మార్కెటింగ్ తీసుకువచ్చేందుకు అహ్మదాబాద్ లోని ఎన్ ఐ టి, ఐ ఐ టి సహకారంతో స్థానిక నేత కార్మికులు కలిసి అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని, ప్రత్యేకించి మార్కెటింగ్ , డిజైనింగ్ ,డైయింగ్ అన్ని విషయాల్లో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు . పోచంపల్లి చేనేత కార్మికుల తో మాట్లాడిన అనంతరం ఇక్కత్ ఉత్పత్తులకు మార్కెటింగ్ సమస్య ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అంతేకాక నకిలీ ఇక్కత్ సమస్యను కూడా నేత కార్మికులు చెబుతున్నారని, ఈ రెండింటిని గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు .ప్రస్తుతం పోచంపల్లి నేత కార్మికులు నేతతోపాటు, ఉత్పత్తి ,కలర్ ,మార్కెటింగ్, డిజైనింగ్ అన్ని వారే చూడడం వల్ల ఇక్కత్ ఉత్పత్తులను విస్తృతి చేసేందుకు అవకాశం లేదని తెలిపారు. మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించినట్లయితే చేనేత కార్మికులను కాపాడిన వారమవుతామని,ఇక్కత్ చేనేత వారసత్వంగా వస్తున్న ఒక కళ అని అన్నారు.హ్యాండ్లూమ్స్ కూడా హ్యాండీక్రాఫ్ట్ కోవలోకే వస్తాయని, అలాంటి పోచంపల్లి చేనేత ఉత్పత్తులలో భాగంగా దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ అవార్డు పొందిన వారు కూడా పోచంపల్లి గ్రామంలో ఉండటం అభినందనీయమని అన్నారు. నేత కార్మికులకు ఉన్న సమస్యలు చాలా చిన్నవని, వాటిని సులభంగా పరిష్కరించవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికుల కు ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలు బాగున్నాయని తెలిపారు. పోచంపల్లి ఇక్కత్ చీరలు తెలంగాణ వ్యాప్తంగానే కాకుండా, దేశంలోని ప్రతి మూలకు తీసుకువెళ్లవచ్చని, కార్మికులు ఇలాగే పని చేసుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు . రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ స్థాయి లాంటి వ్యక్తులు పోచంపల్లి ఉత్పత్తులను పరిశీలించేందుకు రావడం రెండవసారి అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తూ ఆదుకుంటున్నదని, ముఖ్యంగా థ్రిఫ్ట్ స్కీమ్, ఇన్సూరెన్స్ స్కీమ్, రుణమాఫీ, నేతన్న భరోసా, వంటి పథకాల ద్వారా సహకారం అందిస్తున్నామని తెలిపారు . అలాగే నేత కార్మికుల కోసం ప్రత్యేకించి కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డును ప్రతి సంవత్సరం ఇస్తున్నామని, ఇందులో భాగంగా 25 వేల రూపాయల నగదు, శాలువాతో సన్మానిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేతలు వివిధ రా ప్రాంతాలలో అభివృద్ధి చెంది ఉన్నాయని, పీతాంబరి చీరలు, అర్మూర్ చీరలు, సిద్ధిపేట గొల్లభామ చీరలు ప్రసిద్ధి అని తెలిపారు.టెస్కో ద్వారా చేనేత మెటీరియల్ సేకరిస్తున్నామని, ఈ సంవత్సరం పోచంపల్లి రా మెటీరియల్ ను 6 కోట్ల రూపాయలతో సేకరిస్తున్నట్లు తెలిపారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి గ్రామానికి ప్రపంచ సుందరి మణులు రావడం వల్ల పోచంపల్లి ఉత్పత్తుల అమ్మకాల మార్కెటింగ్ 30 శాతం పెరిగిందని, అంతే కాక ప్రపంచ వ్యాప్తంగా పోచంపల్లికి ప్రచారం వచ్చిందని , రాష్ట్ర గవర్నర్ రాకతో పోచంపల్లి మరోసారి ప్రాచుర్యం పొందిందని అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కు యాదాద్రి భువనగిరి జిల్లా కు థ్రిఫ్ట్ పథకం కింద 90 కోట్ల రూపాయలు ఇచ్చిందని, అలాగే రుణ మాఫీ కింద ఆర్థిక సహాయం ఇవ్వనుందని, నేతన్న భరోసా ,నేతన్న బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు . యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ గవర్నర్ లాంటి వ్యక్తులు నేతన్నలను ప్రోత్సహించడం సంతోషకరమని అన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఐఐటి, ఎన్ఐటి ద్వారా మరింత మెరుగైన విధంగా పోచంపల్లి ఉత్పత్తులను పెంపొందించుకునేందుకు అవకాశాలున్నాయని, పోచంపల్లి లో దశాబ్దాల తరబడి చేనేత కార్మికులు ఉత్పత్తులను తయారు చేస్తున్నారని, ముఖ్యంగా మహిళా కార్మికులు చేనేత చీరల తయారీలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారని , దీని ద్వారా ప్రతి నెల 15 నుండి 20 వేల వరకు వారు సంపాదిస్తున్నారని, అయితే మారుతున్న పరిస్థితుల దృష్ట్యా చేనేత కార్మికులు అదనపు ఆదాయానికై ప్రభుత్వానికి నివేదిస్తున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకొని త్వరలోనే మార్కెటింగ్, డిజైనింగ్ వంటివి ఎలా అభివృద్ధి చేయాలో రాష్ట్ర గవర్నర్ సూచనల ను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం అంజయ్య మాట్లాడుతూ పోచంపల్లి చేనేత ఉత్పత్తులు బాగున్నాయని, అయితే కార్మికులు బాగుపడటంలేదని, వ్యవసాయ రంగానికి సహకరించినట్లు గానే చేనేత రంగానికి కూడా ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. మరో పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం గోవర్ధన్ మాట్లాడుతూ పోచంపల్లి గ్రామం ఇక్కత్ కు మాత్రమే ప్రసిద్ధి కాదని, ఇది నాలుగు రకాల సబ్జెక్టులతో ముడిపడి ఉందని నేత, డయింగ్, కలర్ అన్నిరకాల పరిజ్ఞానం ఉన్న కార్మికులు ఇందులో ఉన్నారని, అయితే వీరి కోసం అదనంగా ఏం చేయగలమో ఆలోచించాల్సిన అవసరం ఉందని, చేనేత కార్మికులందరికీ జియో ట్యాగింగ్ ఇవ్వాలని ,ఇక్కత్ పరిజ్ఞానాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. అంతం పాండు మాట్లాడుతూ ప్రభుత్వం నేత కార్మికుల కోసం అమలు చేస్తున్నవివిధ పథకాల వల్ల నేత కార్మికులకు ఆత్మస్థైర్యం తో పాటు, జీవన ప్రమాణాలు పెరిగాయని ,థ్రిఫ్ట్ పథకం వల్ల తనకు రెండు లక్షల 15 వేల రూపాయలు వచ్చాయని ,పిల్లల చదువుకు వినియోగించానని,అయితే నేత కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు . భారత గగన అనే నేత కార్మిక రాలు మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి తాను మగ్గం నేస్తున్నానని, చిన్నప్పుడే తన భర్త చనిపోతే నలుగురు పిల్లల్ని చేనేత పైన ఆధారపడి బ్రతికించు కుంటున్నానని, ప్రభుత్వం థ్రిఫ్ట్ పథకాన్ని పెట్టడం బాగుందని అయితే చేనేత కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గుర్రం హేమలత మాట్లాడుతూ తాను ప్రభుత్వం ప్రవేశపెట్టిన థ్రిఫ్ట్ పథకంలో చేరి 36 నెలలు రెండు వేల రూపాయల చొప్పున చెల్లించామని, రెండు లక్షలు వచ్చాయని, దీని ద్వారా ఇల్లు నిర్మించుకున్నని, తమకు చాలా సంతోషంగా ఉందని, మళ్ళీ తిరిగి పొదుపు చేస్తామని తెలిపారు. మరో నేత కార్మికురాలు శశికళ మాట్లాడుతూ చేనేత బీమా పథకం వల్ల చేనేత కార్మికులకు న్యాయం చేకూరుతుందని ,తన భర్తకు పక్షవాతం వస్తే తినడానికి కూడా తిండి లేకుండేదని,ఇప్పుడు చేనేత వల్ల భరోసా వచ్చిందని, చేనేత కార్మికులందరికీ జియో ట్యాగింగ్ ఇవ్వాలని కోరారు. తడక రమేష్ మాట్లాడుతూ చేనేత కు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయడం సంతోషమని మార్కెటింగ్ రంగంలో 600 మంది పోచంపల్లి లో ఉన్నారని, వారికి కూడా జియో ట్యాగింగ్ ఇవ్వాలని, వారికి గుర్తింపు ఇవ్వాలని, నకిలీ ఇక్కత్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నకిలీ ని అరికట్టాలని, పోచంపల్లి లో యార్న్ డిపో ఏర్పాటు చేయాలని, కల్యాణలక్ష్మి పథకం కింద ప్రభుత్వం లక్ష పదివేల రూపాయలు ఇస్తున్నదని, దానితోపాటు ,ఒక పోచంపల్లి చీర ,ధోతిని ఇస్తే బాగుంటుందని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఉపేందర్, భాగ్యలక్ష్మి, యాదగిరి అనే నేత కార్మికులకు నేతన్న భరోసా పథకం కింద 5 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. నేతన్న పొదుపు పథకం కింద యాదాద్రి భువనగిరి జిల్లా మొత్తానికి రెండు కోట్ల పదిహేను లక్షల 25 వేల రూపాయల చెక్కును నేత కార్మికులకు అందజేశారు. అంతకుముందు పార్కులో ఏర్పాటు చేసిన పోచంపల్లి ఇక్కత్ పట్టు వస్త్రాలను రాష్ట్ర గవర్నర్ పరిశీలించడమే కాకుండా , నేత కార్మికుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులు, జీవన విధానాలను , ఇక్కత్ ఉత్పత్తుల తయారీలో వారుఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పి అక్షాంక్ష యాదవ్ వందన సమర్పణ చేయగా, రాష్ట్ర గవర్నర్ ఓ ఎస్ డి భవాని శంకర్ ,ల్యాండ్ కమిటీ చైర్మన్ రేఖ బాబూరావు ,ఇతర అధికారులు పాల్గొన్నారు . బిబిబిబిబిబిబిబిబిబిబి జారీ చేసిన వారు సహాయ సంచాలకులు సమాచార శాఖ నల్గొండ (క్యాంప్ యాదాద్రి భువనగిరి)

## గెలుపొందిన వారికి బహుమతులు అందజేత



దేవరకద్ర జూన్ 12 (సాక్ష్యం న్యూస్) మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం జరిగినఏరువాక పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఎద్దుల బండి పోటీలలో గెలుపొందిన వారికి 10 తులాల వెండి కడియం ను మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి రెండు తౌలాల వెండి కడియంను గురువారం స్థానిక ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణము వద్ద దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, ఒ బి సి కార్యవర్గ సభ్యుడు దేవన్నసాగర్, కొండా వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యక్షుడు సత్య నారాయణ, రా సేల రాజు, కొండ నాగిరెడ్డి, తిమ్మప్ప, నాట్లలి కృష్ణయ్య, రాంబాబు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ దినోత్సవ వేడుకలు

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి



వర్ధల్ జూన్ 12 (సాక్ష్యం న్యూస్) నరేంద్రమోదీ గారి నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా వర్గల్ మండల్ మజీద్ పల్లిలో మొక్కలు నాటడం జరిగింది అనంతరం మజీద్ పల్లి సెక్రటరీ గారికి ఇందిరమ్మ ఇండ్లను నిజమైన అర్హులకే కేటాయించాలని గుడు బేర నిరుపేదలకు స్వంత ఇంటి కలను నెరవేర్చాలని బీజేపీ తరుపున కోరడమైనది కార్యక్రమంలో ముఖ్య అతిథి మండల అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతి రెడ్డి గారు , బూత్ అధ్యక్షులు కారో శ్రీనివాస్ జర్మం నాగరాజు ఉపాధ్యక్షులు జంగం యాదగిరి బీజేవైఎం జిల్లా కార్యదర్శి బబ్బూరి రవీందర్ సీనియర్ నాయకులు మహేష్ యాదవ్ క్రిష్ణ గౌడ్ శంకర్ గౌడ్ శ్రీకాంత్ చారి రాజు గౌడ్ బొర్ర సంజీవ నరేష్ గౌడ్ ఆంజనేయులు దేవర లోకేష్ శ్రీపతి కనకయ్య సుధాకర్ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

## జడ్చర్లలో భారీ వర్షం
## కురిసిన వర్షం..రైతన్న హర్షం..





జడ్చర్ల జూన్ 12 (సాక్ష్యం న్యూస్) జడ్చర్ల నియోజకవర్గ వ్యాప్తంగా జడ్చర్ల, మిడ్జిల్, బాలనగర్, రాజాపూర్, నవాబుపేట, ఊరుకొండ, మండలాల వ్యాప్తంగా మంగళవారం రాత్రి నుండి బుధవారం తెల్లవారుజామున వరకు మోస్తరు వర్షం నుండి భారీ వర్షం కురవడంతో రైతులు ఆనందంతో పొలంబాట పట్టారు. ఏరువాక పౌర్ణమి కావడంతో వ్యవసాయ పరికరాలను శుభ్రం చేసి కాడెద్దులు నాగళ్లకు పూజలు చేసి పొలాలకు కదిలారు. కొందరు దుక్కులు దున్నగా మరికొందరు విత్తనాలు వేశారు. ఇప్పటికే విత్తనాలు వేసిన వారు ఆనందంతో ఉప్పొంగిపోయి అవుతూ హర్షం వ్యక్తం చేశారు. రైతన్నలు కాగా బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తన ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించడంతో రైతులు పంట సాగుకు విత్తనాలు విత్తేందుకు కదిలారు.



# కుర్రాళ్లకు ఇదే సరైన సమయం

## సత్తా చాటేందుకు ఇదే సరైన అవకాశంగా భావించాలి
## యువ ఆటగాళ్లకు గంభీర్ కీలక సూచన

తమను తాము నిరూపించుకునేందుకు కుర్రాళ్లకు ఇదే సరైన సమయం అని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అన్నాడు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్టల సిరీస్ నేపథ్యంలో టీమిండియా యువ ఆటగాళ్లను ఉద్దేశించి గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ వంటి సీనియర్ ఆటగాళ్లు లేరని, వారి గైర్హాజరీలో సత్తా చాటేందుకు ఇదే సరైన అవకాశంగా భావించాలని కుర్రాళ్లకు సూచించాడు. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించగా.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఐపీఎల్ 2025 సీజన్ సందర్భంగా వీడ్కోలు పలికారు. దాంతో శుభ్‌మన్ గిల్‌ను టీమిండియా నయా టెస్ట్ సారథిగా నియమించగా.. రిషభ్ పంత్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. జూన్ 20 నుంచి లీడ్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ కోసం ఇప్పటికే ఇంగ్లండ్‌కు చేరుకున్న టీమిండియా ముమ్మరంగా సాధన చేస్తోంది. ప్రాక్టీస్ సెషన్ సందర్భంగా కుర్రాళ్లను ఉద్దేశించి గంభీర్ చేసిన వ్యాఖ్యలను బీసీసీఐ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది.'ప్రస్తుతం మనం ఉన్న స్థితిని రెండు విధాలుగా చూడొచ్చు. ఒకటి మనం ముగ్గురు అత్యంత అనుభవం కలిగిన ఆటగాళ్లు రోహిత్, విరాట్, అశ్విన్ లేకుండా బరిలోకి దిగుతున్నాం. రెండోది దేశం కోసం ప్రత్యేకంగా ఏదైనా చేయడానికి మనకు ఉన్న అద్భుతమైన అవకాశంగా చూడటం. ఈ జట్టులో గెలవాలనే కోరిక, అభిరుచి, ప్రత్యేకంగా ఏదైనా చేయాలనే నిబద్ధత ఉందని నేను అనుకుంటున్నాను. మనం త్యాగాలు చేస్తే.. మనం కంఫర్ట్ జోన్ల నుంచి బయటకు వస్తే.. మనం పోరాడటం ప్రారంభిస్తే.. ప్రతీ సెషన్, ప్రతీ గంట, ప్రతీ బంతిని మనం చిరస్మరణీయంగా మలుచుకోగలం. ఆ ప్రయత్నాన్ని ఈ రోజు నుంచే ప్రారంభించండి. దేశం కోసం ఆడటం కంటే పెద్ద గౌరవం మరొకటి లేదు. అందుకోసం ప్రతీ ట్రైనింగ్ సెషన్‌ను ఉపయోగించుకుందాం. దానికి అనుగుణంగా శిక్షణ పొందుదాం. బౌలర్లు అయినా.. బ్యాటర్లు అయినా.. ఒత్తిడిలో ఎలా ఆడబోతున్నామో ఇక్కడే తెలుసుకోవడానికి ప్రయత్నిద్దాం. ప్రతీ బంతిని ఒక ఉద్దేశంతో ఆడుదాం.'అని గంభీర్ కుర్రాళ్లను ఉద్దేశించి వ్యాఖ్యానించాడు.

# కోహ్లీ రిటైర్మెంట్ పలికిన తీరు తనను బాధించింది

## భారత మాజీ కోచ్ రవిశాస్త్రి



టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్టులకు రిటైర్మెంట్ పలికిన తీరు తనను బాధించిందని భారత మాజీ కోచ్ రవిశాస్త్రి అన్నాడు. బీసీసీఐ, ప్లేయర్లకు మధ్య మరింత సమన్వయం అవసరమని అభిప్రాయపడ్డాడు. కోహ్లీ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిందన్నాడు. కోహ్లీ తీసుకున్న నిర్ణయం తన ఫ్యాన్స్‌ను కూడా బాధపెట్టింది. రీసెంట్‌గా సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌తో చిట్‌చాట్‌లో పాల్గొన్న రవిశాస్త్రి, విరాట్ రిటైర్మెంట్ ఉద్దేశించి ఎమోషనల్ అయ్యాడు.కోహ్లీ రిటైర్మెంట్ పై స్పందించిన రవిశాస్త్రి బాధగా ఉందని అన్నాడు. ప్లేయర్లకు, బోర్డుకు మధ్య మరింత సమన్వయం ఉండాలి అని అభిప్రాయపడ్డాడు. 'ఈ విషయంలో నేను ఏదైనా చేయగలిగే స్థాయిలో ఉంటే, ఆస్ట్రేలియా టెస్ట్ సిరీస్ తర్వాత భారత టెస్టు కెప్టెన్‌గా నియమించేవాడిని' అని మాట్లాడిన మాజీ కోచ్ రవిశాస్త్రి అన్నాడు. రోహిత్ శర్మ టెస్ట్ రిటైర్మెంట్ తర్వాత, మే నెలలో కోహ్లీ వన్డే క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. కోహ్లితో రవిశాస్త్రికి మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. 2017-2021 మధ్యలో విరాట్ కెప్టెన్‌గా ఉన్నప్పుడు రవిశాస్త్రి కోచ్‌గా ఉన్నాడు. వీరిద్దరి నాయకత్వంలో ఇండియా 2019లో ఐసీసీ ప్రపంచ కప్ సెమీఫైనల్‌కు చేరుకుంది. ఆస్ట్రేలియాను తమ సొంత గడ్డపైనే టీమ్ఇండియా టెస్ట్ సిరీస్ విజయాలను సాధించింది. 2018- 2019, 2020-21లో వరుస సిరీస్‌ల్లో విజయం సాధించింది. కోహ్లీ 2011లో జమైకాలోని కింగ్‌స్టన్‌లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో కోహ్లీ అరంగేట్రం చేశాడు. ఇండియా టీమ్‌కు బ్యాటింగ్‌లో బ్యాక్ బోన్‌గా నిలిచాడు. కోహ్లీ కెరీర్‌లో 123 టెస్ట్‌ల్లో 210 ఇన్నింగ్స్ ఆడాడు. విరాట్ టెస్ట్ కెరీర్‌లో 9230 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో 10,000 పరుగులు మైలురాయికి 770 పరుగుల దూరంలోనే ఆగిపోయాడు. ఇక టెస్టుల్లో విరాట్ టాప్ స్కోర్ 254లి. ఇది 2019లో దక్షిణాఫ్రికాతో జరిగిన పుణె మ్యాచ్‌లో సాధించాడు. కోహ్లీ గత సంవత్సరం %ు%20లకు రిటైర్మెంట్ ప్రకటించాగా, గతనెల టెస్టులకూ గుడ్ బై చెప్పాడు.

# మరోసారి చెలరేగిన వైభవ్ సూర్యవంశీ

ఏ



వైభవ్ సూర్యవంశీ మరోసారి చెలరేగాడు. ఇంగ్లాండ్‌కు బయలుదేరే ముందు %చీజూ%లో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. క్రీజులో ఉన్న ఆద్యంతం 200 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన వైభవ్ కేవలం 90 బంతుల్లో 190 పరుగులు చేశాడు. వైభవ్ ఎన్ని సిక్సర్లు బాదాడో ఖచ్చితంగా తెలియదు కానీ క్రీజులో ఉన్నంత సేపు ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ జట్టులో భాగమైన వైభవ్ సూర్యవంశీ కేవలం 7 మ్యాచ్‌లు ఆడి 206 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో 250కి పైగా పరుగులు చేశాడు. అదే సమయంలో, ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసిన వైభవ్ సూర్యవంశీ, క్రిస్ గేల్ తర్వాత ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన రెండవ బ్యాటర్ గా రికార్డు సృష్టించాడు.

ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న వైభవ్ ఇంగ్లాండ్‌లో పర్యటించే అండర్-19 జట్టులో చోటు సంపాదించుకున్నాడు. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్‌కు బయలుదేరే ముందు, బెంగళూరులో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో వైభవ్ మరోసారి అభిమానులను అలరించాడు. ఇంగ్లాండ్ పర్యటనలో, భారత అండర్-19 జట్టు ఇంగ్లాండ్ అండర్-19 జట్టుతో 50 ఓవర్ల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతుంది, ఆ తర్వాత 5 మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడుతుంది. దీని తర్వాత, 2 మల్టీ-డే మ్యాచ్‌లు కూడా ఆడతారు.



# స్టీవ్ స్మిత్ రికార్డుల వర్షం

**'క్రికెట్ కా మక్కా' అని పిలుచుకునే లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో సాధించే ఘనత క్రికెటర్లకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఆ స్టేడియంలో చిన్న రికార్డు నమోదైన, పాత రికార్డు బద్దలైనా ప్లేయర్లకు అది ఆ క్షణం ఒక చరిత్ర అవుతుంది. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ స్టీవ్ స్మిత్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మొదటి రోజున చారిత్రాత్మక ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మ్యాచ్‌లో క్లిష్ట పరిస్థితుల్లో బ్యాటింగ్ చేస్తూ, 99 సంవత్సరాల నాటి రికార్డును బద్దలు కొట్టాడు. 1926లో ఆస్ట్రేలియాకు చెందిన వారెన్ బార్డ్స్లీ సాధించిన రికార్డును బద్ధలుకొట్టాడు స్మిత్.**

ఆస్ట్రేలియా జట్టు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ మ్యాచ్ ను పేలవంగా మొదలుపెట్టింది. మొదటి రోజు ప్రారంభంలోనే కేవలం ఏడు ఓవర్లలోనే జట్టులోని ఇద్దరు స్టార్ బ్యాటర్లు ఔటయ్యారు. అయితే స్టీవ్ స్మిత్ ఒక ఎండ్‌లో క్రీజులో నిలబడి ఓపికగా బ్యాటింగ్ చేశాడు. అతను 112 బంతుల్లో 10 ఫోర్ల సహాయంతో 66 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో అనేక రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. స్మిత్ ఆడిన ఈ ఇన్నింగ్స్ ఆస్ట్రేలియాకు స్కోరు అందించడమే కాకుండా, లార్డ్స్‌లో టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన విదేశీ బ్యాట్స్‌మన్ గా నిలిచాడు. ఇంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియా మాజీ బ్యాట్స్‌మన్ వారెన్ బార్డ్స్లీ పేరిట ఉంది, అతను 1909 నుండి 1926 వరకు లార్డ్స్‌లో 5 టెస్ట్ మ్యాచ్‌ల 7 ఇన్నింగ్స్‌లలో 575 పరుగులు చేశాడు. స్మిత్ 591 పరుగులు చేశాడు. స్మిత్ ఈ మైదానంలో 2 సెంచరీలు, 3 అర్ధ సెంచరీలు సాధించాడు. ఈ మ్యాచ్ సందర్భంగా స్మిత్ క్రికెట్ చరిత్రలో ఇద్దరు గొప్ప ఆటగాళ్లు అయిన సర్ డాన్ బ్రాడ్‌మన్, గ్యారీ సోబర్స్‌ను కూడా అధిగమించాడు. బ్రాడ్‌మన్ లార్డ్స్‌లో 4 టెస్ట్ మ్యాచ్‌ల 8 ఇన్నింగ్స్‌లలో 551 పరుగులు చేశాడు. గ్యారీ సోబర్స్ 5 టెస్ట్‌ల 9 ఇన్నింగ్స్‌లలో 571 పరుగులు చేశాడు. తన తదుపరి ఇన్నింగ్స్‌లో మరో 9 పరుగులు చేస్తే, లార్డ్స్ లో టెస్ట్ క్రికెట్‌లో 600 పరుగులు చేసిన ప్రపంచంలోని మొదటి బ్యాటర్ అవుతాడు. స్మిత్ లార్డ్స్ మైదానంలో రికార్డుల వర్షం కురిపించాడు. ఇంగ్లాండ్‌లో అత్యధికంగా యాభైకి పైగా స్కోర్లు సాధించి, అగ్రస్థానంలో నిలిచాడు. ఇప్పుడు అతని పేరు మీద 23 టెస్ట్ మ్యాచ్‌లలో 18 సార్లు 50 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన రికార్డు ఉంది. ఇంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన అలన్ బోర్డర్ (25 టెస్ట్‌లలో 17 సార్లు), వెస్టిండీస్ దిగ్గజం వివ్ రిచర్డ్స్ (24 టెస్ట్‌లలో 17 సార్లు) లాంటి దిగ్గజాల పేరిట ఉండేది. తాజా ఇన్నింగ్స్ ద్వారా స్టీవ్ స్మిత్ ఆ ఇద్దరినీ అధిగమించాడు. లార్డ్స్ వంటి ప్రతిష్టాత్మకస్టేడియంలో స్మిత్ పేరు ఇప్పుడు సువర్ణ అక్షరాలతో లిఖించుకుంటున్నాడు. ఒకటి రెండు కాదు పలు రికార్డులను స్టీమ్ స్మిత్ తన పేరిట నమోదు చేసుకుంటున్నాడు.

# నితీష్ రెడ్డి టీమిండియాకు కీలకంగా మారుతాడు

## టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్

టీమిండియా యువ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డిపై టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఇంగ్లండ్‌తో జరిగే అప్‌కమింగ్ టెస్ట్ సిరీస్‌లో నితీష్ రెడ్డి టీమిండియాకు కీలకంగా మారుతాడని జోస్యం చెప్పాడు. బ్యాట్‌తోనే కాకుండా బంతితోనూ మాయ చేస్తాడని తెలిపాడు. మ్యాజికల్ బాల్స్ వేసే సత్తా అతనికి ఉందని కొనియాడాడు.ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టాప్ బ్యాటర్లు విఫలమైన వేళ నితీష్ కుమార్ రెడ్డి బ్యాట్‌తో సత్తా చాటాడు. మెల్‌బోర్న్ టెస్ట్‌లో సెంచరీ కూడా నమోదు చేశాడు. అయితే బౌలింగ్‌లో అంచనాలను అందుకోలేకపోయాడు. ఇంగ్లండ్ పర్యటనకు ఎంపికైన భారత జట్టులో నితీష్ కుమార్ రెడ్డికి చోటు దక్కింది. అయితే అతనికి శార్దూల్ ఠాకూర్ నుంచి పోటీ ఎదురవ్వనుంది. ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగిన రెండు ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో శార్దూల్ 26.5 ఓవర్లు బౌలింగ్ చేసి 2 వికెట్లు తీసాడు. తాజాగా భారత సన్నాహకాల గురించి మాట్లాడిన మోర్నీ మోర్కెల్.. నితీష్ కుమార్ రెడ్డిని ప్రత్యేకంగా ప్రశంసించాడు.'నితీష్ కుమార్ రెడ్డి ప్రతిభావంతమైన ఆటగాడు. మ్యాజికల్ బాల్స్ వేసే సత్తా అతనికి ఉంది. కాకపోతే అతను తన బౌలింగ్‌లో స్థిరత్వాన్ని పెంచుకోవాలి. దానిపైనే మేము వర్క్ చేస్తున్నాం. ఇది అతని కెరీర్‌కు కూడా చాలా ముఖ్యం. మరింత ఎక్కువగా బౌలింగ్ చేయాలని నితీష్‌కు సూచించాను. బ్యాట్‌తో అతను ఏం చేయగలడో మనందరికీ తెలుసు. కానీ ఇంగ్లండ్ వంటి కండిషన్స్‌లో బౌలింగ్ ఆప్షన్స్ ఉండటం చాలా అవసరం. నితీష్ బౌలింగ్‌లో రాణిస్తే జట్టుకు కీలక ఆటగాడిగా మారుతాడు. అతని బౌలింగ్ జట్టుకు అదనపు ప్రయోజనాన్ని కలిగిస్తుంది.'అని మోర్నీ మోర్కెల్ తెలిపాడు.శార్దూల్ ఠాకూర్, నితీష్ కుమార్ రెడ్డిల్లో ఎవరికి అవకాశం ఇస్తారనే ప్రశ్నకు మోర్నీ మోర్కెల్ తనదైన శైలిలో బదులిచ్చాడు. పిచ్ కండిషన్స్, ఆటగాళ్ల ఫిట్‌నెస్, టీమ్ కాంబినేషన్‌ను బట్టి నిర్ణయం తీసుకుంటామని చెప్పాడు. 'తుది జట్టు ఎంపిక విషయంలో మేం అన్ని విషయాలను పరిగణలోకి తీసుకుంటాం. అయితే టెస్ట్ మ్యాచ్‌కు సరిపోయే ఫిట్‌నెస్, సంసిద్ధత, ఆ పదును తిరిగి పొందారా? అనే విషయాన్ని పరిశీలిస్తాం. ఎందుకంటే కొంతకాలంగా మేం టెస్ట్ మ్యాచ్‌లు ఆడలేదు. ఇంగ్లండ్ కండిషన్స్ అనుకూలంగా ఉండవచ్చు. వాతావరణం మేఘావృతమై ఉండొచ్చు. ఈ కండిషన్స్ మాకు పరీక్షగా నిలుస్తాయి.ఈ సిరీస్‌కు ఎలా సిద్ధం అవ్వాలో జస్‌ప్రీత్ బుమ్రాకు తెలుసు. గత మూడు రోజులుగా బుమ్రా బంతిలో ఉన్న శక్తిని చూసి నేను షాకయ్యాను. బుమ్రా సంతోషంగా ఉండటం చాలా ఉత్సాహాన్ని ఇస్తోంది. ప్రస్తుతానికి అతను ఫిట్‌గా ఉన్నాడు. అతన్ని చాలా జాగ్రత్తగా చూసుకుంటాం. అతని విషయంలో కాస్త తెలివిగా వ్యవహరిస్తాం. ఎందుకంటే బుమ్రా మాకు అత్యంత కీలకం.'అని మోర్నీ మోర్కెల్ చెప్పుకొచ్చాడు.



# 212 పరుగులకు ఆసీస్ ఆలౌట్

## రాణించిన వెబ్ స్టర్, స్మిత్.. ఆసక్తికరంగా డబ్ల్యూటీసీ ఫైనల్

ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. బుధవారం ఇంగ్లాండ్ లోని క్రికెట్ మక్కా లార్డ్స్ మైదానంలో ప్రారంభమైన ఈ మ్యాచ్ లో పేసర్లు సత్తా చాటారు. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆసీస్.. కేవలం 56.4 ఓవర్లలో 212 పరుగులకు ఆలౌటైంది. ఆల్ రౌండర్ బ్యూ వెబ్‌స్టర్ స్టన్నింగ్ ఫిఫ్టీ (92 బంతుల్లో 72, 11 ఫోర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. కగిసో రబాడా ఈ మైదానంలో రెండోసారి ఐదు వికెట్ల ప్రదర్శన (5/51) తో ఆకట్టుకున్నాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌతాఫ్రికా తొలి రోజు ఆటముగిసే సరికి 22 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 43 పరుగులు చేసింది. ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ (16) టాప్ స్కోరర్ గా నిలిచాడు. మిషెల్ స్టార్క్ రెండు వికెట్లతో ఆకట్టుకున్నాడు. పేసర్లకు అనుకూలించే పిచ్ పై టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆసీస్ కు ఏదీ కలిసి రాలేదు. ఉస్మాన్ ఖవాజా డకౌట్ కాగా, కామెరాన్ గ్రీన్ (4) త్వరగానే ఔటయ్యాడు. కాసేపటికే మార్నస్ లబుషేన్ (17), డేంజరస్ ట్రావిస్ హెడ్ (11) కూడా ఔట్ కావడంతో 67/4 తో కష్టాల్లో పడింది. ఈ దశలో వెటరన్ స్టీవ్ స్మిత్ అద్భుత ఫిఫ్టీ (112 బంతుల్లో 66, 10 ఫోర్లు)తో ఆకట్టుకున్నాడు. తన అనుభవన్నంతా రంగరించి, వెబ్ స్టర్ తో కలిసి గేమ్ చేంజింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. మధ్యలో ఎల్బీ ఔట్ నుంచి తప్పించుకున్న వెబ్ స్టర్ వన్డే తరహాలో ఆడాడు. వీరిద్దరూ ఐదో వికెట్ కు 79 పరుగులు జోడించడంతో ఆసీస్ కోలుకుంది. ఫిఫ్టీ తర్వాత స్మిత్ ఔట్ కాగా, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లను ప్రొటీస్ పేసర్లు పెవిలియన్ కు పంపారు. చివర్లో వెబ్ స్టర్ ఔట్ కావడంతో ఆసీస్ ఇన్నింగ్స్ త్వరగానే ముగిసింది. మిగతా బౌలర్లలో మార్కో యన్సెన్ కు మూడు వికెట్లు దక్కాయి. ప్రస్తుతం ఆసీస్ కంటే 169 పరుగుల వెనుకంజలో సఫారీలు నిలిచారు.ఆసీస్ ని తక్కువ స్కోరుకే ఆలౌట్ చేశామన్న ఆనందం సౌతాఫ్రికాకు ఎక్కువ సేపు మిగలలేదు. ఫస్ట్ ఓవర్ ఆఖరి బంతికి ఐడెన్ మార్క్రమ్ డకౌట్ అవడంతో ప్రొటీస్ వికెట్ల పతనం ప్రారంభమైంది. మూడు ఫోర్లతో కాస్త ధాటిగా ఆడిన రికెల్టన్ కూడా స్టార్క్ కే చిక్కాడు. దీంతో 19 పరుగులకే ఓపెనర్ల వికెట్లను కోల్పోయింది. ఆ తర్వాత కాసేపటికే వియాన్ మల్డర్ (6),, ట్రిస్టన్ స్టబ్స్ (2) ఔట్ కావడంతో ప్రొటీస్ 30/4 తో చిక్కుల్లో పడింది. ఇక మరో ఎండ్ లో చాలా ఓపికగా ఆడిన కెప్టెన్ టెంబా బవుమా (37 బంతుల్లో 3 బ్యాటింగ్), డేవిడ్ బెడింగ్ హామ్ (8 బ్యాటింగ్) మరో వికెట్ పడకుండా రోజును ముగించారు. ఇక ఇప్పటివరకు రెండుసార్లు డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ లు జరుగగా, 2021లో న్యూజిలాండ్, 2023లో ఆసీస్ విజేతగా నిలిచాయి. ఈ రెండుసార్లు భారతే రన్నరప్ గా నిలిచింది. ఇక ఈ సారి డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగుతున్న ఆసీస్.. రెండోసారి విజేతగా నిలవాలని భావిస్తోంది. ఇక తొలిరోజే 14 వికెట్లు పడటంతో నాలుగు రోజుల్లోపే ఈ మ్యాచ్ ముగుస్తుందని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.



# ఘనంగా 'మిత్ర మండలి' టీజర్ ఆవిష్కరణ కార్యక్రమం

## 'మిత్ర మండలి' టీజర్ చాలా బాగుంది : ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్

బన్నీ వాస్ నూతన నిర్మాణ సంస్థ బి.వి. వర్క్స్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'మిత్ర మండలి'. అభిరుచి గల నిర్మాతలు కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్నారు. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంతో సోషల్ మీడియా సంచలనం నిహారిక ఎన్.ఎం. తెలుగు తెరకు పరిచయమవుతున్నారు. నూతన దర్శకుడు విజయేందర్ ఎస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్ కు విశేష స్పందన లభించింది. ఈ చిత్రం అపరిమిత వినోదాన్ని అందించ నుందనే నమ్మకాన్ని పోస్టర్ కలిగించింది.

తాజాగా 'మిత్ర మండలి' టీజర్ ను నిర్మాతలు విడుదల చేశారు. టీజర్ ఆవిష్కరణ కార్యక్రమం ఈరోజు(జూన్ 12) ఉదయం హైదరాబాద్ లోని ఏఏఏ సినిమాస్ లో జరిగింది. ఈ వేడుకకు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

త్వరలో థియేటర్లలో నవ్వుల పండుగ రాబోతుందని చాటిచెప్పేలా 'మిత్ర మండలి' టీజర్ ఉంది. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా పోటాపోటీగా టీజర్ లో నవ్వులు పంచారు. క్రికెట్ తరహా కామెంటరీతో టీజర్ ను వినోదభరితంగా మలిచిన తీరు ఆకట్టుకుంది. "బ్యాట్ లేకుండా క్రికెట్ ఆడతారు.. బోర్డు లేకుండా క్యారమ్స్ ఆడతారు.. రోజూ ఎవరో ఒకర్ని ఎర్రిపప్పని చేస్తారు" అంటూ ప్రధాన పాత్రధారులు ఎలాంటి హాస్యాన్ని పంచబోతున్నారో చెప్పకనే చెప్పేశారు. ఇక టీజర్ లో వెన్నెల కిషోర్, సత్య మధ్య కామెడీ డైలాగ్ లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆద్యంతం నవ్వులు పంచుతున్న ఈ 'మిత్ర మండలి' టీజర్.. నిమిషాల్లోనే సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

టీజర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథి, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, "బన్నీ వాసు సమర్పిస్తున్న మొదటి సినిమాగా, నా మిత్రులందరూ కలిసి తీసిన ఈ 'మిత్ర మండలి' టీజర్ ను లాంచ్ చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను. నేను యంగ్ స్టర్స్ తో ఎక్కువగా టైం స్పెండ్ చేస్తుంటాడు. దాని వల్ల స్క్రిప్ట్ ఎంపిక వంటి విషయాల్లో ఎంతో హెల్ప్ జరుగుతుంటుంది. ఒకసారి వాసు ఈ కథ వినమని దర్శకుడిని నా దగ్గరకు పంపించాడు. కానీ, మీ ముందు కథ చెప్పలేకపోతున్నాను అని దర్శకుడు వెళ్ళిపోయాడు. నేను కథ వినకుండానే, నేరుగా ఈ సినిమా చూడబోతున్నాం. వీరందరి మాటలు వింటుంటే.. దర్శకుడిలో ఎంతో ప్రతిభ ఉందని అర్థమవుతోంది. ప్రియదర్శి మాకు ఒక వెబ్ సిరీస్ చేశాడు. అప్పుడే అనిపించింది.. ఇతను మంచి స్థాయికి వెళ్తాడని. యాక్టర్ గా ఎంత చేయాలో, ఎంత చేయకూడదో తెలిసిన మనిషి. కోర్ట్ సినిమాలో అద్భుతంగా నటించాడు. సోషల్ మీడియాలో నిహారికకు మంచి ఫాలోయింగ్ ఉంది. తనకి ఆల్ ది బెస్ట్. నిర్మాతలతో నాకు మంచి అనుబంధం ఉంది. టీజర్ చాలా బాగుంది. ఈ చిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటూ, చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్." అన్నారు.

అతిథి, దర్శకుడు అనుదీప్ కె.వి. మాట్లాడుతూ, "ఈ మిత్ర మండలి చిత్ర దర్శకుడు విజయ్ నాకు స్నేహితుడు. అవుట్ అండ్ అవుట్ కామెడీతో ఈ స్టోరీ రెడీ చేసుకున్నాడు. రైటింగ్ క్రేజీగా ఉంటుంది. సినిమా మొదటి నుంచి చివరి వరకు మీరు ఎంజాయ్ చేస్తూనే ఉంటారు. ఇలాంటి యువ ప్రతిభను ప్రోత్సహిస్తున్న బన్నీ వాస్ గారికి కృతజ్ఞతలు. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటూ చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్." అన్నారు.

అతిథి, నిర్మాత ఎస్.కె.ఎన్ మాట్లాడుతూ, "ఏ హోమం చేసినా మనం ముందుగా వినాయకుడికి పూజ చేస్తాం. మా సినిమా వేడుకలకు గణపతి, ఆది దేవుడు అల్లు అరవింద్ గారే. నన్ను, బన్నీ వాసుని ఆయన బిడ్డల్లాగే చూసుకుంటారు. చేతి ఐదు వేళ్ళు విడివిడిగా ఉన్నట్టు కనిపిస్తాయి కానీ, కలిసే ఉంటాయి. అరవింద్ గారు ప్రోత్సహించిన కుటుంబం మేము. మేమంతా ఎప్పుడూ కలిసే ఉంటాం. ఆయన కోసం మేము పిడికిలిగా మారడానికి ఎప్పుడూ



సిద్ధంగానే ఉంటాం. ఈ మిత్ర మండలి టీజర్ చూస్తుంటే జాతి రత్నాలు, మ్యాడ్, ఆయ్, సింగిల్ సినిమాల వైబ్ వస్తుంది. అవన్నీ హిట్ సినిమాలే. మిత్ర మండలి వాటిని మించిన విజయం సాధించాలని కోరుకుంటున్నాను." అన్నారు.

చిత్ర సమర్పకులు, నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ, "ఒక నలుగురు కుర్రాళ్ళు కలిసి చేసే బడ్డీ కామెడీ ఎలా ఉంటుందో.. మిత్ర మండలి అలా ఉంటుంది. ఇలాంటి సినిమా తీయడానికి 'జాతిరత్నాలు' స్ఫూర్తి. ఒక నలుగురు స్నేహితులు సంతోషంగా నవ్వుకుంటూ మాట్లాడితే చూడటానికి ఎంత బాగుంటుంది. ఇది యంగ్ స్టర్స్ అంతా కలిసి తీసిన సినిమా. మేము వాళ్ళకి మా వంతు సపోర్ట్ ఇచ్చాము. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా, నిహారిక అందరూ అద్భుతంగా చేశారు. ముఖ్యంగా వెన్నెల కిషోర్ – సత్య ట్రాక్ అదిరి పోతుంది.
త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం. థియేటర్లకు వచ్చి మనస్ఫూర్తిగా నవ్వుకోండి. ఈ సందర్భంగా అరవింద్ గారికి, అనుదీప్ గారికి, మిత్రుడు ఎస్.కె.ఎన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు. అల్లు అరవింద్ గారు మాకు గాడ్ ఫాదర్ లాంటివారు. ఆయన చేతుల మీదుగా టీజర్ లాంచ్ జరగడం సంతోషంగా ఉంది. నా లైఫ్ లో మా తల్లిదండ్రులు కంటే కూడా అరవింద్ గారితోనే ఎక్కువ టైం స్పెండ్ చేశాను. ఆయన వల్లే మేము ఎదిగాము. సినీ పరిశ్రమలో నేను ఏం సాధించినా దానికి అరవింద్ గారికే కారణం." అన్నారు.

చిత్ర నిర్మాత భాను ప్రతాప మాట్లాడుతూ, "అల్లు అరవింద్ గారు మా టీజర్ లాంచ్ కి చాలా సంతోషంగా ఉంది. ఆయన రాక మా అందరికీ ఎంతో ఎనర్జీ ఇచ్చింది. అలాగే, అనుదీప్ గారు మాకు రైటింగ్ పరంగా ఎంతో సహాయం అందించారు. ఈ సినిమా మీ అందరినీ అలరిస్తుం దని నమ్మకంగా ఉన్నాము." అన్నారు.

చిత్ర దర్శకుడు విజయేందర్ ఎస్ మాట్లాడుతూ, "మా టీజర్ లాంచ్ ఈవెంట్ కి విచ్చేసిన అల్లు అరవింద్ గారికి, నా మిత్రుడు అనుదీప్ కి, అందరికీ నా ధన్యవాదాలు. చాలా సంతోషంగా ఉంది. టీజర్ మీ అందరికీ నచ్చింది అనుకుంటున్నాను. సినిమా కూడా అదే స్థాయిలో ఉండబోతుంది. నేను రాసిన కామెడీని నటీనటులంతా తెరమీద అద్భుతంగా పండించారు." అన్నారు.

చిత్ర కథానాయకుడు ప్రియదర్శి మాట్లాడుతూ, "టీజర్ మీ అందరికీ నచ్చింది కదా. సినిమా అంతకుమించి ఎన్నో రెట్లు వినోదాన్ని పంచబోతుంది. ఈ సినిమా కథ చాలా బాగుంది. అందుకే ఇంతమంది నిర్మాతలు ముందుకు వచ్చారు. వాసు గారు మా అందరినీ నడిపించారు. మా లాంటి వారికి స్ఫూర్తిగా నిలుస్తున్న అల్లు అరవింద్ గారికి ధన్యవాదాలు. విజయ్ లాంటి రచయితలు, దర్శకులు సినీ పరిశ్రమకు రావాలి. ఈ సినిమా థియేటర్లలో మీ అందరినీ నవ్విస్తుందని నమ్ముతున్నాను." అన్నారు.

చిత్ర కథానాయిక నిహారిక మాట్లాడుతూ, "ఇంత మంచి సినిమా నా మొదటి తెలుగు చిత్రం కావడం సంతోషంగా ఉంది. టాలెంటెడ్ యాక్టర్స్ ఈ సినిమాలో నటించారు. వాళ్ళ కామిక్ టైమింగ్ అదిరిపోతుంది. వారందరి నుంచి నేనెంతో నేర్చుకున్నాను. అల్లు అరవింద్ గారికి, బన్నీ వాసు గారికి, దర్శక నిర్మాతలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. " అన్నారు.

వెన్నెల కిషోర్, సత్య, వీటీవీ గణేష్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న 'మిత్ర మండలి' చిత్రానికి అద్భుతమైన సాంకేతిక బృందం పని చేస్తోంది. ఆర్.ఆర్. ధృవన్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్గా సిద్ధార్థ్ ఎస్.జె, ఎడిటర్గా పీకే, ఆర్ట్ డైరెక్టర్గా గాంధీ నడికుడికర్, కాస్ట్యూమ్ డిజైనర్గా శిల్పా టంగుటూరు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్గా రాజీవ్ కుమార్ రామా వ్యవహరిస్తున్నారు.

'మిత్ర మండలి' అనేది స్నేహం ప్రధానంగా నడిచే కథ. ఇది ప్రేక్షకులకు సరికొత్త వినోదాన్ని అందించడానికి త్వరలోనే థియేటర్లలో అడుగుపెట్టనుంది.

చిత్రం: మిత్ర మండలి
తారాగణం: ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా, నిహారిక ఎన్.ఎం.
సంగీతం: ఆర్.ఆర్. ధృవన్
ఛాయాగ్రహణం: సిద్ధార్థ్ ఎస్.జె
కూర్పు: పీకే
కళా దర్శకుడు: గాంధీ నడికుడికర్
కాస్ట్యూమ్ డిజైనర్: శిల్పా టంగుటూరు
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రాజీవ్ కుమార్ రామా
దర్శకత్వం: విజయేందర్ ఎస్
నిర్మాతలు: కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల
సహ నిర్మాత: సోమరాజు పెన్మెత్స
సమర్పణ: బన్నీ వాస్ (బి.వి. వర్క్స్)
నిర్మాణ సంస్థలు: సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్
పీఆర్ఓ: లక్ష్మీవేణుగోపాల్

## కుబేర' సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. 'కుబేర'లోని ఎమోషన్ అందరికీ కనెక్ట్ అవుతుంది. ఆడియన్స్ కి చాలా డిఫరెంట్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది: నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కర్ రామ్ మోహన్ రావు

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్-ఛేంజర్గా నిలవబోతోంది. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, 'ట్రాన్స్ ఆఫ్ కుబేర', పీపీ డమ్ డమ్ సాంగ్స్ చార్ట్ బస్టర్ రెస్పాన్స్ తో మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్ లో వున్నాయి. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్తో కలిసి SVCLLPపై సునీల్ నారంగ్, పుస్కర్ రామ్ మోహన్ రావు



ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. కుబేర తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కర్ రామ్ మోహన్ రావు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**'కుబేర' ప్రాజెక్టు ఎలా మెటీరియలైజ్ అయింది?**
-శేఖర్ కమ్ముల గారు 'లవ్ స్టోరీ' తర్వాత ఈ ఐడియాని మాకు చెప్పడం జరిగింది. ఈ కథకు ధనుష్ గారు అయితే బాగుంటుందని ఆయన భావించారు. ఆయనకి ఈ కథని చెప్పారు. ధనుష్ గారు కథ 20 నిమిషాలు విని వెంటనే సైన్ చేశారు. తర్వాత ప్రాజెక్ట్ ని స్టార్ట్ చేశాము.

-ధనుష్ గారు పాన్ ఇండియా స్టార్. ఆయన హిందీలో కూడా సినిమాలు తీశారు. నాగార్జున గారు కూడా ఎప్పటినుంచో హిందీ సినిమాల్లో ఉన్నారు. రష్మిక గారు గురించి అందరికీ తెలుసు. ఇండియాలో ఆమె పాపులర్ యాక్ట్రెస్. కథకి అనుగుణం గానే ఇంత బిగ్ స్టార్ కాస్ట్ తో ఈ సినిమాని చేయడం జరిగింది. ధనుష్ గారు, నాగార్జున గారు. రష్మిక గారు అందరూ అద్భుతంగా సపోర్ట్ చేశారు.

-కుబేర తెలుగు, తమిళ్ స్ట్రయిట్ మూవీ. హిందీలో డబ్ చేసి రిలీజ్ చేస్తున్నామ. ఫస్ట్ కాఫీ ఆల్రెడీ రెడీ అయింది. సినిమా అద్భుతంగా వచ్చింది.

**శేఖర్ కమ్ముల గారు ఫస్ట్ టైం ఇంత బిగ్ స్టార్ కాస్ట్ తో సినిమా చేస్తున్నారు కదా? ఇది ఎంత డిఫరెంట్ గా ఉండబోతుంది ?**

-శేఖర్ కమ్ముల గారు మాకు చాలా ఇష్టమైన డైరెక్టర్. ఆయన లీడర్ సినిమా ఎప్పుడు చూసినా సరే చాలా ఫ్రెష్ గా అనిపిస్తుంది. ఈసారి మరింత బిగ్గర్ స్టార్ కాస్ట్ తో తీశారు. కచ్చితంగా ఆడియన్స్ కి చాలా న్యూ ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతుంది. చాలా డిఫరెంట్ మూవీ ఇది.

-శేఖర్ కమ్ముల గారు స్టార్స్ ని క్యారెక్టర్స్ గానే చూస్తూ సినిమా తీసే ఫిలిం మేకర్. ఈ సినిమాలో కూడా క్యారెక్టర్స్ కనిపిస్తాయి.

**కుబేర కాన్ఫ్లిక్ట్ ఏమిటి?**
-మోస్ట్ రిచెస్ట్ మాన్ ఇన్ ద వరల్డ్, ది పూరెస్ట్ మ్యాన్ ఇన్ ది స్ట్రీట్స్ ఇది కాన్ఫ్లిక్ట్.

**కుబేర కథలో మిమ్మల్ని ఎక్సైజ్ చేసిన ఎలిమెంట్ ఏమిటి?**
-శేఖర్ గారు మంచి ఎమోషన్స్ తో ఆడియన్స్ ని టచ్ చేస్తూ ఫీల్ ఉండే సినిమాలను తీస్తారు. ఈ సినిమా కూడా అలాంటిదే. ఇందులో ఉండే ఎమోషన్స్ ఆడియన్స్ కి కనెక్ట్ అవుతాయి.

**షూటింగ్ లో ఎలాంటి ఛాలెంజస్ ఎదుర్కొన్నారు?**
-రియల్ లొకేషన్స్ లో షూట్ చేయడం ఎప్పుడూ కూడా సవాల్ తో కూడుకున్నదే. ఈ సినిమా కోసం అన్ని రియల్ లొకేషన్స్ లోనే షూట్ చేశాం. రియల్ స్లమ్స్, గార్బేజ్, డంపింగ్ యార్డ్స్ లో తీసాము. బొంబాయిలో సినిమాని సూట్ చేయడం మరో ఛాలెంజ్. రియల్ వీధుల్లో సినిమాని సూట్ చేయడం జరిగింది. అది రియల్ ఛాలెంజ్.

– మేము బడ్జెట్ గురించి ఎప్పుడూ ఆలోచించలేదు. కంటెంట్ కు కావలసిన బడ్జెట్ తో ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా చేశాం.

-సినిమాని చాలా గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నాము. దాదాపు 1600 స్క్రీన్స్ లో సినిమా రిలీజ్ కాబోతోంది. చాలా అద్భుతమైన ఓపెనింగ్స్ వస్తాయనే నమ్మకం వుంది.

**నాగార్జున గారిని ఎలా ప్రాజెక్టులో తీసుకొచ్చారు?**
-నాగార్జున గారితో వర్క్ చేయాలని మాకు ఎప్పటినుంచో ఉండేది. శేఖర్ గారికి ఈ పాత్ర కోసం నాగార్జున గారు తప్పితే మరొకరు కనిపించలేదు. నాగ్ సర్ కి ఈ కథ నచ్చింది. ఆయన చాలా అద్భుతంగా నటించారు. ఆయన్ని తప్పితే మరొకరిని ఆ పాత్రలో ఊహించలేనంత గొప్పగా పెర్ఫార్మ్ చేశారు.

**దేవిశ్రీప్రసాద్ గారి మ్యూజిక్ గురించి ?**
దేవిశ్రీ అద్భుతమైన మ్యూజిక్ డైరెక్టర్. ఈ సినిమా కోసం చాలా డిఫరెంట్ సాంగ్స్ ఇచ్చారు. బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా చాలా అద్భుతంగా వచ్చింది. ధనుష్ గారు రెండు పాటలు పాడారు. ఇది డైరెక్టర్ గారు, దేవిశ్రీ గారి కలెక్టివ్ డెసిషన్.

**తమిళ్ లో కూడా మీరే రిలీజ్ చేస్తున్నారా?**
-లేదండి. రాహుల్ అనే డిస్ట్రిబ్యూటర్ కి ఇచ్చాము

సునీల్ గారు.. మీ అమ్మాయి జాన్విని నిర్మాతగా చేయాలనే భావిస్తున్నారా? కచ్చితంగా అండి. తనకి సినిమా నిర్మాణం పట్ల చాలా ఆసక్తి ఉంది. చాలా యాక్టివ్ గా ఉంటుంది. అలాగే మా బ్రదర్ వాళ్ళ అబ్బాయి కూడా ప్రొడక్షన్ పై ఆసక్తి ఉంది.

**నెక్స్ట్ ప్రాజెక్ట్స్ గురించి?**
శేఖర్ కమ్ముల గారితో మరో సినిమా చేయనున్నాం. అయితే ఇంకా హీరో ఎవరనేది ఫైనల్ కాలేదు.


## గోపీచంద్, సంకల్ప్ రెడ్డి, శ్రీనివాసా చిట్టూరి, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్, పవన్ కుమార్ ప్రజెంట్స్ హిస్టారికల్ ఫిల్మ్ #గోపీచంద్33- అద్భుతమైన గోపీచంద్ బర్త్ డే గ్లింప్స్ రిలీజ్

మాచో స్టార్ గోపీచంద్ ప్రస్తుతం తన కొత్త చిత్రం #గోపీచంద్33 లో నటిస్తున్నారు. విజనరీ సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాసా చిట్టూరి నిర్మిస్తున్నారు. పవన్ కుమార్ సమర్పణలో నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్తో భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ హిస్టారికల్ ఎపిక్ షూటింగ్ జరుగుతోంది.


గోపీచంద్ పుట్టినరోజును పురస్కరించు కుని, మేకర్స్ అద్భుతమైన పోస్టర్, గ్లింప్స్ను విడుదల చేశారు. గోపీచంద్ లుక్ చూస్తే షాక్ అవ్వాల్సిందే. ఒక యోధుడిగా అద్భుతంగా ట్రాన్స్ఫార్మ్ అయ్యారు. పొడవాటి జుట్టు, యుద్ధగాయాలు, నుదిటిపై వీర తిలకంతో కనిపించిన ఇంటెన్స్ లుక్ ఫ్యాన్స్ను సర్ ప్రైజ్ చేసింది. చేతిలో ఖడ్గంతో యుద్ధరంగంలో కనిపించిన ఈ పోస్టర్ శక్తి, శౌర్యాన్ని ప్రజెంట్ చేస్తోంది.

మంచుతో కప్పబడిన అద్భుతమైన పర్వత శ్రేణుల నడుమ గ్లింప్స్ ప్రారంభ మవుతుంది. ఓ యోధుడు తన టెంట్ నుంచి బయటకు వస్తాడు. తాను ప్రేమగా పెంచిన గుర్రంతో మమేకమయ్యే విజువల్ లో తన తలను గుర్రం తలపై ఆనిస్తూ, మౌనంగా ఓ వాగ్దానాన్ని చేస్తాడు. దీనికి బ్యాక్గ్రౌండ్లో "ధీర ధీర" సంగీతం మ్యాజికల్ అనుభూతిని కలిగిస్తుంది. ఈ విజువల్స్ మనసును తాకుతూనే పవర్ఫుల్గా, పీస్ మెడిటేటివ్ ఫీల్ను ఇస్తున్నాయి.

IB 71 (ఆకాశంలో), ఘాజి (నీటిలో), అంతరిక్షం (అంతరిక్షంలో) వంటి విభిన్న కథనాల చిత్రాలతో తన ప్రత్యేక కథనశైలి, సాంకేతిక నైపుణ్యంతో గుర్తింపు పొందిన దర్శకుడు సంకల్ప్ రెడ్డి, ఇప్పుడు మరో డిఫరెంట్ జానర్ లోకి అడుగుపెట్టారు. సంకల్ప్ రెడ్డి ఈ సినిమాలో భారతదేశ చరిత్రలో మరిచిపోయిన ఒక కీలక ఘట్టాన్ని అద్భుతంగా మలిచారు. 7వ శతాబ్దం నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా, ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఒక చారిత్రక ఘటనను ఆవిష్కరిస్తూ, మరిచిపోయిన అధ్యాయానికి మళ్లీ జీవం పోస్తోంది.గోపిచంద్ ఈ సినిమాలో ఇప్పటివరకు ఎప్పుడూ చూడనివంటి విభిన్న పాత్రలో కనిపించనున్నారు. ఈ ఏప్రిల్లో కాశ్మీర్ అందమైన లొకేషన్లలో తొలి షెడ్యూల్ చిత్రీకరణ పూర్తయ్యింది. ఆ అద్భుత దృశ్యాలు బిగ్ స్క్రీన్పై గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్లో భారీ స్థాయిలో రూపొందించిన సెట్లో నెక్స్ట్ షెడ్యూల్ ప్రారంభమైంది. ఈ చిత్రానికి సంబంధించి ఇతర నటీనటులు , సాంకేతిక బృందానికి సంబంధించిన వివరాలను మేకర్స్ త్వరలో వెల్లడించ నున్నారు.



## సముద్రం సీన్ కోసం కష్టపడ్డాం



మెగా హీరో రామ్ చరణ్ నిర్మాణంలో, హీరో నిఖిల్ సిద్దార్థ నటిస్తున్న భారీ ప్రాజెక్ట్ 'ది ఇండియా హౌస్'. తాజాగా ఈ మూవీ చిత్రీకరణ సమయంలో ఓ అపశ్రుతి చోటుచేసుకుంది. ఈ ఘటన హైదరాబాద్ శంషాబాద్ సమీపంలో వేసిన భారీ సెట్లో బుధవారం రాత్రి జరిగింది. మూవీలో సముద్రపు సన్నివేశాల చిత్రీకరణ కొరకు ఏర్పాటు చేసిన భారీ వాటర్ ట్యాంక్ అకస్మాత్తుగా పగిలిపోయింది. దీంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున నీరు సెట్లోకి దూసుకువచ్చింది. ఈ ఘటనలో పలువురు సినిమా సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి.. దీంతో వారిని వెంటనే హాస్పటల్కి పంపించారు. అయితే, తాజాగా ఈ సంఘటన పై హీరో నిఖిల్ స్పందించాడు.. ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభూతిని ఇవ్వాలనే ప్రయత్నంలో, కొన్నిసార్లు రిస్క్లు తప్పవు. అలాంటి ఓ క్లిష్టమైన షాట్ తీస్తుండగానే ఈ ప్రమాదం జరిగింది. కానీ మా టీమ్ సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. దురదృష్టవశాత్తూ కొన్ని ఖరీదైన పరికరాలను కోల్పోయాం. కానీ దేవుడి దయ వల్ల ఎవరూ గాయలు మాత్రమే అయ్యాయి అందరం క్షేమంగా ఉన్నాం' అని తెలిపారు నిఖిల్.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756